

2వ పేజీలో...

'వన్ నేషన్ - వన్ ఎలెక్షన్'కు

# కేంద్ర కేబినెట్ ఆమోదం

మోదీ అధ్యక్షతన జరిగిన
కేంద్ర కేబినెట్ సమావేశం
జమిలికి ఆమోదముద్ర వేసిన కేబినెట్
ఈ పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లు
ప్రవేశపెట్టే అవకాశం

## 12మంది మావోయిస్టులు మృతి

బస్తర్, డిసెంబర్ 12 : ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్ అటవీ ప్రాంతంలో పోలీసులు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఎన్‌కౌంటర్‌లో 12 మంది మావోయిస్టులు మృతిచెందారు. దంతేవాడ, నారాయణ పూర్ సరిహద్దుల్లోని దక్షిణ అబూజ్‌మడ్ అడవుల్లో భద్రతా సిబ్బంది మావోయిస్టుల కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో పోలీసులకు ఎదురుపడిన మావోయిస్టులు కాల్పులకు పాల్పడ్డారు. ప్రతిగా భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో మావోయిస్టులు మరణించారు.గురువారం ఉదయం 3 గంటల నుంచి ఎదురు కాల్పులు కొనసాగుతున్నాయని బస్తర్ పోలీసులు వెల్లడించారు. కూంబింగ్‌లో నారాయణపూర్, దంతేవాడ, జగదల్‌పూర్, కొండగాల్ జిల్లా భద్రతా బలగాలతోపాటు డీఆర్‌జీ, ఎస్‌టీఎఫ్, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి. కాగా, నవంబర్ 30న ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం చెల్పాక-ఐలాపూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే.



ఛతీస్‌ఘడ్‌లో భారీ

# ఎన్‌కౌంటర్



సోరస్, అదానీ అంశాలపై

## పార్లమెంట్‌లో గందరగోళం

న్యూఢిల్లీ,డిసెంబర్ 12 : లోక్‌సభలో గురువారం కూడా గందరగోళం నెలకొన్నది. సభ ప్రారంభమైన క్షణం నుంచి అధికార, విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టారు. దీంతో సభను మధ్యాహ్నం ఒంటి గంట వరకు వాయిదా వేశారు. ఆ తర్వాత మరోసారి 2 గంటల వరకు వాయిదా వేశారు. అమెరికా వ్యాపారవేత్త జార్జ్ సోరస్‌తో కాంగ్రెస్ పార్టీకి లింకు ఉన్నట్లు బీజేపీ ఆరోపించగా, అదానీ అంశంపై చర్చ చేపట్టాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఇరు వైపుల సభ్యుల నినా దాలతో సభ హెూరెత్తింది. ప్రశ్నోత్తరాల సమయం పూర్తి అయిన తర్వాత.. జీరో అవర్‌లో ప్రతిష్టంభన మొదలైంది. ఎంపీ జ్యోతిమణి మాట్లాడుతూ.. ఓ వ్యాపారవేత్తకు, బీజేపీకి లింకులు ఉన్నట్లు ఆరోపించారు. అయితే ఆ వ్యాపారవేత్త పేరును రికార్డుల్లో చేర్చడం లేదని ప్రభుత్వం తెలిపింది. దీం తో విపక్ష సభ్యులు ఆందోళన ఉధృతం చేశారు. కాంగ్రెస్ నేతలకు, జార్జ్ సోరస్‌కు లింకులు ఉన్నట్లు బీజేపీ నేత నిశీకాంత్ దూబే ఆరోపించారు. ఇండియాను నిర్వీర్యం చేసేందుకు సోరస్, కాంగ్రెస్ కలిసి పనిచేస్తోందని విమర్శించారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు వెల్‌లోకి దూసుకెళ్లారు. బీజేపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. తొలుత ఒంటి గంట, ఆ తర్వాత రెండు గంటల వరకు సభను వాయిదావేశారు.



ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టుకు సాయం

# చేయండి..

## కేంద్రానికి సీఎం రిక్వెస్ట్ !

2వ పేజీలో...

డిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల అభివృద్ధి పనులకు కేంద్ర ప్రభుత్వం మద్దతు ఇచ్చేందుకు కృషి చేయాలని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాంతీయ రింగు రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్), హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2 తోపాటు హైదరాబాద్, వరంగల్‌ల్లో సీవరేజీ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్లాన్%ొ% సింగరేణి సంస్థకు బొగ్గు గనుల కేటాయింపు సహా పలు అంశాలపై కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని ఢిల్లీలోని ఆయన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం సాయంత్రం కలిశారు. ఈ సందర్భంగా మొత్త రూ. 1,63,559.31 కోట్ల విలువైన ప్రాజెక్టుల విషయంలో కేంద్రం నుంచి కావల్సిన చేయూతపై కేంద్ర మంత్రితో ముఖ్యమంత్రి చర్చించారు. ఆర్‌ఆర్‌ఆర్ నిర్మిస్తామని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2022లోనే ప్రకటించిన విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

-రేడియల్ రోడ్లు, మెట్రో ఫేజ్ 2, మూసీ రివర్ ఫ్రంట్‌లకు నిధులు ఇప్పించండి..
-మూసీ గోదావరి లింక్.. హైదరాబాద్ సీవరేజీ మాస్టర్ ప్లాన్, వరంగల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ప్లాన్‌కు చేయూతనివ్వండి..
-సింగరేణికి కోల్ బ్లాక్‌లు కేటాయించండి..





## మంత్రి జ్యోతిరాధిత్య సింధియాపై అనుచిత వ్యాఖ్యలు

### క్షమాపణలు చెప్పిన కళ్యాణ్‌బెనర్జీ

న్యూఢిల్లీ, : టెలికాం శాఖ మంత్రి జ్యోతిరాధిత్య సింధియాపై అనుచిత వ్యాఖ్యలు చేశారు టీఎంసీ ఎంపీ కళ్యాణ్ బెనర్జీ. డిజాస్టర్ మేనేజ్మెంట్ బిల్లుపై బుధవారం చర్చ జరిగిన సమయంలో ఈ ఘటన చోటుచేసుకున్నది. ఓ బిల్లుపై చర్చ సమయంలో ఇద్దరి మధ్య విభేదాలు వచ్చాయి. ఆ సమయంలో కళ్యాణ్ బెనర్జీ మాట్లాడుతూ.. జ్యోతిరాధిత్య అందాన్ని వర్ణించారు. ఆ ఆవేశంలోనే ఆయన లేడీ కిల్లర్ అంటూ విమర్శించారు. ఈ వ్యాఖ్యలను కేంద్ర మంత్రి తప్పుపట్టారు. ఎంపీ కళ్యాణ్ బెనర్జీ క్షమాపణలు చెప్పాలని సింధియా డిమాండ్ చేశారు. అయితే టీఎంసీ ఎంపీ కళ్యాన్ బెనర్జీ.. లిఖితపూర్వకంగా క్షమాపణలు చెప్పినట్లు గురువారం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా వెల్లడించారు. బుధవారం జరిగిన ఘటన దురదృష్టకరమని, ఎవరు కూడా వ్యక్తిగత ఆరోపనలు చేయరాదు అన్నారు. మహిళల గురించి అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు అని, అది వారి హుందాతనాన్ని భంగపరుస్తుందని తెలిపారు.



## రేవంత్ కు జర గుర్తు

# జేయుండ్రి..!!

-సీఎంకి పొద్దుగాల చాయి ఇచ్చేవారు ఆయన హామీలను గుర్తు చేయండి
-అసెంబ్లీ సమావేశాల్లో బీఆర్ఎస్ పార్టీ మీ పక్షాన నిలబడుతాం
-సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్య న్యాయమంది
-గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో బీఆర్ఎస్ ను గెలిపించుకుందాం: మాజీ మంత్రి హరీష్ రావు

2వ పేజీలో...



2వ పేజీలో...

కేసీఆర్ తప్పిదాలే..

## రేవంత్ కు

# వరాలు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12: తెలంగాణ తల్లి విగ్రహం డిజైన్‌ను రేవంత్ రెడ్డి మార్చారా?. కేసీఆర్ సర్కార్ ఫైనల్ చేసిన విగ్రహ రూపురేఖల్ని మార్చారా? రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొత్త విగ్రహావిష్కరణ చేసిన సమయంలో ఈ ప్రశ్నలు అందరిలో వినిపిస్తున్నాయి. అయితే ఆ రెండింటికి సమాధానం లేదు అనే. ఎందుకంటే తెలంగాణ తల్లి విగ్రహం కానీ, నమూనా కానీ కేసీఆర్ ప్రభుత్వం ఖరారు చేయలేదు. రేవంత్ రెడ్డి మాత్రమే రెడీ చేయించారు. తెలంగాణ తల్లి రూపానికి తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా ఓ రూపం ఇచ్చింది. ప్రతిమను రెడీ చేసింది. ఆవిష్కరణకు సిద్ధం చేశారు.



2వ పేజీలో...

సాంకేతికంగా అభివృద్ధి చెందే

# కొద్దీ అదే స్థాయిలో సవాళ్లు

హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12: సాంకేతికంగా అభివృద్ధి చెందే కొద్దీ అదే స్థాయిలో సవాళ్లు కూడా ఎదురవుతాయి. రోజు రోజుకు పురోగమిస్తున్న డిజిటల్ టెక్నాలజీ ఇందుకు తాజా ఉదాహరణ. మనం డిజిటల్ పథంలో పురోగమి స్తున్న కొద్దీ సైబర్ క్రైమ్స్ కూడా పెరిగిపోతున్నాయి. వివిధ రంగాల సంస్థలపై మాల్‌వేర్‌లతో దాడిచేస్తున్న చీకటి మూకలు ప్రగతికి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఈ మేరకు ఇండియా సైబర్ థ్రెట్ నివేదిక తాజాగా ఆశ్చర్యపోయే విషయాలు వెల్లడించింది. దాని ప్రకారం గడిచిన ఏడాది కాలంలో భారత్‌లో దాదాపు 37 కోట్ల మాల్‌వేర్ దాడులు జరిగాయి. కృత్రిమ మేధ సపోర్టుతో రోజు రోజుకు ఇలాంటివి పెరిగి వ్యక్తిగత ప్రైవసీ ప్రమాదంలో పడుతుందను నిపుణుల విశ్లేషణలు కలవరపరుస్తున్నాయి. తెలంగాణ, తమిళనాడు, ఢిల్లీ మాల్‌వేర్ల తాకిడితో ఎక్కువగా సతమతమవుతున్నాయి. గత పరిశీలనల ప్రకారం దేశీయ కంపెనీలు వారానికి మూడు వేలకు పైగా సైబర్ దాడులు ఎదుర్కొంటున్నాయి. ప్రపంచ సగటుతో పోలిస్తే ఇది దాదాపు రెట్టింపు! ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల డిజిటల్ వ్యవస్థల్లోకి చొరబడుతున్న నేరగాళ్లు కీలక సమాచారాన్ని కాజేసి అంగడి సరకుగా మార్చేస్తున్నారు.

## మొదటిపేజీ తరువాయి...

కంప్యూటర్లను స్తంభింపజేసి భారీగా డబ్బు గుంజుతున్నారు. వ్యక్తులనూ లక్ష్యా లుగా చేసుకుంటున్న సైబర్ బందిపోట్లు నిలువు దోపిడీలకు పాల్పడుతున్నారు! సైబర్ నేరగాళ్ల విజృంభణతో ఈ ఏడాది తొలి తొమ్మిది నెలల్లోనే భారత్ రూ.11,300 కోట్లు కోల్పోయింది. వెలుగు లోకి రాని ఘటనలనూ కలిపి లెక్కిస్తే నష్టం మరింత ఎక్కువగా ఉంటుంది. దోచేసిన సొమ్మును కేటుగాళ్లు క్రిపిటోలుగా మార్చి దేశం దాటిస్తున్నారు. స్టాక్ ట్రేడింగ్, పెట్టుబడుల పేరిట అమాయ కులను వారు తేలిగ్గా ఏమారుస్తున్నారు. తాజాగా హైదరాబాద్‌లో విదేశీ మారక వర్తకం పేరిట ఒక వైద్యుణ్ని మోసగించి రూ.11 కోట్లు కొల్లగొట్టారు. ఇటీవలి కాలంలో డిజిటల్ అరెస్టుల పేరిట అధికమవుతున్న మోసాలు తీవ్ర కలకలం రేపుతున్నాయి. మనీలాండరింగ్, మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో ప్రమేయం కంపెనీలే సన్నద్ధంగా ఉంటున్నట్లు పరిశీలనలు చెబుతున్నాయి. అక్రమార్కులకు ఇదే అయాచిత వరమవు తోంది. వారివల్ల ముంచుకొస్తున్న ముప్పును అరికట్టాలంటే సంస్థలన్నీ సమర్థ సైబర్ భద్రతా వ్యవస్థలను ఏర్పాటు చేసుకోవాల్సిందే. ఇండియాలో సరిపడినంతగా సైబర్ సెక్యూరిటీ నిపుణులు లేకపోవడంతో సమస్య మరింతగా విషమిస్తోంది. దీన్ని గుర్తించిన కేంద్రం వచ్చే అయిదేళ్లలో అయిదు వేల మంది సైబర్ కమాండోలను సిద్ధం చేయాలని సంకల్పించింది. దాంతోపాటు ఆన్‌లైన్ మోసాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించడమూ ప్రభుత్వాల బాధ్యత. ఎక్కడో నక్కి పంజా విసిరే సైబరాసురులు పోలీసులకు ఒక పట్టాన దొరకట్లేదు. ఒకవేళ పట్టుబడినా బెయిల్ రాగానే మాయమవుతున్నారు. మళ్లీ యథేచ్ఛగా పాత దందాలను కొనసాగిస్తున్నారు. సత్వర విచారణలతో నేరగాళ్లకు కఠిన శిక్షలు పడితేనే జనం సొమ్ముకు రక్షణ లభిస్తుంది.

# రేవంత్ కు జర గుర్తు జేయుండ్రి..!!

### మొదటిపేజీ తరువాయి...

సిద్ధిపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తా అన్నాడని అన్నారు. గురువారం సిద్ధిపేట జిల్లా కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగుల రిలే నిరాహార దీక్షలో పాల్గొని, వారికి సంఘీభావం ప్రకటించిన సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ రెడ్డి గతంలో ప్రతిపక్షంలో ఉన్నప్పుడు అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంత సేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తా అన్నాడని,కెసిఆర్ ను అధికారం నుంచి దించడానికి ఒక గంట ఎక్స్ట్రా పని చేయాలని మిమ్మల్ని అడిగిన రేవంత్ రెడ్డి..అధికారంలోకి వచ్చిన నెలలో సెక్రటేరియట్లో కూర్చొని చాయ్ తాగుతూ సమస్య పరిష్కరించుకుంటామన్నావు కదా.. రేవంత్ రెడ్డికి ఇంకా నెల కాలేదా.. మొదటి సంతకంతో రైతుల రుణమాఫీ చేస్తానని రైతులను మోసం, నాలుగు కోట్ల మంది ప్రజలను మోసం చేసిండు రేవంత్ రెడ్డి. మూడు కోట్ల మంది దేవుళ్లపై ఒట్టు పెట్టి వాళ్ళను కూడా మోసం చేసిండని,బాండ్ పేపర్ల మీద రాసి హామీల అమలు చేస్తామని ప్రజలను మోసం చేసిన రేవంత్ రెడ్డి.. రైతులకు 15000 రైతు భరోసా, 4000 ఆసరా, 2500 మహిళలకు ఇస్తామన్నాడు.. అన్ని వర్గాలను మోసం చేసిండు.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తవుతున్న రైట్ టు ఎడ్యుకేషన్ ఆక్ట్ ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు..? వరంగల్ ఏకశిలా పార్కు ముందు ధర్నా చేస్తున్న సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులకు సెప్టెంబర్ 13 నాడు హామీ ఇచ్చావు కదా.. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మీ ఉద్యోగాలు రెగ్యులరైజ్ చేస్తానన్నావు కదా ఇంతవరకు చేయలేదు ఎందుకని,నువ్వు చెప్పిన మాటలే కదా.. నువ్వు ఇచ్చిన మాటను గుర్తు చేసేందుకు ఇంద్ర పార్క్ వద్ద ధర్నా చేస్తే అరెస్టు చేస్తివి.. అసెంబ్లీ ముట్టడి చేస్తే అరెస్టు చేసి మహిళల అని కూడా చూడకుండా పోలీస్ స్టేషన్లో పెట్టావు కదా.. ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరిస్తామని ఘనంగా చెప్పి, నువ్వు ఇచ్చిన హామీ నీకు గుర్తు చేస్తే అరెస్టు చేస్తావు ఇదేనా ప్రజాస్వామ్యం ప్రజా పాలన అంటే.? అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమయ్యే లోపే సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగస్తులను పిలిచి మాట్లాడాలని, నీ ఏడాది పాలనలో నీ పేరు ఎనుముల రేవంత్ రెడ్డి కాదు ఎగవేతల రేవంత్ రెడ్డి అని అంటే కేసు పెట్టావు..రుణమాఫీ ఎగబెట్టినవ్, రైతు భరోసా ఎగపెట్టినవ్, 4000 ఆసరా పెన్షన్లు ఎగబెట్టినవ్, మహిళలకు 2500 ఎగ్గొట్టినవ్, నువ్వు ఇచ్చిన అన్ని హామీలు ఎగ్గొట్టినవు కాబట్టి నీ పేరు ఎగవేతల రేవంత్ రెడ్డి అంటున్ననని అన్నారు.నువ్వు ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అనే పిలుస్తా..నువ్వు ఒక కేసు కాదు లక్ష కేసులు పెట్టినా నీ పేరు ఎగవేతల రేవంత్ రెడ్డే.. విద్యా వలంటీర్లను పూర్తిగా తొలగించారు.. సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులను పట్టించుకోవడం లేదని, ఒక గంట కాదు నాలుగు గంటలు ఎక్స్ట్రా పని చేద్దాం, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సత్తా చూపుదాం.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎలక్షన్లో కాంగ్రెస్ ను చిత్తుచిత్తుగా ఓడిద్దాం. బీ ఆర్ ఎస్ ను గెలిపించుకుందామని అన్నారు. ఈనెల 16వ తేదీ నుండి అసెంబ్లీ సమావేశం జరగనుంది. అసెంబ్లీ సమావేశాల్లో బిఆర్ఎస్ పార్టీ మీ పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలదీస్తామని, సమగ్ర శిక్ష ఉద్యోగుల రెగ్యులరైజేషన్ కోసం బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని తెలిపారు.

# సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ!!

**ఫోకస్ పెట్టిన కాంగ్రెస్ హైకమాండ్**
**ఢిల్లీలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చ**
**క్యాబినెట్ విస్తరణపై జోరుగా ప్రచారం**



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయింది. ఇప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి సహా మరో 11 మంది మంత్రులతోనే రేవంత్ సర్కార్ నడుస్తోంది. ఇంకా మరో ఆరుగురికి కేబినెట్‌లో అవకాశం ఉంది. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతీ సారి క్యాబినెట్ విస్తరణ జరుగుతుందని బాగా ప్రచారం జరిగింది. కానీ ఇతర రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా కాంగ్రెస్ హైకమాండ్ ఆదిశగా అడుగులు లేయలేదు. కొత్త యేడాదిలో సరికొత్త జోష్‌తో తెలంగాణ ప్రభుత్వాన్ని నడిపిస్తానని ఇటీవల సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. సీఎం ప్రకటనకు తగినట్టుగానే సంక్రాంతిలోపే కేబినెట్ విస్తరణ కోసం తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గా ఆలోచిస్తోంది. ఇప్పటికే ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు ముగిసిన నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ కూడా ఫోకస్ పెట్టింది. దీంతో తెలంగాణ కాంగ్రెస్ రాజకీయం ఢిల్లీకి చేరింది. కేబినెట్‌లో కొత్త ముఖాల జాబితా షార్ట్ లిస్ట్ చేసుకుని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఢిల్లీలో అధిష్టానం ముందు ఉంచారు. ఇప్పటికే రాహుల్ గాంధీని కలిసి కేబినెట్ విస్తరణపై చర్చించారు. తమ అనుచరులకు కేబినెట్ బెర్తులు ఇవ్వాలని అటు రేవంత్ రెడ్డి, ఇటు భట్టి విక్రమార్క పార్టీ హైకమాండ్‌కి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.. అయితే.. దీనిపై మళ్లీ రాహుల్ గాంధీతో చర్చించి ఫైనల్ గా నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం.. సీఎం రేవంత్ రెడ్డి క్యాబినెట్ లో 11 మంది మంత్రులు ఉండగా ఉమ్మడి జిల్లాల వారీగా చూస్తే ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలకు మాత్రం ప్రాతినిధ్యం దక్కలేదు. ఎమ్మెల్యేల సంఖ్య ప్రకారం ఇంకా ఆరుగురు కొత్త వారికి కేబినెట్‌లో చోటుకి అవకాశం ఉంది. దీంతో కచ్చితంగా ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల వారికి కేబినెట్ విస్తరణలో బెర్త్ కచ్చితంగా దక్కే అవకాశం ఉంది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాలకు మంత్రి పదవులతో పాటు మిగిలిన మరో రెండు పదవులు ఎవరికి ఏ జిల్లాకు దక్కుతాయనే ఉత్కంఠ తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. అయితే.. కేబినెట్ విస్తరణలో మిగిలిన మంత్రి పదవుల భర్తీతో పాటు ఇప్పుడు మంత్రులకు ఉన్న శాఖలు మార్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. కేబినెట్ విస్తరణతో పాటు ఇప్పటికీ ఖాళీగా ఉన్న డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్ పోస్టులను కూడా భర్తీ చేస్తారని ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. తాజాగా సీఎం, డిప్యూటీ సీఎం ఢిల్లీ టూర్ల నేపథ్యంలో సంక్రాంతి నుంచి పూర్తి సైన్యంతో సీఎం రేవంత్ రెడ్డి పాలన పరుగులు పెట్టించనున్నారని కాంగ్రెస్‌లో జోష్ కనిపిస్తోంది..

## తిరుమలలో పెరిగిన భక్తుల రద్దీ

**శ్రీవారి దర్శనానికి 6 గంటల సమయం**

**తిరుమల, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** తిరుమలలో భక్తుల రద్దీ కొనసాగుతుంది. వేంకటేశ్వరస్వామిని దర్శించు కునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు 15 కంపార్టుమెంట్లలో వేచియుండగా టోకెన్లు లేని వారికి 6 గంటల్లో సర్వదర్శనం కలిగిందని టీటీడీ అధికారులు వెల్లడించారు. నిన్న స్వామివారిని 65,887 మంది భక్తులు దర్శించుకోగా 25,725 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.88 కోట్లు ఆదాయం వచ్చిందన్నారు. తిరుపతిలోని శ్రీ గోవిందరాజస్వామివారి ఆలయంలో డిసెంబరు 13 తిరుమంగై ఆళ్వార్ సాత్తుమొర జరగనుంది. ఈ ఆలయంలో డిసెంబరు 4 నుంచి తిరుమంగై ఆళ్వార్ ఉత్సవం జరుగుతోంది. సాత్తుమొర సందర్భంగా డిసెంబరు 13న సాయంత్రం 5.30 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామివారు, తిరుమంగై ఆళ్వార్ ఆలయ మాడ వీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.



స్పందన లభిస్తోందని కాంగ్రెస్ వర్గాలు చెబుతున్నాయి. ప్రతి తెలంగాణ గ్రామీణ మహిళ ఆ విగ్రహంలో తమను తాము చూసుకునేలా ఆ రూపం ఉందని అంటున్నారు. సాధారణంగా ఇలాంటి విగ్రహాలు ప్రతిమలను కిరీటాలు, నగలతో దేవతలా చూపిస్తారు. దేవుళ్లలాగా ఉండేలా చూసుకుంటారు. కానీ ఈ సారి రేవంత్ రెడ్డి ఆలోచన మాత్రం తెలంగాణ తల్లి విగ్రహం సామాన్యంగా ఉండేలా తమ కుటుంబసభ్యురాలే తెలంగాణ తల్లి అని అనుకునేలా ఉండాలని అనుకున్నారు. అలాగే చేయించారు.ప్రభుత్వం ఏ పని అధికారికంగా ఎప్పుడూ గుర్తించలేదు. గుర్తించి .. ఆ విగ్రహాన్ని సెక్రటేరియట్ నిర్మాణంతో పాటు పెట్టేసి ఉంటే ఈ రోజు రేవంత్ రెడ్డి దాన్ని మార్చేందుకు ప్రయత్నించేవారు కాకపోవచ్చు. తెలంగాణ తల్లి రూపు అధికారికంగా లేదు. అందుకే ఇక్కడ రేవంత్ మార్చలేదు. తెలంగాణ తల్లికి ఓ రూపం ఇచ్చి సగర్వంగా ప్రతిష్ఠిస్తున్నారు.కేసీఆర్ అక్కడే వ్యూహాత్మక తప్పిదం చేశారని దాన్ని రేవంత్ రాజకీయంగా అడ్వాంటేజ్ సాధించేందుకు ఉపయోగించుకున్నారని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టుకు సాయం చేయండి..

### మొదటిపేజీ తరువాయి...



ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగం భూ సేకరణను రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిందని.. త్రైపాక్షిక ఒప్పందం పూర్తయినా ఇప్పటి వరకు ఎన్‌హెచ్‌ఏఐ అనుమతి ఇవ్వలేదని తెలిపారు. ఆర్ఆర్ఆర్ దక్షిణ భాగానికి ఇంకా అనుమతి ఇవ్వని విషయాన్ని కేంద్ర మంత్రికి సీఎం గుర్తు చేశారు. ఆర్ఆర్ఆర్‌తో పాటు రేడియల్ రోడ్లు పూర్తయితే ఫార్మా పరిశ్రమలతో పాటు ఇండస్ట్రియల్ హబ్ లు, లాజిస్టిక్ పార్క్స్, రిక్రియేషన్ పార్కులు వంటివి అభివృద్ధి అవుతాయని సీఎం అన్నారు.ఆర్ఆర్ఆర్ రెండు వైపులా పూర్తికి ఈ రహదారికి సంబంధించి వివిధ కేంద్ర ప్రభుత్వ శాఖల్లో పెండింగ్‌లో ఉన్న అనుమతులన్నీ ఇప్పించేందుకు కృషి చేయాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఈ మొత్తం ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.34,367.62 కోట్లు అని కేంద్ర మంత్రికి సీఎం తెలిపారు.ఓఆర్ఆర్‌– ఆర్ఆర్ఆర్‌ల అనుసంధానానికి రేడియల్ రోడ్లు నిర్మించాలని సంకల్పించామని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 10 గ్రీన్‌ఫీల్డ్ రోడ్లతో పాటు ఓఆర్ఆర్ అనుసంధానించే మెట్రో కారిడార్ రేడియల్ రోడ్లకు రూ.45 వేల కోట్లు వ్యయమవుతాయని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు.మెట్రో ఫేజ్ 2లో భాగంగా నాగోల్ నుంచి రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం, రాయదుర్గం నుంచి కోకాపేట్ నియోపొలిస్, ఎంజీబీఎస్ నుంచి చాంద్రాయణగుట్ట, మియాపూర్–పటాన్ చెరు, ఎల్‌బీ నగర్–హయత్ నగర్ మధ్య మొత్తం 76.4 కి.మీల నిర్మించనున్న మెట్రో రైలు నిర్మాణానికి రూ.24,269 కోట్ల వ్యయమవుతుందని అంచనా వేసినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా 50: 50 వాటాతో మెట్రో ఫేజ్‌ను 2 చేపట్టేందుకు సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీరివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ పరిధిలోని 222.27 ఎకరాల భూమి రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ఇప్పటికే కోరిన విషయాన్ని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. ఆ భూముల బదలాయింపుతో పాటు గాంధీ సరోవర్ నిర్మాణం, మూసీ సీవరేజీ ప్రాజెక్టులు, 11 హెరిటేజ్ వంతెనల నిర్మాణంతో పాటు ఇతర పనులకు రూ.14,100 కోట్లు వ్యయమవుతాయని అంచనా వేశామని, నిధుల మంజూరుతో పాటు అనుమతులకు సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. మూసీ పునరుజ్జీవంలో భాగంగా గోదావరి నీటిని మూసీకి తరలించేందుకు, గోదావరి నుంచి నగరానికి 15 టీఎంసీలను హైదరాబాద్ తాగు నీరు అవసరాలకు తరలించేందుకు రూ.7,440 కోట్లతో ప్రణాళికలు రూపొందించినట్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలియజేశారు. ఆ మొత్తం విడుదలకు సహకరించాలని కేంద్ర మంత్రికి సీఎం విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ నగరంతో పాటు సమీప 27 మున్సిపాలిటీల్లో 7,444 కి.మీ.మేర సీవరేజీ నెట్‌వర్క్ పనులకు రూ.17,212.69 కోట్లతో సమగ్ర సీవరేజీ మాస్టర్ ప్లాన్ రూపొందించామని, అమృత్ 2 లేదా ప్రత్యేక ప్రాజెక్టు కింద దానిని చేపట్టేందుకు సహకరించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. అలాగే తెలంగాణలో రెండో పెద్ద నగరమైన వరంగల్ లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ప్లాన్‌ను రూపకల్పన చేశామని, రూ.4,170 కోట్ల వ్యయమయ్యే ఈ ప్లాన్‌ను అమృత్ 2 లేదా ప్రత్యేక పథకం కింద చేపట్టాలని సీఎం కోరారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి సంస్థ అయిన సింగరేణి ప్రత్యక్షంగా 43 వేల మందికి, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పించడంతో పాటు దక్షిణాది రాష్ట్రాల్లోని థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రాలకు బొగ్గు సరఫరా చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి దృష్టికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు. దీర్ఘకాలం పాటు సింగరేణి సంస్థ మనుగడ కొనసాగించేందుకు గానూ గోదావరి లోయ పరిధిలోని బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి కేటాయించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. సెమీకండక్టర్ల ప్రాజెక్టులకు హైదరాబాద్ అనువుగా ఉందని, నిపుణులైన కార్మికులు, మౌలిక వసతుల అభివృద్ధిలో రాష్ట్ర ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధను పరిగణనలోకి తీసుకొని తెలంగాణను సెమీకండక్టర్ మిషన్ లో చేర్చాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రాజెక్టులకు అనుమతులు, నిధుల విడుదలతో ప్రత్యేక శ్రద్ధ చూపాలని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.. ముఖ్యమంత్రి వెంట ఎంపీలు సురేశ్ షెట్కార్, బలరాం నాయక్, రఘురాంరెడ్డి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎం. అనిల్ కుమార్ యాదవ్, జి. వంశీకృష్ణ, ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి ఉన్నారు.

# జైలులో గుండెపోటుకు గురయిన లగచర్ల రైతు

- **బేడీలతోనే లగచర్ల రైతు ఆస్పత్రికి తరలింపు**
- **తెలంగాణ పోలీసులు మరో దారుణం**
- **ఆగ్రహం వ్యక్తం చేసిన బీఆర్ఎస్ పార్టీ**
- **ఘటనపై పోలీసులపై ముఖ్యమంత్రి ఆగ్రహం**
- **ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరిక**

హైదరాబాద్,డిసెంబర్ 12 : తెలంగాణలో లగచర్ల రైతుల పోరాటం తీవ్ర రాజకీయ పరిణామాలకు దారి తీసిన విషయం తెలిసిందే. అయితే అధికారులపై దాడికి పాల్పడ్డారనే ఆరోపణలతో ఆ గ్రామ రైతులను అరెస్ట్ చేసి జైలులో ఉంచిన విషయం తెలిసిందే. వారికి సంబంధించి కేసు విచారణలో ఉంది. అయితే దాడి నెపంతో అమాయక రైతులపై పోలీసులు క్రూరంగా ప్రవర్తిస్తున్నారు. ఇప్పటికే లగచర్లలో బీభత్సం సృష్టించిన పోలీసులు తాజాగా మరో దారుణానికి పాల్పడ్డారు. అనారోగ్యానికి గురయిన లగచర్ల రైతును బేడీలతోనే ఆస్పత్రికి తరలించడం సంచలనంగా మారింది. పోలీసుల చర్య రాజకీయ దుమారం రేపింది. ఆ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేయగా.. ప్రతిపక్షాలు మండిపడుతుండడంతో ముఖ్యమంత్రి స్పందించి సంబంధిత పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలోని రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గం కొడంగల్‌లోని లగచర్లలో ఫార్మా విలేజ్ ఏర్పాటుపై తీవ్ర వివాదాస్పదమైన విషయం తెలిసిందే. ఆ సమయంలో రైతులు తీవ్రంగా వ్యతిరేకించిన సమయంలో అధికారులను ఘెరావ్ చేశారు. అధికారులపై దాడికి పాల్పడ్డారనే కారణంతో అమాయక రైతులను అరెస్ట్ చేశారు. కొందరు సంగారెడ్డి రెడ్డి జైలులో ఉండగా.. మరికొందరు ఇతర జైళ్లల్లో ఉన్నారు. తాజాగా అరెస్టయిన రైతుల్లో ఇద్దరు అనారోగ్యానికి గురయ్యారు. సంగారెడ్డి జైల్లో ఉన్న లగచర్ల రైతు హీర్యా నాయక్‌కు గుండె నొప్పి వస్తే ఆ సమాచారం బయటకు రాకుండానివ్వకుండా ఆస్పత్రికి తరలించారు. లగచర్ల రైతు హీర్యా నాయక్‌ను చికిత్స కోసం సంగారెడ్డి ఆసుపత్రికి బేడీలతో తీసుకెళ్లడంపై రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై అధికారులను సీఎం ఆరా తీశారని సమాచారం. రైతుకు బేడీలు వేసి తీసుకెళ్లాల్సినంత అవసరం ఏమొచ్చిందని అధికారులను నిలదీసినట్లు తెలుస్తోంది. ఘటనపై విచారణ జరిపి పూర్తి నివేదిక సమర్పించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం ఇలాంటి చర్యలను సహించదని హెచ్చరించారని సీఎంఓ వర్గాలు వెల్లడించాయి. ఈ వ్యవహారంపై బీఆర్ఎస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్, హరీశ్ రావుతోపాటు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తదితరులు ఈ సంఘటనను ఖండించారు.

## డిల్లీ: జమిలి ఎన్నికల(వన్ నేషన్ - వన్ ఎలెక్షన్)కు కేంద్ర కేబినెట్

### మొదటిపేజీ తరువాయి...

ఆమోదం తెలిపింది. ప్రధాని మోదీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జమిలికి ఆమోదముద్ర వేసింది. ఈ పార్లమెంటు సమావేశాల్లోనే దీనికి సంబంధించిన బిల్లును ప్రవేశపెట్టే అవకాశాలు ఉన్నాయి. దేశంలో వేర్వేరుగా ఎన్నికలు జరుగుతుండటం... దేశ ప్రగతికి ఆటంకంగా పరిణమిస్తోందని ఎన్డీయే ప్రభుత్వం తొలి నుంచి వాదిస్తున్న సంగతి తెలిసిందే. జమిలి ఎన్నికలకు సంబంధించి మాజీ రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ నేతృత్వంలో అత్యున్నత స్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 18,626 పేజీల నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసింది. తొలి దశలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని... ఆ తరువాత 100 రోజుల్లో రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫారసు చేసింది.

## ఛతీస్‌ఘఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్..

### మొదటిపేజీ తరువాయి...

మావోయిస్టులు, పోలీసులకు మధ్య భీకరపోరులో ఏడుగురు మావోయిస్టులు మృతిచెందారు. ఇందులో ఒకరు మహిళా మావోయిస్టు ఉన్నారు. రెండు ఏకే 47 తుపాకులతోపాటు మరో ఐదు ఆయుధాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మృతుల్లో ఆరుగురు ఛత్తీస్‌గఢ్‌కు చెందిన వారు కాగా, తెలంగాణలోని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం రాణాపూర్ గ్రామానికి చెందిన ఏగోలపు మల్లయ్య ఉన్నారు.

సుదీర్ఘమైన, పాపులరిటీకి దూరంగా ఉన్న యుద్ధం సిరియా అంతర్యుద్ధం. దశాబ్ధాలుగా అక్కడి ప్రజలు పీల్చిన గాలిలో రక్తం వాసనే ఎక్కువ. చిరిగిన విస్తరిలో భోజనం చేస్తూ బతికిన జీవితాలు అవి. పూర్తిగా తూట్లు పడిన దేహంలో ఉన్న ఆత్మల్లా అక్కడి ప్రజలు జీవించారు. అరవై ఏళ్ల పాటు ఒకే పాలన కింద ఉన్న దేశాన్ని తీవ్రవాదులు తుక్కు తుక్కు చేశారు. 2011లో ప్రారంభమైన సిరియన్ అంతర్యుద్ధం లక్షలాది మంది జీవితాలను నాశనం చేసింది. దేశం లోపల నుండి, బయట నుండి పనిచేసిన శక్తులు ఆ దేశాన్ని కనీసం ఆరు 'స్వతంత్ర' ప్రాంతాలుగా విభజించారు. ఇది ప్రపంచం దాదాపు మరచిపోయిన యుద్ధం.ఇప్పుడు చక్రం మళ్లీ మొదటికొచ్చింది. 12 సంవత్సరాల కిరాతక యుద్ధం తర్వాత మరోసారి రెబల్స్ రాజ్యం దక్కించుకున్నారు. నవంబర్ 30న చేసిన మెరుపు దాడిలో తిరుగుబాటుదారులు అలెప్పోను తమ ఆధీనంలోకి తీసుకున్నారు. డిసెంబరు 8న హయాత్ తహ్రీర్ అల్- షమ్ తిరుగుబాటుదారులు అకస్మాత్తుగా చేసిన దాడితో ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ప్రాంతాలన్నీ వారి స్వాధీనంలోకి వచ్చాయి. కేవలం 10 రోజుల్లో రాజధాని నగరం డమాస్కస్‌లోకి ప్రవేశించిన రెబల్స్ ప్రెసిడెంట్ ప్యాలెస్‌లో జెండా పాతారు1963 తిరుగుబాటులో సిరియాలో అధికారంలోకి వచ్చిన అరబ్ సోషలిస్ట్ గ్రూప్ అయిన బాత్ పార్టీ ఇప్పుడు కుప్పకూలిపోయింది. 50 ఏళ్ల అస్సాద్ కుటుంబ పాలను ముగిసింది. సిరియాలో రష్యా, ఇరాన్‌ల ప్రభావాన్ని రెబల్స్ గ్రూపులు భారీ దెబ్బ కొట్టాయి. దశాబ్ధాల సంఘర్షణలో క్లిష్టమైన సమయాల్లో అస్సాద్ ప్రభుత్వానికి మద్దతు ఇచ్చిన మిత్రదేశాలకు పెద్ద షాక్ ఇచ్చాయి. ఎలాంటి సైనిక చర్యలు లేకుండానే రెబల్ శక్తులు రాజధానిలోకి ప్రవేశించాయి. కార్లలో, కాలినడకన వేలాది మంది ప్రజలు డమాస్కస్ సెంటర్లో చేరి, 50 ఏళ్ల అస్సాద్ కుటుంబ పాలన నుండి స్వేచ్ఛ వచ్చిందంటూ నినాదాలు చేశారు.బంగ్లాదేశ్, శ్రీలంకలో జరిగినట్లు అల్-రౌదా ప్రెసిడెన్షియల్ ప్యాలెస్ లోపల ప్రజలు వీరంగం సృష్టించారు. సిరియా ప్రభుత్వం వేలాది మందిని నిర్బంధించిన డమాస్కస్ శివార్లలోని పెద్ద జైలు నుండి ఖైదీలను విడుదల చేశారు. ఇన్నాళ్లుగా అస్సాద్‌కు కీలక మద్దతుగా ఉన్న హిజ్బుల్లా, తన బలగాలన్నింటినీ ఉపసంహరించుకుంది. అస్సాద్ పాలన ముగిసినట్లు సిరియా ఆర్మీ కమాండ్ డిసెంబర్ 8న అధికారులకు తెలియజేసింది. అయితే, హమా, హోమ్స్, డేరా గ్రామీణ ప్రాంతాల్లో తమ కార్యకలాపాలు కొనసాగుతున్నాయని సిరియా సైన్యం ప్రకటించింది. కొన్ని రోజులుగా కనిపిస్తున్న ఉద్రిక్త పరిస్థితులపై బహిరంగంగా మాట్లాడని అస్సాద్, అదే డిసెంబర్ 8న డమాస్కస్ నుండి ఎటో వెళ్లిపోయినట్లు సిరియన్ ఆర్మీ అధికారులు వెల్లడించారు. అప్పటికింకా.. రెబల్స్ రాజధానిలోకి ప్రవేశించలేదు. సైన్యం మోహరించే సంకేతం కూడా లేదు. కానీ, అస్సాద్ పలాయనం చిత్తగించాల్సి వచ్చింది. రష్యాలో తలదాచుకున్నాడని అంతా చెబుతున్నప్పటికీ.. ఇప్పుడు అస్సాద్, ఆయన భార్య అస్మా, పిల్లల ఆచూకి మాత్రం తెలియలేదు.అయితే, శాంతియుతంగా అధికారాన్ని అప్పగించాలని ఆదేశాలు ఇవ్వడంతో అస్సాద్ పదవీ విరమణ చేసి దేశం విడిచి వెళ్లినట్లు రష్యా విదేశాంగ శాఖ పేర్కొంది. ప్రస్తుతం, పూర్తి కార్యనిర్వాహక అధికారాలు రెబల్ గ్రూప్, హయాత్ తహ్రీర్ అల్- షమ్ చేతికి వచ్చేసాయి. ఈ అనూహ్య పరిణామాన్ని సిరియన్లు సంతోషంగా స్వాగతించారంటూ? సిరియా ప్రధాన మంత్రి మహ్మద్ ఘాజీ అల్-జలాలీ ఎన్నికలకు పిలుపునిచ్చారు. ఈ విజయం ఇస్లామిక్ స్టేట్ విజయంగా హయాత్ తహ్రీర్ అల్- షమ్ కమాండర్ అబూ మొహమ్మద్ అల్-గోలానీ పేర్కొన్నారుఇది, సిరియా రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే ప్రయత్నాల్లో చెప్పుకోదగ్గ పరిణామం అనుకోవాలి. అయితే, ఈ మార్పు గురించి చర్చించడానికి సిరియా ప్రధాని.. రెబల్స్ కమాండర్ అల్-గోలానీతో సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం, తుర్కియే-మద్దతుగల సిరియన్ దళాలు ఉత్తర సిరియాలోని మన్‌బిజ్ ప్రాంతంలో దాదాపు 80% ఆధీనంలోకి తీసుకున్నాయి. అక్కడ కుర్దిష్ దళాలపై విజయానికి దగ్గరగా ఉన్నాయని టర్కీ భద్రతా వర్గాలు చెబుతున్నాయి. ఈ తరుణంలో.. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్‌రోవ్ డిసెంబర్ 7న దోహాలో సిరియా కోసం ఐ.ఔ. రాయబారి గీర్ పెడెర్సన్‌తో చర్చలు జరిపినట్లు తెలుస్తోంది.సిరియాలో పరిస్థితిని స్థిరీకరించడానికి అవసరమైన చర్యల గురించి చర్చించినట్లు సమాచారం. అయితే, తాజాగా సెర్గీ లావ్‌రోవ్ మాట్లాడుతూ సిరియాను ఆక్రమించిన హయాత్ తహ్రీర్ అల్- షమ్ మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ప్రకటించారు. ఐక్యరాజ్య సమితి రెజల్యూషన్ 2020-2024 ప్రకారం, రెబల్స్ కట్టుబడి ఉండాలనీ.. దాన్ని అతిక్రమించడం అనర్థానికి దారి తీస్తుందనీ.. సిరియన్ ఆర్మీకి సైనికపరంగా రష్యా అండగా ఉంటుందని వెల్లడించారు.ఇక, హయాత్ తహ్రీర్ అల్- షమ్, సిరియాను తన సొంతం చేసుకున్నప్పటికీ.. ఇది సిరియాలో మరో భయంకరమైన సంఘర్షణకు దారితీసే పరిస్థితుల లేకపోలేదు. ఇప్పుడు, సిరియన్లు పూర్తి స్థాయి అంతర్యుద్ధాన్ని ఒంటరిగా ఎదుర్కోవలసి ఉంటుంది. అయితే, ఇందులో రష్యా కొన్ని పరిస్థితులలో సిరియన్ ప్రజలకు మద్దతు ఇవ్వడానికి సిద్ధంగా ఉందని స్పష్టం చేసింది. అస్సాద్ మిత్రదేశమైన రష్యా, అసద్‌కు సహాయం చేయడానికి సిరియా అంతర్యుద్ధంలో 2015లో జోక్యం చేసుకుంది. అయితే, మూడేళ్లుగా రష్యా సైనిక వనరులు ఎక్కువగా ఉక్రెయిన్‌లో ఉండటంతో, ఈసారి సిరియాలో పరిస్థితిని ప్రభావితం చేసే సామర్థ్యం చాలా పరిమితంగా కనిపిస్తోంది. కానీ, ప్రస్తుతం సిరియాలో రెండు మిలటరీ ఫెసిలిటీస్‌ని నిర్వహిస్తున్న రష్యా సమయం చూసి, స్పందించే అవకాశం లేకపోలేదు.



**( పెండ్యాల రామ్ కుమార్, మంథని ):** 2001 డిసెంబర్ 13 న సాయుధ ఇస్లామిక్ ఉగ్రవాదులు భారత పార్లమెంటు పై దాడి చేసారు. ఈ ఉగ్రవాదులు లష్కర్-ఎ-తోయిబా, జైష్-ఎ-మొహమ్మద్ సంస్థలకు చెందినవారు. భద్రతా దళాలు వీరిని సమర్థవంతంగా ఎదుర్కొని, దాడిలో పాల్గొన్న మొత్తం ఐదుగురు ఉగ్రవాదుల్నీ హతమార్చారు. ఉగ్రవాదుల దాడిలో ఐదుగురు ఢిల్లీ పోలీసు సిబ్బంది, ఒక సీఆర్‌పీఎఫ్ మహిళతో పాటు, ఇద్దరు పార్లమెంటు భద్రతా సిబ్బంది, ఒక తోటమాలి - మొత్తం తొమ్మిది మంది అమరులయ్యారు. ఈ దాడికి కీలక పాత్ర పోషించిన ఉగ్రవాది అఫ్జల్ మహ్మద్‌కు భారత సుప్రీం కోర్టు ఉరిశిక్షను విధించింది. ఈ దాడితో భారత పాక్ సంబంధాల మధ్య ఉద్రిక్తతలు తీవ్రతరమై, 2001-02 నాటి సైనిక మోహరింపుకు దారితీసింది.

## జెడ్పి బాలికల పాఠశాలలో కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం నిర్వహణ



**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో గురువారం ఇండియా లిటరసీ ప్రాజెక్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై కెరీర్ గైడ్ కోట కిషోర్ బాబు విద్యార్థులకు పదవ తరగతి తరువాత వివిధ కోర్సులు,విద్య అవకాశాలు,పలు అంశాలు పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ సుమలత మాట్లాడుతూ పదవ తరగతి తరువాత ఏమిటి అనే సందేహంతో ఉన్న ప్రతి విద్యార్థి కి ఒక దిశ నిర్దేశం చేసేలా విద్యార్థులకు కోర్సులు గురించి తెలియ చేయడమే కాకుండా విద్యార్థులకు ఎప్పుడు అందుబాటు లో ఉండేందుకు డిజిటల్ రిసోర్స్ అయిన చాట్ బొట్ నంబర్, హెల్ప్ లైన్ నంబర్ , వెబ్సైట్ ఉపయోగించి కెరీర్ పై మరింత అవగాహన పెంచుకోవడానికి ఈ ప్రోగ్రాం ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండియా లిటరసీ ప్రాజెక్టు వారిని ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గీట్ల భరత్ రెడ్డి, పరంజ్యోతి, పోచయ్య, దొంతుల కుమార్ లతో పాటు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## 68వ ఎస్.జి.ఎఫ్ జాతీయ స్థాయిలోని చదరంగ పోటీలో రజత పతకం సాధించిన అల్ఫోర్స్ టైనీ టాట్స్ విద్యార్థి



**కరీంనగర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** ప్రపంచంలో చదరంగ క్రీడకు ప్రత్యేకత ఉన్నదని విశ్వఖ్యాతిని పొందవచ్చని, గ్రహణశక్తి సామాజిక పరస్పర చర్యను మెరుగు పరుస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా,వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఇటీవల మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని నర్మదాపురంలో జరిగిన 68వ ఎస్.జి.ఎఫ్ జాతీయ స్థాయి పాఠశాల అండర్ 17 చదరంగ పోటీల్లో రజత పతకం సాధించిన వావిలాలపల్లి అల్ఫోర్స్ టైనీ టాట్స్ పాఠశాలకు చెందిన 10వ తరగతి చదువుతున్న విద్యార్థి సుప్రీత్ ను అల్ఫోర్స్ చైర్మన్ డా,వి.నరేందర్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అలాగే క్రీడల్లో రానిస్తున్న విద్యార్థి యొక్క తల్లితండ్రులను అభినందించారు.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపట్ల అవగాహన కల్పించడమే కాకుండా వాటిల్లో పాల్గొనడానికి అవకాశాలు కల్పిస్తూ చేయూతనిస్తున్నామని అన్నారు.

**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** మహిళల రక్షణకే షీ టీం లను ఏర్పాటు చేయడం జరుగుతుందని షీ టీం ఇన్చార్జి స్నేహలత అన్నారు. గురువారం రామగుండం సి.పి ఆదేశాల మేరకు, సుల్తానాబాద్ మండలం, గర్రెపల్లి లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. అందులో భాగంగా షీ టీం ఇంచార్జ్ ఏ ఎస్ ఐ మల్లన్న మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు ఆంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.

ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు.

మరియు ఆకతాయిల నుండి ఎలా రక్షణగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ రెండవ ఎస్సై వేణుగోపాల్ గారు మరియు సిబ్బంది,షిటీమ్ సభ్యురాలు స్నేహలత, హెడ్ మాస్టర్ కవిత మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధిని అంతం చేద్దాం



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** క్షయ వ్యాధిని నిర్మూలించే బాధ్యత అందరిపై ఉందని దాని అంతం చేయాలని టీబి సీనియర్ సూపర్వైజర్ పి వరలక్ష్మి అన్నారు. గురువారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద గురువారం 100 రోజుల క్షయ ఎలిమినేషన్ అంతం చేయాలని ఉద్దేశంతో గ్రామ గ్రామాన క్యాంపులు ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. వందరోజుల పాటు నిక్షే శిబిర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. గతంలో ఎక్కువగా టీవీ ఉన్న మండలాలలో భాగంగా కమాన్పూర్ లోని కొన్ని గ్రామాలను గుర్తించడం జరిగిందని ఆమె పేర్కొన్నారు. క్షయవ్యాధిని అంతం చేయాలని ఉద్దేశంతో నిర్వహిస్తున్నటువంటి నిక్షే య్య శివిర్ క్యాంపెయిన్ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని ఆమె అన్నారు గతంలో టీవీ మందులు వాడిన వారు వారి ఇంట్లోని కుటుంబ సభ్యులు మందులు వాడిన వారి సన్నిహితులు షుగర్ వ్యాధి ఉన్నవారు 60 సంవత్సరాలు దాటిన వారు అకస్మాత్తుగా బరువు తగ్గినవారు ఆకలి మందగించిన వారు దగ్గు తగ్గని వారు సాయంత్రం ఉద్యోగం రావడం చెమటలు రావడం వంటి వారిని పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఆమె పేర్కొన్నారు. ఎక్సరేలో తిరుమలలో నిర్ధారణ జరగని వారిని గుర్తించి ఈ నిక్షేర్ ప్రోగ్రాం ద్వారా వారిని గుర్తించి మిషన్ ద్వారా మరియు ఎక్సరే ద్వారా జిల్లా హాస్పిటల్ కు పరీక్ష నిమిత్తం పంపడం జరుగుతుందని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో కమాన్పూర్ మండల వైద్యాధికారి సల్మా బేగం ల్యాబ్ టెక్నీషియన్ శారద ఏఎన్ఎంలు బాలభారతి శ్రీలత ఆశ కార్యకర్తలు విజయ తదితరులు పాల్గొన్నారు.

## నాగులగుంపు గ్రామంలో సెమీ క్రిస్మస్

**యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** మండలంలోని మారుమూల గిరిజన గ్రామమైన మల్లాయిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో గల నాగుల గుంపు గ్రామంలో ఉన్నటువంటి సియోను ప్రార్ధన మందిరం లో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందుగా గ్రామంలో గల ప్రార్థనా మందిరాన్ని రంగులతో అలంకరించారు. ఈ క్రమంలో ముందస్తుగా నిర్వహించే సెమీ క్రిస్మస్ వేడుకలను పందు వారి గూడెం నాగుల గుంపు, దిబ్బ గూడెం, రామన్నగూడెం, అల్లిగూడెం గ్రామాలకు సంబంధించిన సంఘస్తులు, విశ్వాసుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మందిరంలో కొవ్వొత్తుల వెలుగులతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ క్రీస్తు గీతాలు ఆలపించారు. అనంతరం చిన్న పిల్లల తో డాన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చర్చి పాస్టర్లు సున్నం సియోను కుమార్ అశ్వారావుపేట మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు కాక చంద్రం జాన్సన్ నెహ్రూ దేవదాసు ప్రకాష్ రావు భాస్కర రావు సుధాకర్ ఎల్ రాజు దిలీప్ కే సీయోను కుమార్ మరియు సియోన్, యూత్ తో పాటు సంఘ పెద్దలు, గ్రామస్తులు, పెద్ద ఎత్తున యువత ఈ సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు.

## క్రికెట్ అకాడమీ ఏర్పాటుతో క్రీడాకారుల్లో కొత్త ఆశలు..

### నేడు బెల్లంపల్లిలో క్రికెట్ అకాడమీ ఎమ్మెల్యే చేతుల మీదుగా ప్రారంభం



**బెల్లంపల్లి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** క్రికెట్ అకాడమీ ఏర్పాటుతో క్రీడాకారుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. బెల్లంపల్లి పట్టణంలో శుక్రవారం రోజున మురళి మెమోరియల్ క్రికెట్ అకాడమీని స్థానిక శాసన సభ్యులు గడ్డం వినోద్ ప్రారంభించానున్నారు. రైల్వే స్టేషన్ సమీపంలో ఈ అకాడమీని ఏర్పాటు చేస్తున్నారు. కొంత కాలంగా క్రికెట్ క్రీడాకారులకు సరైన శిక్షణ లభించడం లేదన్న కారణంగా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ బాధ్యులు పైడిమల్ల నర్సింగ్, అల్లం వెంకటేశ్వర్లు, జాడి శేఖర్, గౌతమ్, రాజేష్ గౌడ్, రాజేష్ అహోరాత్రులు కష్టపడి ఈ అకాడమీ ఏర్పాటులో సఫలీకృతం అయ్యారు. సబ్ జూనియర్ స్థాయి నుండి సీనియర్ స్థాయి వరకు ఈ అకాడమీలో శిక్షణ ఇవ్వడానికి తగిన ఏర్పాట్లు చేశారు. నిపుణులైన శిక్షకులతో ఔత్సాహిక క్రీడాకారులకు మంచి శిక్షణ ఇచ్చి వారిని రాష్ట్ర, దేశ స్థాయిలో మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని అకాడమీ నిర్వాహకులు తెలిపారు.

## అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో రైల్వే స్టేషన్ల అభివృద్ధి

### - రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కి వినతి పత్రం ఇచ్చిన ఎంపీ వంశీ కృష్ణ



**పెద్దపల్లి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ గురువారం రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ని కలసి అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్ లో భాగంగా మంచిర్యాల, రామగుండం, పెద్దపల్లి రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధుల మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే మంచిర్యాల రైల్వే స్టేషన్ వద్ద వందే భారత్ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ హాల్టింగ్ అందుబాటులోకి తేవాలంటూ ప్రత్యేక అభ్యర్థన చేసినట్లు తెలిపారు. రైల్వే మంత్రి సానుకూలంగా స్పందిస్తూ అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధుల కేటాయింపు, హాల్టింగ్ సమస్యపై సానుకూల నిర్ణయం తీసుకునేందుకు హామీ ఇచ్చారని పేర్కొన్నారు. ఈ అభ్యర్థనలు అమలయితే పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ప్రాంత ప్రయాణికుల కోసం మెరుగైన సేవలు అందుబాటులోకి రావడంతోపాటు, స్థానిక అభివృద్ధికి తోడ్పాటు అందుతుందని ఎంపీ వంశీ తెలియజేశారు.

## యేసుక్రీస్తు జన్మ పవిత్రమైనది

### -ఐఎంఐ సెక్రటరీ అంకరి కుమార్



**మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** ఏసుక్రీస్తు జన్మ పవిత్రమైనదని ఐఎంఐ అంకరి కుమార్ అన్నారు. గురువారం మంథని పట్టణంలోని సీయోను ప్రార్ధన మందిరంలో మంథని ఫీల్డ్ పాస్టర్ల సహవాస కూడిక జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కన్య మరియ గర్భంలో ఏసుక్రీస్తు జన్మించి తన పవిత్రతను చాటుకున్నాడని, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే క్రీస్తు బోధనలు అందరూ ఆచరించ దాగినవన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఇసి కోశాధికారి వల్లూరి ప్రభాకర్ ఫీల్డ్ పెద్దలు మార్కు, ఆదాము, పాస్టర్లు మహేష్, శామ్యూల్, రాజేష్, కోటేష్, చందు తో పాటు తదితరులు పాల్గొన్నారు

**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** పెండింగ్లో ఉన్న 4 డీఏలు, పీఆర్సీ వెంటనే ప్రకటించాలని, పెండింగ్ బిల్లులన్ని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ డిసెంబర్ 17న తపస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ వద్ద చేపట్టనున్న ధర్మాగ్రహ దీక్ష కు అధిక సంఖ్యలో తరలిరావాలని తపస్ సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పర్వతం సంధ్యారాణి, యమా రమేశ్ లు పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి ధర్నా ( దర్మాగ్రహ దీక్ష) కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను జిల్లా కేంద్రంలోని బతుకమ్మ చౌరస్తా దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కొత్త ప్రభుత్వం లో అయినా మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పెండింగ్ బిల్లుల సమస్యలన్ని పరిష్కారమవుతాయని ఆశించామన్నారు. కానీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒక సంవత్సరం పూర్తయినా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తున్నందున తపస్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యచరణ రూపొందించి, దశల వారిగా పాఠశాలల్లో నల్లబ్యాడ్జీలతో నిరసన, మండల స్థాయిలో తహసీల్దార్లకు వినతిపత్రం సమర్పణ, జిల్లా కేంద్రంలో కలెక్టరేట్ల వద్ద ధర్నా లు నిర్వహించామన్నారు. అయినప్పటికీ సమస్యలు పరిష్కరించని కారణంగా ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా డిసెంబర్ 17న ఇందిరాపార్క్ వద్ద వేల మంది ఉపాధ్యాయులతో ధర్మాగ్రహ దీక్ష చేపడుతున్నామని, ఈ దీక్షకు జిల్లానుంచి పెద్ద ఎత్తున ఉపాధ్యాయులు హాజరు కావాలని పిలుపునిచ్చారు. జీవో 317 సమస్యపై పాత జీవోలు ఇచ్చి నిరాశపరిచారని, అశాస్త్రీయమైన జీవో 317 ను రద్దు చేసి స్థానికతకు ప్రాధాన్యత ఇవ్వాలని, జోనల్ వ్యవస్థను పునః సమీక్షించి ఉపాధ్యాయ పోస్టులను జోనల్ పోస్టులుగా మార్చాలని అన్నారు. న్యాయమైన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు బ్రాహ్మ చారి, తిరుమలేశు,రవి కుమార్, దేవరాజు,సాయి కుమార్, శ్రీనివాసా చారి, పూల్ సింగ్, వెంకట్ రెడ్డి ,కోటిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జితేందర్ రెడ్డి, గోవర్ధన్, సంతోష్,వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్దర్శులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల కోసం ముందస్తు చర్యలు



**హుస్నాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** గ్రామపంచాయతీ గత పాలకవర్గాల పదవీకాలం జనవరి 30తో ముగియగ ఫిబ్రవరి1 నుంచి ప్రత్యేక అధికారుల పాలన మొదలైంది. మొదట ఆరునెలల పాటు ప్రత్యేక అధికారుల పాలన ఉంటుందని ప్రకటించినప్పటికీ ఎన్నికలు నిర్వహించకపోవటంతో మరో ఆరునెలలుగా పొడిగించారు. దీంతో ప్రత్యేక అధికారుల పాలన మొదలై పదినెలలు దాటింది. ఎన్నికల నిర్వహణకు ఈనెలలో షెడ్యూల్ వెలువడితే 2025 జనవరి, ఫిబ్రవరి మాసాల్లో ఎన్నికలు జరిగే అవకాశాలున్నాయని అధికారులు భావిస్తున్నారు..అందులో బాగంగా సిద్దిపేట జిల్లా కోహెడ మండల ఎంపిడిఓ గడ్డం క్రిష్ణయ్య గురువారం అన్ని పార్టీల నాయకులతో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కేంద్రాలు ఫైనల్,డ్రాఫ్ట్ లిస్టు కొరకు సమావేశం నిర్వహించారు. మండల కేంద్రం లోని 27.గ్రామలలోని మొత్తం ఓటర్లు 37,644 - పురుషులు 18,599,మహిళలు 19044,ట్రాంజెండార్ 1, కాగ మొత్తం వార్డులు 244 ,పోలింగ్ కేంద్రాలు 244 గతంలో ఉన్న పోలింగ్ కేంద్రలే అని స్పష్టం చేశారు వీటిపై అభ్యంతరాలు ఉంటే కార్యలయం లో తెలియజేయాలని ఎంపిడిఓ కోరారు. ఈ సమావేశంలో ఇంచార్జి ఎంపిఓ యం.శోభ, బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వేంకటేశం, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధానకార్యదర్శి వేల్పుల వెంకటస్వామి సిపిఐ మండల కార్యదర్శి ముంజ గోపి గౌడ్, బి ఎస్ పి మండల అధ్యక్షుడు వేల్పుల మహేష్, పిల్లి నర్సయ్య, తిప్పారపు నాగరాజు, పొలవేని కుమారస్వామి,బండారు లక్ష్మణ్, చల్ల సత్తిరెడ్డి, కొమ్ముల రాంచంద్రరెడ్డి అన్ని పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## మోస్టు వాటెండ్ గంజాయి డాన్ అంగూర్ బాయ్ అరెస్టు



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** ధూల్‌పేట్‌లో గంజాయి డాన్‌గా పిలువబ డుతున్న అంగూర్ బాయ్‌ని కార్వాణ్ ప్రాంతంలో ఎస్ టి ఎఫ్ , ఎక్సైజ్ పోలీసులు గురువారం అరెస్టు చేశారు. గంజాయి అమ్మకాల్లో రూ. కోట్లకు పడుగెత్తిన అంగూర్ బాయ్‌పై ధూల్‌పేట్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్‌లో 3 కేసుల్లోను, మంగల్‌హాట్ పోలీస్ స్టేషన్‌లో 4 కేసుల్లోను ఆసిఫ్ నగర్ , గౌరారం స్టేషన్లలో పది కేసుల్లో ముద్దయిగా ఉంది. ఈ కేసుల్లో అరెస్టు చేయడానికి ఎక్సైజ్, పోలీసులు ఎన్నిమార్లు నిఘా పెట్టిన అంగూర్ బాయ్ తప్పించుకొని తిరుగుతొంది. ఇప్పటికే 13 కేసుల్లో నిందితురాలుగా జైలుకు వెళ్లి వచ్చింది. కోర్టుల చుట్టు తిరుగుతుంది. అంగూర్ బాయ్ ఇంట్లో ఉన్న కుటుంబ సభ్యులు పది నుంచి 15 మందిపై ఐదు నుంచి పది కేసులు ఉన్నాయి. ధూల్‌పేట్‌లో గంజాయి హూల్‌సేల్, రిటేల్ అమ్మకాల్లో అరితేరిన అంగూర్ బాయ్‌ని అపరేషన్ ధూల్‌పేట్‌లో భాగంగా అరెస్టు చేశారు. అంగూర్ బాయ్‌ని అరెస్టు చేసిన ఎస్ టి ఎఫ్ , ఎక్సైజ్ పోలీసులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వి.బి. కమలాసన్‌రెడ్డి అభినందించారు.

*- చర్చి పరిసరాల్లో సిసి రోడ్లకు 2 కోట్ల 55 లక్షలు*

*- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్*



**మెదక్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన మెదక్ కెతెడ్రల్ చర్చి 1952 లో కరువున్న సీమలో.. ఆసియా దేశంలోనే రెండవ చర్చిగా మెదక్ పట్టణంలో నిర్మాణం చేపట్టారు. డిసెంబర్ 25, 2024 నాటికి ఆ మహాదేవాలయం కు వందేళ్ళు పూర్తి కానున్నాయి... ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఆవిర్భావం అయినప్పటి నుండి.... తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తరువాత కూడా మెదక్ మహాదేవాలయానికి నిధులు వచ్చిన దాఖలాలు లేవు.... కాని గత సంవత్సర కాలంలో ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వంలో చరిత్రలో మొట్టమొదటి సారిగా కాంగ్రెస్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి వందేళ్ళ మహాదేవాలయ సన్నిధికి 29 కోట్ల 18 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసి ఏ ప్రభుత్వం చేయని విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేయడం గొప్ప పరిణామం అని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. గురువారం చిన్నశంకరంపేట, రామాయంపేట, హవేళిఘణాపురం మండలాల్లో పలు అభివృద్ధి చర్చిలో వివిధ అభివృద్ధి పనులకు నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ విజ్ఞప్తి చేయడంతో స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 29 కోట్ల 18 లక్షల 50 వేల రూపాయలు స్పెషల్ డెవలప్ మెంట్ ఫండ్ నుండి విడుదల చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కాగా యాత్రికుల సౌకర్యార్థం 24 కోట్ల 50 లక్షల రూపాయలతో వసతి గృహాల నిర్మాణం, మంచినీటి సరఫరా కోరం 1 కోటి 50 లక్షల రూపాయలు, చర్చి ఆవరణలో ఏసుక్రీస్తు విగ్రహ ఏర్పాటుకు 45 లక్షల రూపాయలు, చర్చి ప్రాంగణంలో సెంట్రల్ లైటింగ్ కు 18 లక్షల 50 వేల రూపాయలు, చర్చి పరిసరాల్లో సిసి రోడ్లకు 2 కోట్ల 55 లక్షల రూపాయలు విడుదల అయినట్లు ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ పేర్కొన్నారు.

**ఏడుపాయల వనదుర్గమ్మ... పోచారం అభయారణ్యం అభివృద్ధిలపై ప్రత్యేక ఫోకస్...**

తెలంగాణ రాష్ట్రమే కాకుండా కర్ణాటక, మహారాష్ట్రాల నుండి తల్లిలాగా పోల్చుకునే ఏడుపాయల వనదుర్గమ్మ దేవాలయం తో పాటు ప్రకృతి రమణీయతను చాటే పోచారం అభయారణ్యాల అభివృద్ధి పై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నట్లు నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. వందేళ్ళ మహాదేవాలయానికి ఏ ప్రభుత్వం చేయని విధంగా సంవత్సర కాలం పూర్తి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు మంజూరు చేసి అభివృద్ధి పై చిత్తశుద్ధిని చాటుకుందని, అదే విధంగా ప్రత్యేక నిధులతో ఏడుపాయల దేవస్థానం మరియు పోచారం అభయారణ్యాలను అభివృద్ధి చేస్తానని ధీమా వ్యక్తం చేశారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు..**

మెదక్ వందేళ్ళ మహాదేవాలయానికి అభివృద్ధి కొరకు 29 కోట్ల 18 లక్షల 50 వేల రూపాయలు మంజూరు చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పర్యాటక శాఖ మాత్యులు జూపల్లి క్రిష్ణారావు, జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రివర్యులు కొండా సురేఖ, జిల్లా మంత్రి దామోదర్ రాజనర్సింహ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఉద్యోగ విధినిర్వహణలో క్రమశిక్షణకు ప్రతిరూపం ఖజానా శాఖ

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** హైదరాబాద్ అసిస్టెంట్ సెక్రటరీ ఫైనాన్స్ గా పదోన్నతి పొందిన జిల్లా ఖజానా శాఖ అధికారి సాయిలు కు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్. హైదరాబాద్ అసిస్టెంట్ సెక్రటరీ ఫైనాన్స్ గా పదోన్నతి పొందిన జిల్లా ఖజానా శాఖ అధికారి సాయిలు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ శుభాకాంక్షలు తెలిపారు. నూతన ఇన్చార్జి ఖజానా శాఖ అధికారి గా సత్య సోమేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణ, ఉన్నతాధికారి మన్ననలు పదోన్నతికి సోఫానాలు గా నిలుస్తాయని ఇదే స్ఫూర్తిగా పనిచేసి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకాంక్షించారు. ఖజానా శాఖ అధికారి సాయిలు మాట్లాడుతూ మెదక్ లో 2021 నుండి నేటి వరకు ఖజానా శాఖ జిల్లా అధికారిగా బాధ్యతలు నిర్వహించానని ఈరోజు బదిలీపై హైదరాబాద్ లో అసిస్టెంట్ సెక్రటరీ ఫైనాన్స్ గా నియమింపబడ్డానని మెదక్ జిల్లాలో .2021 నుండి నేటి వరకు నాకు అన్నివిధాలుగా సహాయ సహకారాలు అందించిన గౌరవనీయులు జిల్లా కలెక్టర్ .రాహుల్ రాజ్ . కలెక్టరేట్ సిబ్బందికి , అధికారులకు, ఇతర శాఖాధిపతులకు ,జిల్లాలోని అన్ని శాఖల డీడీవో లకు , ట్రెజరీ శాఖ లోని అధికారులు మరియు స్టాఫ్ అందరికీ కృతజ్ఞతలు.మెదక్ జిల్లా ట్రెజరీ అధికారిగా సేవలు అందించగలగడం సంతృప్తికరంగా ఉందన్నారు.

# వృత్తి పట్ల నిబద్ధతతో పని చేసి గుర్తింపు తెచ్చుకోవాలి



**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** ప్రభుత్వం ద్వారా నూతనంగా నియామకమైన నీటి పారుదల శాఖ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్లు వృత్తి పట్ల బాధ్యతగా ఉంటూ నిబద్ధతతో పని చేసి మంచి గుర్తింపు తెచ్చుకోవాలని నీటి పారుదల శాఖ చీఫ్ సూపరిండెంట్ వి.రమేష్ బాబు అన్నారు. గురువారం స్థానిక ఎస్ఇ కార్యాలయంలో అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతనంగా నియామకమైన అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ 2024 బ్యాచ్ పరిచయ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలంలోని అధికారులు, తమ శాఖ సీనియర్లను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండి చివరి ఆయకట్టు వరకు నీరు అందించేలా కృషి చేయాలన్నారు. కాలువల్లో నీరు నిలిచే చోట్లను, లీకేజీలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ అప్రమత్తంగా పని చేయాలన్నారు. ఫీల్డ్కు వెళ్ళకుంటే ఇబ్బందులొస్తాయని తప్పకుండా ఫీల్డ్కు వెళ్ళి సమస్యను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. మీరు ఎంచుకున్న ఉద్యోగం సునాయసమైంది. కాదని పట్టుదలతో మీరు చేసే పని ప్రతి పేద రైతుకు ఉపయోగపడాలన్నారు. అధికారులు ఎప్పుడు ఫోన్ చేసినా సమాదానం చెప్పాలని, ఫీల్డ్లో ఏదైన జరిగినా వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. తెలియని విషయాలు ఏమైనా ఉంటే సీనియర్లు, ఉన్నతాధికారులను సంప్రదించి తెలుసుకోవచ్చని ఎలాంటి భయాందోళనలు లేకుండా ఉద్యోగం చేయాలన్నారు. అనంతరం నూతనంగా ఉద్యోగాలకు ఎంపికైన ఎఈఈలకు శుభాకాంక్షలు తెలిపారు. ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ గోనె శ్రీనివాస్రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ ఇంజనీర్ శివ ధరంతేజ్, డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ ప్రేమ్చంద్, డిప్యూటీ సూపరిండెంట్ ఇంజనీర్ వెంకటరమణ, లక్ష్మారెడ్డి, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ సత్యనారాయణ, రామ్కొషోర్, హైద్రాబాద్ ఇంజనీర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమ్ము స్వామి, సత్యనారాయణ, తెలంగాణ అసిస్టెంట్ ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ అసోసియేషన్ అధ్యక్షులు భూక్యా పాండునాయక్, ప్రధాన కార్యదర్శి డి.మల్సూర్, ఓ.వి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర పర్యటనతో తెలుగు పాఠాలు

**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నూతనకల్ 6వ తరగతి విద్యార్థులకు తెలుగు చెరువు పాఠ్యాంశాన్ని క్షేత్ర పర్యటన చేస్తూ పాఠ్యాంశాన్ని తెలుగు ఉపాధ్యాయులు బోధించడం జరిగింది. నూతనకల్ శంభుని చెరువును ప్రత్యక్షంగా చూపిస్తూ చెరువు వలన పశుపక్షాదులకు తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు, చేపల పెంపకం, అన్ని వృత్తులకు ఎంతో ఉపయోగపడుతుందని విద్యార్థులు అర్థం చేసుకునే విదంగా చెప్పారు. చెరువులో ఉన్న కొంగలు, బుడి బుంగలు, చేపలు, జనిగలు, రేగడిమట్టి, అలుగు, తూములు ప్రత్యక్షంగా చూపెట్టడం జరిగింది. విద్యార్థులు ప్రత్యక్ష అనుభూతితో, ఆనందంతో అర్థం చేసుకున్నారని ఎప్పటికీ ఈ పాఠ్యాంశాన్ని మరచిపోరని తెలిపారు. ఈ పాఠానికి అనుకూలంగా ఉన్న బతుకమ్మను ఆడుతూ సంబరంగా పాఠం వినడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు యాస రాంకుమార్ రెడ్డి, శనగాని ఎల్లమ్మ , పిట్టల మంగమ్మ , నాగిరెడ్డి ఉమేష్ రెడ్డి లు పాల్గొన్నారు.



లండన్ : వయసు పెరిగే కొద్దీ జ్ఞాపకశక్తి, ఆలోచనా శక్తి తగ్గుతుంటుంది. దీనికి పరిష్కారం కనుగొనేందుకు యూనివర్సిటీ కాలేజ్ లండన్ పరిశోధకులు వినూత్న ప్రయోగం చేశారు. రోజూ 30 నిమిషాలు వ్యాయామం చేయటం ద్వారా జ్ఞాపకశక్తి, ఆలోచనాశక్తి మెరుగవుతున్నదని సైంటిస్టులు తేల్చారు. 'బ్లూమ్‌బర్గ్' కథనం ప్రకారం, రోజూ 30 నిమిషాలపాటు వ్యాయామంతోపాటు రాత్రి కనీసం 6గంటలు కంటినిండా నిద్ర ఉంటే.. మరుసటి రోజుకి ఆ వ్యక్తి ఆలోచనా శక్తి మెరుగువుతున్న సంగతి పరిశోధకులు గుర్తించారు. 50 -83 ఏండ్ల వయసున్న 76 మందిని ఎంచుకొని 8 రోజులపాటు వారితో 30 నిమిషాలపాటు వ్యాయామం చేయించారు. వారి జ్ఞాపకశక్తిని పరీక్షించేందుకు ఆన్‌లైన్ టెస్ట్ నిర్వహించారు. రోజూ అరగంట వ్యాయామం చేయటం ద్వారా, మరుసటి రోజు నిర్వహించిన ఆన్‌లైన్ టెస్ట్‌లో వాళ్ల స్కోర్ 2 నుంచి 5% పెరిగినట్టు గుర్తించారు.

పరిశోధన తేల్చింది. ఈ ఆటలు వారిలో శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించడంతోపాటు సామాజిక నైపుణ్యాలనూ మెరుగుపరుస్తాయని వెల్లడించింది.

నాటి తరానికి తెర అంటే.. టీవీ మాత్రమే! సినిమా అంటే.. ఆదివారమే! కానీ, ఇప్పటి పిల్లలు రోజంతా స్క్రీన్‌లోనే గడిపేస్తున్నారు. ఆటలేకాదు, పాఠాలు కూడా స్క్రీన్‌కు అంకితమై వింటున్నారు. స్మార్ట్‌ఫోన్, ట్యాబ్, కంప్యూటర్.. ఇలా స్క్రీన్ ఉచ్చులో చిక్కుకొని అనారోగ్య సమస్యలు తెచ్చుకుంటున్నారు. దేశంలో దాదాపు 61 శాతం మంది తల్లిదండ్రులు, తమ పిల్లల స్క్రీన్‌టైమ్ గురించి ఆందోళన చెందుతున్నారని పలు పరిశోధనల్లో తేలింది. స్మార్ట్ దునియాలో చక్కర్లు కొడుతున్న బాల్యం.. పిల్లల భాషాభివృద్ధికి గొడ్డలిపెట్టుగా మారుతున్నదనీ, వారి మానసిక ఎదుగుదలపై ప్రభావం చూపుతున్నదని అధ్యయనకారులు హెచ్చరిస్తున్నారు. అందుకే, పిల్లల స్క్రీన్‌టైమ్ తగ్గించాలనీ, వారిని ఆరుబయట ఆడుకునేలా ప్రోత్సహించాలనీ సూచిస్తున్నారు.

పుస్తకాలే నేస్తాలు..: నైంటీస్ కిడ్స్ దాచుకున్న స్లామ్‌బుక్స్‌ను ఒక్కసారి తిరగేయండి. చాలా పేజీల్లో హాబీస్ దగ్గర.. 'రీడింగ్ మెరుగుపడుతాయి.

ప్రకృతి ప్రేమికులు..: నాటికాలం పిల్లలు.. ప్రకృతి ప్రేమికులు. చుట్టూ ఉండే చెట్టూ చేమల్ని చూసే ఎక్కువగా నేర్చుకున్నారు. నేటితరానికి ఇల్లు, స్కూలూ తప్ప.. వేరే ప్రాంతం పెద్దగా తెలియదు. అయితే.. ప్రకృతితో మమేకమైతేనే.. పిల్లల్లో సృజనాత్మకత పెరుగుతుంది. సమస్య-పరిష్కార సామర్థ్యాలు మెరుగుపడతాయన్న విషయం తల్లిదండ్రులు గుర్తించాలి. అందుకే.. ప్రకృతిలో ఉన్న వింతలను, సహజత్వాన్ని పిల్లలకు అలవాటు చేయాలి. వైరస్‌లు, బ్యాక్టీరియాలు అంటూ భయపెట్టకుండా.. పిల్లల్ని స్వేచ్ఛగా మట్టిలో ఆడుకోనివ్వాలి. నీళ్లలో గెంతనివ్వాలి. ప్రకృతిని ప్రేమించేలా.. వారిని ప్రోత్సహించడం చాలా అవసరం.

బంధాలతో అనుబంధం: 90వ దశకంలో ఉమ్మడి కుటుంబాలే ఎక్కువగా ఉండేవి. ఏ పండుగొచ్చినా ఇళ్లన్నీ జనాలతో అనుబంధాల కలబోతలా కళకళలాడేవి. నలుగురు కలిసి ఒక ఇంట్లో ఉండటమే గగనంగా ఉన్న ఈ రోజుల్లో.. ఇప్పటితరం కుటుంబంతో కన్నా సామాజిక మాధ్యమాల్లోనే ఎక్కువగా గడుపుతున్నది. ఫలితం.. మనిషికి ఉండాల్సిన సహజ భావోద్వేగాలు కూడా



మృగ్యమైపోతున్నాయి. ఈ పోకడ.. వారి భవిష్యత్తులో మరిన్ని విపత్కర పరిస్థితులకు దారితీసే ప్రమాదం ఉంది. కాబట్టి, పిల్లల మధ్య ప్రేమానురాగాలు పెరిగేలా చూడండి. రోజుకు ఒకపూటైనా కుటుంబసభ్యులంతా కలిసి భోజనం చేసేలా ప్లాన్ చేసుకోండి. అన్నదమ్ముల పిల్లలను తరచూ కలుసుకునే పరిస్థితులు కల్పించండి. తద్వారా వారికి బంధాల విలువ తెలిసొస్తుంది.

# వసతి గృహంలో పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పన..



**జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**ఆహారం నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దు**

**వసతి గృహంలో అత్యవసర మరమ్మత్తు పనుల ప్రతిపాదనలు తయారు చేయాలి**

**నయా బజార్ లోని వెనకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** వసతి గృహంలో ఉండి చదివే పిల్లలకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. గురువారం నయా బజార్ లోని వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహంలో ఉన్న స్టోర్ రూమ్, డార్మెటరీ లను కలెక్టర్ పరిశీలించారు. హస్టల్ కు వస్తున్న గుడ్లు, ఇతర సరకుల నాణ్యత, విద్యార్థులకు అందిస్తున్న డైట్ మెనూ, బెడ్స్ సౌకర్యం, తదితర వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వసతి గృహానికి ఉన్న అత్యవసర అంశాలపై నివేదిక అందించాలని వసతి గృహ వార్డెన్ సైదులు కు సూచించారు. 10 రోజులలో పూర్తి చేసే మరమ్మత్తులు, దోమల తెర, పెయింటింగ్ మొదలగు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని అన్నారు. వసతి గృహంలోని విద్యార్థులకు అవసరమైన బ్లాంకెట్, ఇతర పరికరాలు వెంటనే అందించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పిల్లలకు అందించే ఆహారంలో నాణ్యత లోపాలు ఎవైనా ఉంటే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది ఉండదని, వసతి గృహానికి వస్తున్న బియ్యం నాణ్యత అంశంలోనూ రాజీ పడవద్దని, నాణ్యమైన సరుకులు, బియ్యాన్ని మాత్రమే ఆమోదించి వాటిని వినియోగించి పిల్లలకు ఆహారం అందజేయాలని కలెక్టర్ సూచించారు. వసతి గృహంలోని విద్యార్థులకు బంకర్ బెడ్స్ అందించేందుకు టెండర్లు పిలవాలని, వెంటనే పిల్లలకు బ్లాంకెట్ లు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ తనిఖీల్లో జిల్లా కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.



# రిమోట్ కంట్రోల్ జన్యు చికిత్సతో క్యాన్సర్‌కు చెక్



**అభివృద్ధి చేసిన అమెరికా శాస్త్రవేత్తలు**

న్యూయార్క్: ప్రాణాంతక క్యాన్సర్‌కు సరికొత్త జన్యు చికిత్స విధానాన్ని అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ సదరన్ కాలిఫోర్నియా(యూఎస్‌సీ) కి చెందిన శాస్త్రవేత్తలు రూపొందించారు. ఈ జన్యు చికిత్స ద్వారా శరీర రోగ నిరోధక వ్యవస్థకు నష్టం లేకుండా క్యాన్సర్‌కు చికిత్స అందించవచ్చని వీరు చెప్తున్నారు. ఎలుకలకు ప్రయోగాత్మకంగా ఈ కొత్త జన్యు చికిత్సను చేయగా, విజయవంతంగా క్యాన్సర్‌ను అంతం చేసింది. ఇందుకు సంబంధించిన వివరాలు 'నేచర్ కమ్యూనికేషన్స్'లో ప్రచురితమయ్యాయి. సీఆర్‌ఐఎస్‌పీఆర్ అనే విధానం ద్వారా క్యాన్సర్ బాధితులకు జన్యు చికిత్స అందిస్తారు. కాస్9 అనే ఎంజైమ్‌ను ఉపయోగించి ఈ విధానం ద్వారా జీన్ ఎడిటింగ్ చేసి క్యాన్సర్‌కు చికిత్స చేస్తారు. అయితే, ఇది శరీరంలో ఎప్పుడూ ఒకే చోట ఉండదు. దీని అవసరం తీరిన తర్వాత కూడా శరీరంలోని జన్యువులను ఎడిటింగ్ చేస్తూ ఉంటుంది. దీంతో రోగ నిరోధక శక్తికి నష్టం వాటిల్లుతుంది. ఈ సవాల్‌కు పరిష్కారంగా శాస్త్రవేత్తలు కొత్త సీఆర్‌ఐఎస్‌పీఆర్ విధానాన్ని తయారుచేశారు. సిరల ద్వారా దీనిని రోగి శరీరంలోకి పంపిస్తారు. వేడి ద్వారా యాక్టివేట్ అయ్యేలా దీనిని రూపొందించారు. అల్ట్రాసౌండ్ ద్వారా వేడిని కలిగించి ఈ సీఆర్‌ఐఎస్‌పీఆర్‌ను యాక్టివేట్ చేసి జీన్ ఎడిటింగ్ చేస్తారు. కొన్ని రోజుల తర్వాత ఇది దానికదే పని చేయడం ఆగిపోతుంది. తద్వారా రోగ నిరోధక శక్తిపై ప్రతికూల ప్రభావం ఉండదు. కావాల్సినప్పుడు అల్ట్రాసౌండ్ ద్వారా మళ్లీ సీఆర్‌ఐఎస్‌పీఆర్‌ను యాక్టివేట్ చేయొచ్చు. దీని ద్వారా శరీరంలో ఎక్కడ అవసరం అయితే అక్కడ చికిత్స అందించవచ్చని శాస్త్రవేత్తలు చెప్తున్నారు.

# ఐటీలో విప్లవాత్మక మార్పులు

**మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**



**అమరావతి, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** గూగుల్ ఒప్పందం రాష్ట్రానికి శుభ పరిణామం, ఐటీలో విప్లవాత్మక అభివృద్ధి నాంది అని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. ఐటీ మంత్రి నారా లోకేష్ చేసిన కృషితో గూగుల్ కంపెనీ విశాఖపట్నానికి వస్తోందని తెలిపారు. ఏఐ రంగంలో ఏపీ తొలి అడుగు వేయబోతుందని అన్నారు. అంతర్జాతీయ స్థాయి అవకాశాల కోసం యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వనుందని తెలిపారు. విద్యార్థులు, డెవలపర్లకు ఏఐ ఆధారిత నైపుణ్యాల కోసం 10వేలమందికి గూగుల్ ఎసెన్సిషియల్ పేరుతో నైపుణ్య శిక్షణ కోర్సు అందిస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. కాగా.. ఆంధ్రప్రదేశ్‌తో కీలక భాగస్వామిగా ఉంటామని ప్రఖ్యాత ఐటీ దిగ్గజం గూగుల్ ప్రకటించింది. విశాఖపట్నంలో గూగుల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు రాష్ట్రంలో కృత్రిమ మేధ (ఏఐ) సేవలు అందించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌తో గూగుల్ గ్లోబల్ నెట్‌వర్క్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ (జీజీఏఐ) వైస్ ప్రెసిడెంట్ వికాశ్ కోలే బృందం సమావేశమైంది. చంద్రబాబు, లోకేశ్ సమక్షంలో ఒప్పందాలపై సంతకాలు చేశారు. పెట్టుబడులు ఏ స్థాయిలో పెట్టాలనుకుంటున్నారు, విశాఖ సహా రాష్ట్రంలోని ఇతర ప్రదేశాల్లో ఎక్కడెక్కడ తమ కేంద్రాలను ఏర్పాటు చేయాలనుకుంటున్నారో వికాస్ వెల్లడించారు. ఈ నెల ఐదో తేదీన రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ చేసుకున్న ఒప్పందం, ఆ తర్వాత విశాఖలో వికాస్ పర్యటన గురించి చర్చ జరిగింది. అమెరికా పర్యటనలో గూగుల్‌ను మంత్రి లోకేశ్ సందర్శించడం, రాష్ట్రానికి ఏఐ సేవలు అందించాలంటూ ఆహ్వానించడం వంటి అంశాలూ ప్రస్తావనకు వచ్చాయి. రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరిస్తామని, త్వరలో వివరాలు వెల్లడిస్తామని వికాస్ వెల్లడించారు. మంత్రి లోకేశ్, సీఎస్ నీరబ్‌కుమార్ ప్రసాద్, ఐటీ, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్‌తో జరిపిన సంప్రదింపుల తర్వాత రాష్ట్రంతో వ్యూహాత్మకంగా కలసి ముందుకు వెళ్లాలన్న నిర్ణయానికి వచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో గూగుల్ కార్యకలాపాలను చేపట్టడం, అందునా విశాఖలో కేంద్రాన్ని ఏర్పాటు చేయడంపై లోకేశ్ సంతోషం వ్యక్తం చేశారు. రిలయన్స్, నిప్పాన్ స్టీల్స్, భారత్ ఫోర్బ్స్, టాటా గ్రూప్ వంటి సంస్థలు రాష్ట్రానికి రావడంపై చర్చ సాగింది.

# భూ పందేరం



అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు పెద్ద ఎత్తున భూ పందేరం చేయడానికి తెలుగుదేశం నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సిద్ధమౌతోంది. తాజాగా విడుదల చేసిన టూరిజం పాలసీ ఇందుకొక నిదర్శనం. పర్యాటక, ఆతిథ్య రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి రాష్ట్ర వ్యాప్తంగా భారీ రాయితీలతో పాటు, భూములు కేటాయించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని విధాన పత్రం పేర్కొంది. అంతేకాదు, ఎటువంటి వివాదాలు లేని (ఎన్‌కంబరెన్స్ ఫ్రీ) భూ బ్యాంకులను టూరిస్టు ప్రాజెక్టుల కోసం గుర్తించి, ప్రత్యేక కేటాయింపులు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించింది. 200 నుండి 500 కోట్ల రూపాయలు, అంతకుపైన పెట్టుబడులతో వచ్చే మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టులకు 'టైలర్ మేడ్'గా ఈ రాయితీలు అందించనుంది. ఇక్కడ ముఖ్యమైన విషయమేమిటంటే, వివిధ రకాల పారిశ్రామిక అవసరాల పేరిట ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది ఎకరాల భూమిని సేకరించి ఉన్నారు. సమైక్య రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఏర్పడిన రెండు ప్రభుత్వాల్లోనూ ఈ సేకరణ ప్రక్రియ సాగింది. నయానో, భయానో ప్రజల నుంచి భూములను లాగేసుకుని పరిశ్రమల పేరుతో అస్మదీయ సంస్థలకు పందేరం చేశారు. ఇప్పటికీ ఆ భూముల్లో ఒక్క పరిశ్రమ కూడా ఏర్పాటు కాలేదు. నిరుద్యోగులకు ఉద్యోగాలూ రాలేదు. ఆ భూముల్లో కొంత భాగం రియల్ ఎస్టేట్‌కు వాడుకున్నారు. ఇప్పుడు పర్యాటక రంగం కోసం కాబట్టి ఎంపిక చేసిన ప్రత్యేక ప్రదేశాల్లోనే భూ సేకరణ చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించిన విధివిధానాలను నామమాత్రంగా కూడా ప్రకటించక పోవడం గమనార్హం. విభజన తరువాత రాష్ట్రంలో మొట్టమొదట ఏర్పడిన తెలుగుదేశం ప్రభుత్వం పారిశ్రామికాభివృద్ధి పేరుతో 2015 అక్టోబర్ నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 7.82 లక్షల ఎకరాలను సేకరించింది. వీటిలో అప్పటికప్పుడు కేటాయించేందుకు వీలుగా 2.73 లక్షల ఎకరాలు ఉన్నాయని కూడా తెలిపింది. ఇలా తక్షణ కేటాయింపు కోసం కొన్ని చట్టాల్లో సవరణలు కూడా తీసుకొచ్చింది. ఇవిగాక, మైక్రో, స్మాల్ అండ్ మీడియం ఎంటర్ ప్రైజెస్ (ఎంఎస్ఎంఇ) పార్కుల పేరిట ప్రతి నియోజకవర్గానికి కనీసం 7,500 ఎకరాలు సేకరించడాన్ని అప్పట్లో లక్ష్యంగా పెట్టుకున్నారు. దీనిని చాలా వరకు పూర్తి చేశారు కూడా! రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున సాగిన ఈ భూ లావాదేవీలు, కేటాయింపుల వ్యవహారంలో భారీ కుంభకోణం చోటుచేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. 2019 ఎన్నికల్లో గెలిచిన తరువాత ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం కూడా చేయకముందే ఈ వ్యవహారంపై పూర్తి స్థాయి వివరాలను ఇవ్వాలని ఆదేశించిన జగన్మోహన్‌రెడ్డి ఆ తరువాత ఆ విషయాన్ని పట్టించుకోలేదు. మరోవైపు వైసిపి ప్రభుత్వ హయాంలోనూ భూ దందా యథేచ్ఛగా కొనసాగింది. తాజా ఎన్నికల్లో గెలుపొందిన తరువాత ముఖ్యమంత్రి హెూదాలో చంద్రబాబు నాయుడు గనులు, అటవీశాఖపై విడుదల చేసిన శ్వేతపత్రంలో వైసిపి ప్రభుత్వంలో లక్షల ఎకరాల్లో భూ అక్రమాలు జరిగాయని పేర్కొన్నారు. ఆ భూములను వెనక్కి తీసుకుని పేదలకు పంచాలని, మొత్తం వ్యవహారంపై న్యాయ విచారణ జరిపించాలన్న డిమాండ్‌ను మాత్రం ఆయన ఇప్పటివరకు పట్టించుకోలేదు. రెండు ప్రభుత్వాలు రకరకాల పేర్లతో లక్షల ఎకరాల భూములను రైతుల నుండి లాక్కొని కార్పొరేట్లకు, ఆశ్రిత పెట్టుబడిదారులకు పందేరం చేస్తున్నాయి. అయితే ఎక్కడా 2013 భూసేకరణ చట్టం ప్రకారం గ్రామ సభలు నిర్వహించడం, రైతుల ఆమోదం తీసుకోవడం, న్యాయమైన పరిహారం ఇవ్వడం వంటివి జరిగిన దాఖలాలు లేవు. తాతలు, తండ్రుల కాలం నుండి సాగు చేస్తున్న ప్రభుత్వ, ఫారెస్టు, బంజరు భూములకు హక్కు పత్రాలు లేవనే సాకుతో పరిహారం నిరాకరిస్తున్నారు. పట్టా భూములకు నామమాత్రపు పరిహారం చెల్లించి చేతులు దులిపేసుకుంటున్నారు. గిరిజనుల భూములు సేకరిస్తే భూమికి భూమి ఇవ్వాలని, పునరావాసం కల్పించాలని చట్టం ఉన్నా దానిని బేఖాతరు చేస్తున్నారు. అదే సమయంలో నివాస స్థలాల కోసం నిరుపేదలు ఏళ్ల తరబడి అధికారుల చుట్టూ తిరుగుతున్నా జానెడు స్థలం కూడా ఇవ్వడం లేదు. సామాన్యులను విస్మరించి, కార్పొరేట్ ప్రయోజనాలకే పట్టం కట్టే ఈ తరహా విధానాలను ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. లేని పక్షంలో ప్రజాగ్రహానికి గురికాక తప్పదు.



**మెదక్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** జిల్లాలోని ప్రభుత్వ వైద్యులు , వైద్య సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. కలెక్టర్ గురువారం ఉదయం పాపన్నపేట మండలం పొడచంపల్లి పి.హెచ్.సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా దవాఖానలో సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్, రోగుల ఓపి రిజిస్టర్, మందుల స్టాక్ రిజిస్టర్ పరిశీలించారు. కేవలం దవాఖాన లో వైద్యులు, సిబ్బంది ఎందరు ఉన్నారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ వైద్యులు , వైద్య సిబ్బంది ప్రతి రోజు సమయపాలన పాటిస్తూ సకలం లో ఆసుపత్రులకు హాజరై రోగులకు వైద్య సేవలు అందించాలని ఆదేశించారు.గైర్హాజరైన ఉద్యోగులపై సంబంధిత జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఫోన్ ద్వారా ఆరా తీశారు. నివేదికల సమర్పించాలని సూచించారు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలకు వైద్య సిబ్బంది అవగాహన కల్పించాలని,ఆసుపత్రులలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. అనంతరం ఆసుపత్రి ఆవరణలోని పరిసరాలు పరిశీలించారు. కలెక్టర్ వెంట సంబంధిత అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# శరవేగంగా ఇందిరమ్మ ఇండ్ల సర్వే..

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**మెదక్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** పాపన్నపేట మండలం యూసు పేటలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే సర్వేయర్లు యాప్ ద్వారా సర్వే నిర్వహిస్తున్న తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే పారదర్శకంగా నిర్వహించాలని యాప్ లో ఏమైనా సమస్యలు ఏర్పడినట్లైతే సంబంధిత ఈ డిస్టిక్ మేనేజర్ ను సంప్రదించి సమస్యలను నివృత్తి చేసుకొని ఇందిరమ్మ కమిటీలకు సమాచారం అందించి సర్వే నిర్వహించాలన్నారు. జిల్లాలో సొంతింటి కల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్న నిరుపేదల్లో ఆశలు చిగురిస్తున్నాయన్నారు. సర్వే నిర్వహణకు వచ్చిన సర్వేయర్లకు ప్రజలు సంబంధిత పత్రాలు అందించి సహకరించాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం సర్వే శరవేగంగా సాగుతుందని. క్షేత్రస్థాయిలో అసలైన లబ్ధిదారులను గుర్తిస్తున్నామన్నారు. జిల్లాలో ఇళ్ల లబ్దిదారుల ఎంపిక కోసం చేపట్టిన సర్వే జోరుగా కొనసాగుతోంది. అని వివరించారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట తాసిల్దార్ సతీష్, ఆర్ఐ నాగరాజు, ఎంపీఓ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

# జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలి



**మెదక్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** జాతీయ న్యాయ సేవా అధికార తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవల అధికార సంస్థ ఆదేశాల మేరకు ఛైర్పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, లక్ష్మీ శారద ఈ నేల 14న పెండింగ్ కేసుల పరిష్కారం కోసం జాతీయ లోక్ అదాలత్‌ను నిర్వహిస్తోంది.. ఈ జాతీయ లోక్ అదాలత్, మెదక్ జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించబడుతుందని, ఈట్టి లోక్ అదాలత్ లో సివిల్, క్రిమినల్ కేసులు, భార్యభర్తల కేసులు, కుటుంబ తగాదాలు, మోటార్ వెహికల్ ఆక్సిడెంట్ కేసులు, బ్యాంకు, ఫైనాన్స్,చిట్ఫండ్ కేసులు ఇతర కెసులలో ప్రజలు మరియు కక్షి దారులు తమ పెండింగ్ లో ఉన్న రాజీ చేసుకునే అవకాశం ఉన్న కేసులలో రాజీ కుదుర్చుకుని కేసులను సత్వరంగా రాజీ కుదుర్చుకోవాలని తెలిపారు. జాతీయ లోక్ అదాలత్‌లో తమ కేసులను సామరస్యపూర్వకంగా లోక్ అదాలత్ లో ఎక్కువ మొత్తంలో కేసులను రాజీ కుదుర్చుకోవాలని పత్రిక ప్రకటనలో తెలిపారు.



**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** ప్రముఖ మేల్ శాంతి అవుటపల్లి రవి స్వామిని అయ్యప్ప మాలధారణ స్వాములు ఘనంగా సన్మానించారు. కేరళ సాంప్రదాయ పద్ధతిలో తాంత్రిక పూజలు నిర్వహించడంలో ఆయన ప్రసిద్ధిగాంచారు.రంగు ముత్యం రాజు గురు స్వామి నివాసం లో జరిగిన పూజ కార్యక్రమం లో పలువురు గురు స్వాములు, అయ్యప్ప దీక్ష స్వాములు ఘనంగా సన్మనించారు. ఈ సాసందర్భంగా అయన మాట్లాడుతూ అయ్యప్ప మాలధారణ తీసుకున్న స్వాములు దీక్ష నియమాలు పాటిస్తూ హైందవ దర్మం కాపాడేందుకు కృషి చేయాలన్నారు. దీక్ష తీసుకున్న ప్రతి స్వామిలో మార్పు రావాలని అప్పుడే అ దీక్ష కు సర్దకత చేకూరుతుందని చెప్పారు. ఈ కార్యక్రమం లో సీనియర్ గురు స్వాములు వంకాయలపాటి శంకర్ స్వామి, భూపతి శ్రీనివాస్వామి, లక్ష్మణ్ స్వామి, జి శ్రీను స్వామి, ముంతా శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్, రమేష్, లక్ష్మణ్, మాలి లింగారెడ్డి, తుడి మధు, వెన్నె మధుకర్ రెడ్డి, అఖిల్, నాగయ్య, అశోక్, రవి చౌదరి రెడ్డి,జీవన్, రంగు స్వాతి, సాయి ప్రీతి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కప్పు 2024 క్రీడా పోటీలు ముగింపు.

## -గెలుపొందిన వారికి బహుమతుల ప్రధానోత్సవం




**వెల్దుర్తి/మాసాయిపేట్, యదార్థవాది, డిసెంబర్ 12:** తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనంతో తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఏడాది పరిపాలన సుపరిచితంగా పరిపాలించిందని ఉద్దేశంతోనే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలు సురక్షిత ఆరోగ్యవంతంగా ఉండాలని ఉద్దేశంతోనే మండల కేంద్రాలలో సీఎం కప్ 2024 కార్యక్రమం ద్వారా క్రీడా పోటీలను నిర్వహించాలని అనే ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గత మంగళవారం నుండి గురువారం వరకు నిర్వహించినటువంటి క్రీడా పోటీలలో గెలుపొందిన జట్లకు గురువారం బహుమతులను ప్రదానోత్సవం చేసిన ప్రజా నాయకులు అధికారులు కబడి ప్రథమ స్థానంలో వెల్దుర్తి గ్రామం రెండవ స్థానంలో కుక్నూర్ గ్రామం కైవసం చేసుకున్నాయి వాలీబాల్ మొదటి స్థానం మానేపల్లి రెండవ స్థానం కుకునూరు గ్రామాలు గెలుచుకున్నాయి కోకో క్రీడలో మొదటి స్థానం వెల్దుర్తి రెండవ స్థానం కుక్కునూరు కైవసం చేసుకున్నాయి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న గారి నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ అంగడిపేట సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ నాలా చెరువు కిష్టగౌడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య పాఠశాల సిబ్బంది ఎంపీడీవో ఉమాదేవి లు బహుమతులను అందజేశారు.

# సీఎం కప్పు 2024 వాలీబాల్ కోకో

## క్రీడా పోటీలలో ప్రతిభను కనబరిచిన రామంతాపూర్ తాండ క్రీడాకారులు



**వెల్దుర్తి/మాసాయిపేట, యదార్థవాది, డిసెంబర్ 12:** రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంత క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసే ఉద్దేశంతో నిర్వహించిన సీఎం కప్ 2024 లొ భాగంగా మసాయిపేట్ మండల కేంద్రం లొ మంగళవారం నుండి గురువారం వరకు మండల స్థాయి క్రీడా కార్యక్రమాలు నిర్వహించిన పోటీలలొ మారుమూల గ్రామమైన రామంతాపూర్ తాండ యువకులులివాలీ బాల్ మఖో ఖో క్రీడలలో అపూర్వ ఆట తీరుతో మెరుపు మెడిసినట్లుగా అపూర్వ ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో గెలిచి జిల్లా స్థాయి పోటీలకు ఎన్నికైనారు. ముఖ్యంగా వాలీబాల్ ఆటలో వారి ఆట తీరుతో అందరిని మంత్రముగ్ధల్ని చేశారు. నిర్వాహకులు, అతిధులు,ఆధికారులు, గ్రామస్తులు వీరి ఆట తీరును మెచ్చుకున్నారు. మండల స్థాయి పోటీలలో రామంతాపూర్ తాండ పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, కోచ్ బానోత్ నవీన్, ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి, మాజీ సర్పంచ్ గోపి పకీర గ్రామస్తులు వెన్నంటే ఉండి ప్రోత్సహించారు. వికాస్,నాగేందర్,రాట్ల నితిన్, చవాన్ శ్రీనివాస్, రాట్ల నవీన్, చవాన్ శ్రీకాంత్, చవాన్ నితిన్, తరుణ్, హరిజగన్,మధు తదితరులు పాల్గొన్నారు




**నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, ప్రతినిధి, డిసెంబర్ 12:** నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలంలోని గంగారం తాండాలో శ్రీ జగదాంబ దేవి, శ్రీ సేవాలాల్ మహారాజ్, శ్రీ రామారావు మహారాజ్ విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు స్వస్తి శ్రీ క్రొది నామ సంవత్సరం మార్గశిర శు" త్రయోదశి తేది:13-12-2024 ప్రారంభమై శు" పౌర్ణమి తేది: 15-12-2024 ఆదివారం వరకు కొనసాగుతాయని ఆలయ కమిటీ వారు తెలిపారు. ఈ అద్వితీయ మహోన్నత కార్యక్రమాన్ని అధిక మొత్తంలో భక్తులు హాజరై విజయవంతం చేయవలసిందిగా గంగారం తాండ ఎంప్లాయిస్ అసోసియేషన్ తరుపున కోరారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**చేర్యాల, యదార్థవాది డిసెంబర్ 12:** విద్యార్థులకు అభినందనలు తెలిపిన

## మండల విద్యాధికారి




మండల విద్యాధకారి, ఉపాధ్యాయులు.. మద్దూరు మండలంలో నిర్వహించిన సీఎం కప్పు క్రీడా పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రేబర్తి విద్యార్థిని విద్యార్థులు వివిధ క్రీడలలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులను మద్దూరు మండల విద్యాధికారి వరదరాజు, ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయుడు చంద్ర భాను అభినందించారు. ఈ సందర్భంగా విద్యాధికారి మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడల్లో రాణించాలని ఇందుకు విద్యాలయాలలోని క్రీడలకు బీజం పడుతుందని తెలిపారు. అనంతరం మండలంలో నిర్వహించిన క్రీడలలో పురుషుల విభాగంలో వాలీబాల్ ప్రథమ స్థానాన్ని గెలుపొందారు అదేవిధంగా కోకోలా ద్వితీయ స్థానం మహిళా విభాగం కోకోలో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారని తెలిపారు. అట్టి విద్యార్థులను జిల్లాలో జరిగే సీఎం కప్పు పోటీల్లో పాల్గొని విజయం సాధించాలని భవిష్యత్తులో బాగుగా చదువుకుంటూ మంచి క్రీడాకారులుగా రూపుదిద్దుకోవాలని ఆశీర్వదించారు ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు శిరీష సంపత్ చంద్రారెడ్డి రవి మల్లేశం శ్రీనివాస్ రెడ్డి నరసింహులు ప్రశాంత్ కవిత మొదలగు వారు పాల్గొన్నారు విద్యార్థులు కార్తీక్ దుర్గాప్రసాద్ సాత్విక్ రోహిత్ రెడ్డి మల్లికార్జున్ నందకిషోర్ రమేష్ రుచిత నిహారిక భార్గవి మంగ జోష్ణ మొదలగు వారిని అందరూ అభినందించారు

# యువత స్వయం కృషి తో ఎదగాలి




**సూర్యాపేట, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** యువత స్వయం కృషి తో ఎదగాలని, వ్యాపారంగంలో రాణించాలని సూర్యాపేట డిఎస్పి రవి అన్నారు. గురువారం విద్యానగర్ బ్లూసి చౌరస్తా లో సుబ్బమ్మ పికిల్స్ సంప్రదాయ పచ్చళ్లు, పొడులు స్వచ్ఛమైన నెయ్యి విక్రయాల షోరూం ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నల్గొండ కు చెందిన యువకులు సింగపంగ శ్రవణ్, వంటెపాక రవి వర్మలు నల్గొండ పట్టణంలో పికిల్స్ వ్యాపారం ప్రారంభించి, తమ మూడవ బ్రాంచ్ ను సూర్యాపేట లో ఏర్పాటు చేయడం పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుకాణ యజమానులు సింగపంగ శ్రవణ్, వంటెపాక రవి వర్మలు మాట్లాడుతూ తాము 2021 లో నల్గొండ లో సుబ్బమ్మ పికిల్స్, కారంపొడుల మొదటి బ్రాంచ్ ప్రారంభించి, రెండవ బ్రాంచ్ కూడ నల్గొండ లో మరియు తమ మూడవ బ్రాంచ్ సూర్యాపేట విద్యానగర్ నందు ప్రారంభించినట్లు చెప్పారు. తమ వద్ద నాణ్యమైన, రుచిగల రోటి పచ్చళ్లు, నెయ్యి, కారం పొడులు, కొబ్బరి పొడి, చిట్ల పొడి, కరివేపాకు కారం, అప్పడాలు, లభిస్తాయని తెలిపారు. చికెన్, గోంగూర చికెన్, మటన్ గోంగూర మటన్, చేపలు, రొయ్యల పచ్చళ్లు తమ ప్రత్యేకత అన్నారు. తాము వివిధ రకాల కూరగాయలతో తయారు చేసిన పచ్చళ్లను వినియోగదారులకు అందుబాటు ధరలో విక్రయిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో విహెచ్ పి జిల్లా అధ్యక్షులు కారింగుల ఉపేందర్, పసునూరి దినేష్ బాబు, విజయ కృష్ణ, సందీప్, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

డిపార్టుమెంటల్ అధికారులు, లోకల్, జాయింట్ రూట్ అధికారులు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్ లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ (783) గ్రూప్-2 పోస్టులకు గాను నాలుగు పేపర్ల వారీగా ఈ నెల 15వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 1 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 2 పరీక్ష, అలాగే 16వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 12:30 గంటల వరకు పేపర్ - 3 పరీక్ష, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ - 4 పరీక్ష జరగనుందని తెలిపారు. జిల్లాలో మొత్తం (5,855) మంది అభ్యర్థులు (16) పరీక్ష కేంద్రాల్లో ఈ గ్రూప్-2 పరీక్షకు హాజరుకానున్నట్లు వివరించారు. మెదక్-11, నర్సాపూర్ -03,అలాగే చీఫ్ సూపరింటెండెంట్ లు (16), డిపార్ట్మెంటల్ అధికారులు (16), అబ్జర్వర్ లు (16), ఫ్లయింగ్ స్క్వాడ్ లు (5), బయోమెట్రిక్ అధికారులు (44), ఐడెంటిఫికేషన్ అధికారులు (58), ఐదు రూట్లలో 05 లోకల్, జాయింట్ రూట్ అధికారులను నియమించినట్లు తెలిపారు. వంద శాతం బయోమెట్రిక్ అటెండెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని ఆదేశించారు. పరీక్ష హాల్లో పరీక్ష ప్రారంభానికి ముందే ఓఎంఆర్ షీట్ పై ఇన్విజిలేటర్ లు పరీక్షార్థులకు అవగాహన కల్పించాలన్నారు. ఓఎంఆర్ షీట్ లో అత్యంత జాగ్రత్తగా అభ్యర్థులు వారి వివరాలను కేటాయించిన ఆయా బ్లాకుల్లో తప్పులు లేకుండా నమోదు చేసేలా చూడాలని తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లను అనుమతించరాదన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష కేంద్రాలను సంబంధిత అధికారులు సందర్శించి, మౌలిక వసతులను కల్పించాలని, నిరంతర విద్యుత్ సరఫరా జరగాలని, ఆర్టీసీ బస్సులు సరిపడా అందుబాటులో ఉంచాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద మెడికల్ కిట్, సిబ్బంది అందుబాటులో ఉండాలని, పరీక్ష పేపర్లు, ఓఎంఆర్ షీట్ లను పకడ్బందీగా, తగిన జాగ్రత్త చర్యల నడుమ తప్పనిసరిగా ఎస్కార్ట్ తో ప్రభుత్వ వాహనాల్లో పరీక్ష కేంద్రాలకు తరలించాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా సమయానుకూలంగా వ్యవహరించాలన్నారు. ఇన్విజిలేటర్ లతో సమావేశాలను ఏర్పాటు





చేయాలని, సెంటర్ లలో సీసీ కెమెరాల పని తీరును సరిచూసుకోవాలని, అభ్యర్థుల హాల్ టికెట్, గుర్తింపు పొందిన ప్రభుత్వ ఐడీ కార్డును సరిగా చూడాలని, నిర్దేశించిన రూట్ లలో మాత్రమే ప్రశ్న పత్రాలు, ఓఎంఆర్ పత్రాలను తీసుకొని వెళ్ళాలని, పోలీసు బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని చీఫ్ సూపరింటెండెంట్ లు, ఫ్లయింగ్ స్క్వాడ్ లు, రూట్ అధికారులు, అబ్జర్వర్ లు, ఐడెంటిఫికేషన్ అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్పీ మహేందర్ మాట్లాడుతూ పరీక్ష సమయానికి బీ. ఎన్. ఎస్ -160 (భారతీయ న్యాయ సమితి) సెక్షన్ అమల్లో ఉంటుందని, పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తామన్నారు.

**అభ్యర్థులకు జిల్లా అదనపు కలెక్టర్ కీలక సూచనలు**

అభ్యర్థులు టీజీపీఎస్సీ వెబ్ సైట్ ద్వారా గ్రూప్-2 హాల్ టికెట్ లను డౌన్లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ పరికరాలు, మొబైల్ ఫోన్లకు అనుమతి లేదన్నారు. పరీక్షార్థులు హాల్ టికెట్ ను ఏ4 సైజ్ పేపర్ లో కలర్ ప్రింట్ తీసుకోవాలని సూచించారు. హాల్ టికెట్ పై అభ్యర్థులు తమ తాజా పాస్ పోర్టు ఫోటోను అతికించాలన్నారు. డౌన్లోడ్ చేసిన హాల్ టికెట్ పై ఫోటో సరిగా ముద్రించి లేకుంటే, అభ్యర్థి గెజిటెడ్ అధికారి లేదా చివరగా చదువుకున్న విద్యాసంస్థ ప్రిన్సిపల్ అటెస్ట్ తో మూడు పాస్ పోర్టు ఫోటోలతో పాటు వెబ్ సైట్ లో పొందుపరిచిన ధ్రువీకరణ పత్రాన్ని పూర్తిచేసి ఇన్విజిలేటర్ కు అందించాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని, పరీక్ష ప్రారంభానికి అరగంట ముందే గేట్లు మూసివేస్తామని, పరీక్ష రాసే అభ్యర్థులు చెప్పులు మాత్రమే ధరించాలని, అభరణాలు ధరించరాదని సూచించారు. పరీక్షార్థులు మెహిందీ, తాత్కాలిక టాటూలను వేసుకోరాదని స్పష్టం చేశారు. పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ ను, బ్లూ (లేదా) బ్లాక్ బాల్ పాయింట్ పెన్ తో పాటు గుర్తింపు పొందిన ప్రభుత్వ ఒరిజినల్ ఐడెంటిటీ కార్డును తప్పనిసరిగా తమ వెంట తీసుకెళ్లాలని సూచించారు. పరీక్ష సమయ పాలనకు సూచికగా ప్రతీ అర్థగంటకోసారి బెల్ మోగుతుందని తెలిపారు. అదే విధంగా మాల్ ప్రాక్టీస్ కు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎటువంటి ఆందోళనకు గురికావద్దని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. అంతకుముందు బయోమెట్రిక్ విధానంపై అధికారులు, ఇన్విజిలేటర్ లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే సమీకృత కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన 9908696575 టోల్ ఫ్రీ నంబరులో సంప్రదించి, వారి సందేహాలను నివృత్తి చేసుకోవాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో టీజీపీఎస్సీ రూట్ ఆఫీసర్, స్పెషల్ అబ్జర్వర్ శ్రీధర్ , డిపిఓ యాదయ్య,, ఇంటర్మీడియట్ ఆఫీసర్ మాధవి, మెప్మా పీడీ ఇందిరా, డిడి ట్రైబల్ వెల్ఫేర్ నీలిమ,పోలీసు శాఖ అధికారులు, ఇతర సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** తెలంగాణలోని మహిళలకు మరో గుడ్ న్యూస్ చెప్పింది రేవంత్ రెడ్డి సర్కార్. మహి ళలకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు రేవంత్ సర్కార్ అడుగులువేస్తోంది. దీనిలో భాగంగానే ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తుంది. మహిళలు తమ కాళ్లమీద తాము నిలబడేం దుకు ఎంతైన ఖర్చు చేస్తామని ప్రభుత్వ పెద్దలు చెబుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మహిళల కోసం మరో సరికొత్త స్కీమును ప్రారంభించేందుకు రెడీ అయ్యారు. కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ వాహనాల నూతన పాలసీని తీసుకువచ్చిన రాష్ట్రప్రభుత్వం..మరో అంశంపై ఫోకస్ పెట్టింది. ఓ వైపు కాలుష్యాన్ని నియంత్రించే ఈవీల వాడకాన్ని ప్రోత్సహిస్తూ నే.. మహిళల ఆర్థిక స్వావ లంబనకు సహక రించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం భావి స్తోంది. ఇందులో భాగంగానే ఎలక్ట్రిక్ ఆటోలను కొను గోలు చేసి డ్రైవింగ్ చేసే మహిళలకు ఆర్థిక సహకా రాన్ని అందించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలుస్తోంది. ఈ మేరకు స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మహిళల కోసం కొత్త స్కీము రూపకల్పనపై మరింత ఫోకస్ పెట్టింది. ఈ మేరకు మహిళలకు ఆటో డ్రైవింగ్ నేర్పించే ఓ సంస్థ ఆశాఖ ఉన్నతాధికారులను ఈమధ్యే కలిసింది. కాగా ఆటోల కొనుగోలుకు అయ్యే ఖర్చులో సగం ప్రభుత్వమే భరించనుంది. ఈ మేరకు సర్కార్ పరిశీలి స్తున్నట్లు అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ విషయం సీఎం రేవంత్ దగ్గరకు వెళ్లగా సానుకూ లంగా స్పందించారని సమాచారం. సాధార ణంగానే ఆటో డ్రైవింగ్ కొంత కష్టంగానే ఉంటుంది. అందుకే ఈ రంగంలో మహిళా డ్రైవర్లు అరుదు. అయితే ప్రపంచవ్యాప్తంగా కొంతకాలంగా ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తి పెరుగుతోంది. మన తెలంగాణ రాష్ట్రంలో జహీరబాద్ లో ఎలక్ట్రిక్ ఆటోల ప్లాంట్ ను ఏర్పాటు చేశారు. డీజిల్, సీఎన్జీతో నడిచే ఆటోలతో పోల్చితే ఎలక్ట్రిక్ ఆటోలను నడపడం చాలా తేలిక అని అంటున్నారు నిపుణులు. దీంతో ఆ కంపెనీ ఇప్పటికే కొంతమంది మహిళలకు కూకట్ పల్లిలో డ్రైవింగ్ నేర్పిస్తోంది. త్వరలోనే సీఎం రేవంత్ రెడ్డి నిర్ణయం మేరకు ఈ పథకం ప్రారంభించేందుకు స్త్రీ, సంక్షేమ శాఖ అధికారులు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం.

# జర్నలిస్ట్ రంజిత్ ను పరామర్శించిన.. విరాహత్ అలీ



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** సినీ నటుడు మోహన్ బాబు చేసిన దాడిలో తలకు బలమైన గాయం తగిలి, సోమాజిగూడలోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న టీ.వి 9 జర్నలిస్ట్ రంజిత్ ను గురువారం తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) రాష్ట్ర అధ్యక్షులు కె.విరాహత్ అలీ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన రంజిత్ ను పలకరించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. రంజిత్ తలపై మోహన్ బాబు లోగో బాదడంతో తగిలిన బలమైన గాయం చూసి విరాహత్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనను తమ సంఘం తీవ్రంగా పరిగణిస్తుందని, నిందితుడికి చట్టపరంగా శిక్ష పడేంతవరకు ఆందోళన కొనసాగిస్తామని భరోసా ఇస్తూ, రంజిత్ కు ఆయన ధైర్యాన్ని అందించారు. విరాహత్ తో పాటు టీయుడబ్ల్యూజే ఉప ప్రధాన కార్యదర్శి కలుకూరి రాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ. రాజేష్, హెచ్.యూ.జే అధ్యక్షులు శిగా శంకర్ గౌడ్ లు రంజిత్ ను పరామర్శించారు.

**బాధిత జర్నలిస్టుకు మనోధైర్యాన్ని అందించిన టీ. వి9 ప్రతినిధి బృందం**

మోహన్ బాబు దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న జర్నలిస్ట్ రంజిత్ ను టీ.వి9 మేనేజింగ్ ఎడిటర్ రజినీకాంత్, ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ మురళి కృష్ణ, అవుట్ పుట్ ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ డియస్ లు పరామర్శించి, ఆందోళన చెందవద్దని తాము అన్ని విధాలా అండగా ఉంటామని మనో ధైర్యాన్ని అందించారు. పరామర్శించిన వారిలో క్రైం బ్యూరో చీఫ్ విజయ్ సాతా, కో-ఆర్డినేటర్ ధర్మారెడ్డి, క్రైం రిపోర్టర్ ప్రణీత తదితరులు ఉన్నారు.

# తృప్తిలో తప్పిన ప్రమాదం.!



**షాద్ నగర్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** బ్రేకులు ఫెయిల్ అయి విద్యార్థుల ఆటోకు ప్రమాదం.. వాహనదారులు స్పందించడంతో తప్పిన ప్రమాదం జరిగింది..రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ బైపాస్ రోడ్డులో ఓ ప్రైవేట్ స్కూల్ నుండి విద్యార్థులను ఇంటికి తీసుకెళ్తున్న క్రమంలో బ్రేకులు ఫెయిల్ అయి, రోడ్డు కిందకు వెళ్లి రెండు స్తంభాల మధ్య ఇరుక్కున్న ఆటో.. పెద్దగా అరవడంతో గమనించి వాహనంలో ఇరుక్కుపోయిన విద్యార్థులను రక్షించిన వాహనదారులు.. ప్రమాదంలో విద్యార్థులు ఎవరికి ఏమి కాకపోవడంతో ఊపిరిపీల్చుకున్న తల్లిదండ్రులు..

# పశువులకు గర్భ కోశ నివారణ క్యాంపు



**వెల్దుర్తి/మాసాయిపేట, యదార్థవాది డిసెంబర్ 12:** ఉచిత ఫెర్టిలిటీ క్యాంపు నిర్వహణ మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం మన్నేపల్లి గ్రామంలో ఉచితంగా పశువులకు గర్భకోశ నివారణకు సంబంధించి ( ఫెర్టిలిటీ ) క్యాంపు ని మండల పాశువైద్యాధికారి రేఖ రసజ్ఞ ప్రారంభించారు. ఈ కార్యక్రమమును ఉద్దేశించి మండల పశువైద్య అధికారిని రేఖారాసజ్ఞ మాట్లాడుతూ గోజాతి గీత జాతి పశువులలో గర్భకోశ వ్యాధులకు సంబంధించి వైద్యం అందించడం జరిగిందని. పశువులకు చూడి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగిందని.ఈ వ్యాధులు రావడం వలన చూలు నిలబడక, ఎదకు రాకపోవడం, తిరిగి పొర్లడం, వంటి సమస్యల గురించి రైతు సోదరులకు వివరించి అవగాహన కల్పించడం జరిగిందని తెలియజేశారు. రైతులకు ఉన్నటువంటి పశు వులకు ఎటువంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తమ సిబ్బంది దృష్టికి తీసుకువస్తే సకాలంలో మీ వద్దకు వచ్చి మా సిబ్బంది పశువులకు వైద్యం చేయడం జరుగుతుందని మీకు మేము మా పశు వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటామని ఆమె తెలియజేశారు మండల వ్యాప్తంగా మొత్తం ఈ ఫెర్టిలిటీ క్యాంపులో 120 పశువులు కు వైద్యం అందించడం జరిగిందని. ఆమె తెలియజేశారు ఈ కార్యక్రమంలో వి ఎల్ వో ఫజల్, గోపాల్ మిత్ర సూపర్వైజర్ సత్యనారాయణ, గోపాల మిత్రులు నవీన్, రమేష్,భాస్కర్, పశు వైద్య సిబ్బంది వెంకట్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగుల సర్వీసు కేసుల విముక్తి.!



**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ ఉద్యోగుల సర్వీసు కేసుల పరిష్కారానికి త్రిసభ్య కమిటీ ఏర్పాటు చేసినట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడించారు. గురువారం ఆయన కార్మికుల, ఉద్యోగుల ప్రిన్సిపల్ సెక్రటరీ సంజయ్ కుమార్ చైర్మన్ గా, ఆర్టీసీ ఎండీ సజ్జనార్, ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య సభ్యులుగా ఈ త్రిసభ్య కమిటీ పనిచేయనుందని, రాష్ట్ర రోడ్డు రవాణా కార్పొరేషన్ లో విధుల్లో ఉన్న ఉద్యోగుల్లో గతంలో సర్వీస్ రిమూవల్ కేసులు నమోదైన వాటిపై ఈ కమిటీ పరిశీలించనుందని, ఇప్పటికే ప్రజావాణి లో ఆర్టీసీ కి సంబందించిన సర్వీస్ రిమువల్, తదితర కేసుల విషయమై ఫిర్యాదులను ఈ త్రిసభ్య కమిటీ పిలిచి రివ్యూ చేయనుందని, ఈ త్రిసభ్య కమిటీ కేసులో ఉన్న మెరిట్స్ ను బట్టి ఆర్టీసీ యాజమాన్యానికి రికమెండ్ చేయనుందని మంత్రి పొన్నం తెలిపారు.

# రాజ్యసభకు చిరంజీవి..!



**న్యూఢిల్లీ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** ప్రస్తుతం 4 రాజ్యసభ స్థానాలు రాష్ట్రపతి కోటాలో ఖాళీగా ఉన్నాయి.. జూలై 14న ఖాళీ అయిన ఈ స్థానాలను జనవరి 14లోపు పూరించాలి.. అయితే ఇందులో ఒక స్థానానికి మెగాస్టార్ చిరంజీవి పేరు కేంద్ర ప్రభుత్వ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ప్రముఖ నటుడు చిరంజీవి మరో మారు పెద్దల సభ కు వెళుతున్నట్లు సమాచారం..ఉమ్మడి రాష్ట్రంలో ప్రజారాజ్యం పార్టీ పెట్టి 2004 ఎన్నికలలో పోటీ చేసి.. అతికొద్ది కాలంలోనే పార్టీని కాంగ్రెస్ పార్టీ లో విలీనం చేసి రాజ్యసభకు వెళ్లి యుపిఏ ప్రభుత్వంలో కేంద్రమంత్రి పదవి అనుభవించారు..

# కబ్జాకు గురవుతున్న పేదల భూములు



**నిజామాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** సిరికొండ మండల కేంద్రంలోనీ గడ్కోలు గ్రామంలో గత 20 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా. సాగు భూమిలో కొందరు కబ్జాదారులు భూములను కబ్జా చేస్తూ నిరుపేదలను బెదిరింపులకు గురి చేస్తున్నారని పోలీసు స్టేషన్ లో పిర్యాదు చేశారు. అనంతరం సిరికొండ ఎమ్మార్వో కి వినతి పత్రాన్ని అందజేశారు. గడ్కోలు గ్రామంలో 102 సర్వే నెంబర్ గల భూమిలో ఒంటిప్ప తండా కు చెందిన కొంతమంది కబ్జాదారులు భూములను కబ్జా చేసి బెదిరింపులకు పాల్పడుతున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.



**కాకినాడ, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** సీనియర్ నేత యనమల రామకృష్ణుడు తెలుగుదేశం పార్టీలో కంఫర్ట్ గా లేరని అర్థమవుతుంది. ఆయన అవసరమైతే పార్టీని వీడేందుకు కూడా సిద్ధమయినట్లే కనిపిస్తుంది. అందుకే యనమల నేరుగా పార్టీని, ప్రభుత్వాన్ని ఇబ్బందుల్లోకి నెడుతూ లేఖ రాశారని తెలుగుదేశం పార్టీ వర్గాలే అభిప్రాయపడుతున్నాయి. యనమల చేసిన పనికి ఆయన సొంత జిల్లాకు చెందిన, టీడీపీ నేత రెడ్డి సుబ్రహ్మణ్యం అభ్యంతరం తెలిపారంటే.. అది ఆయనకంటూ చేయలేదన్నది సుస్పష్టం. పార్టీ అధినేత నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిన తర్వాతనే రెడ్డి సుబ్రహ్మణ్యం యనమలపై విమర్శలకు దిగారని అనుకోవచ్చు. చంద్రబాబు కూడా యనమల చేసిన పనిని సులువుగా తీసుకోవడం లేదు. దీనిపై సీరియస్ గానే ఆలోచించి త్వరలోనే ఒక నిర్ణయానికి వచ్చే అవకాశముందని తెలిసింది. అలాగే యనమల కూడా అవసరమైతే పార్టీకి రాజీనామా చేసేందుకైనా సిద్ధమని సన్నిహితుల వద్ద వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. యనమల రామకృష్ణుడు సీనియర్ నేత. చంద్రబాబు తో పాటు పార్టీ లోగుట్టు అంతా తెలిసిన నాయకుడిగా యనమలకు పేరుంది. పైగా బీసీ సామాజికవర్గం కావడంతో పాటు ఎన్టీఆర ను ముఖ్యమంత్రి పదవి నుంచి దించినప్పుడు కూడా చంద్రబాబుకు యనమల తన పూర్తి సహకారాన్ని అందించారు. అప్పటి నుంచి అంటే 1995 నుంచి మొన్నటి వరకూ యనమల రామకృష్ణుడు ప్రభ పార్టీలో వెలిగిపోయింది. అధికారంలో ఉంటే మంత్రి, లేకుంటే ఏదో ఒక పదవి ఆయనను వరిస్తూనే ఉంటుంది. అలాంటి యనమలను ఈసారి మాత్రం దూరం పెట్టారు. తొలిసారి యనమల లేని చంద్రబాబు కేబినెట్ ను చూడాల్సి వస్తుంది. బహుశ ఆయన ఊహించి ఉండరు. అప్పటి నుంచి కొంత అసహనంగా, అసంతృప్తితో ఉన్న యనమల తనకు కనీసం రాజ్యసభ స్థానమైనా ఇస్తారని భావించారు. అది కూడా సాధ్యం కాకపోవడంతో ఇక చేసిందని యనమల ఆరోపించారు. కేవీ రావు అంటే చంద్రబాబుకు చెందిన కమ్మ సామాజికవర్గమే. అంటే బాబూ సామాజికవర్గాన్నే యనమల నేరుగా ప్రశ్నించి ఫైర్ ఓపెన్ చేశారనే అనుకోవాలి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో కాకినాడ సెజ్ కోసం భూసేకరణ జరిగింది. కాకినాడ పోర్టును కేవీ రావుకు చంద్రబాబు కట్టబెట్టారంటూ విజయసాయిరెడ్డి వ్యాఖ్యానించిన తర్వాత యనమల లేఖ రాయడంతో ఏదో జరుగుతుందని అనిపిస్తుంది. యనమల రామకృష్ణుడి లేఖను అంత సులువుగా తీయలేం. పార్టీ నేతలే కాదు చంద్రబాబు కూడా అంత సులువుగా తీసుకోరు. కానీ చంద్రబాబు ఏ ఆపరేషన్ చేసినా చేతికిమట్టి అంటకుండా చేస్తారన్న పేరుంది. అందుకే యనమల విషయంలో త్వరలోనే కఠిన నిర్ణయం ఉండే అవకాశాలున్నాయని అంటున్నారు. నిజానికి యనమలకు తెలుగుదేశం పార్టీలో మంచి ప్రయారిటీయే ఇచ్చారు. శాసనమండలిలో పార్టీ నేత అవకాశం ఇచ్చారు. అదే సమయంలో మొన్నటి ఎన్నికల్లో తుని అసెంబ్లీ నియోజకవర్గ టిక్కెట్ ను యనమల కుమార్తె దివ్యకు, ఏలూరు ఎంపీ టిక్కెట్ ను యనమల అల్లుడు పుట్టా మహేష్ కుమార్ యాదవ్ కు ఇచ్చారు. యనమల వియ్యంకుడు పుట్టా సుధాకర్ యాదవ్ కు మైదుకూరు ఎమ్మెల్యే టిక్కెట్ ఇచ్చారు. ముగ్గురు మొన్నటి ఎన్నికల్లో విజయంసాధించారు. యనమల ఇప్పటికే ఎమ్మెల్సీగా ఉన్నారు. టీడీపీలో ఏ కుటుంబానికి ఇన్ని టిక్కెట్లు ఇవ్వలేదు. అయినా కూడా యనమల కుటుంబంలో ఎవరికీ మంత్రిపదవి దక్కకపోవడంతో ఆయన ఈ రకమైన వ్యాఖ్యలతో బీసీ కార్డును ఉపయోగిస్తూ ప్రభుత్వాన్ని, చంద్రబాబును ఇరుకున పెట్టేవిధంగా లేఖ రాశారని టీడీపీ వర్గాలు చెబుతున్నాయి. ఈ నేపథ్యంలో రానున్న కాలంలో యనమల రామకృష్ణుడు మరింత ఇబ్బందులు కలగచేస్తారన్న ఆందోళన కూడా తెలుగుదేశం పార్టీలో ఉంది. అయితే దాని నుంచి బయటపడే మార్గాలను కూడా ఇప్పటి నుంచి పార్టీ నాయకత్వం చూస్తున్నట్లు తెలిసింది. మొత్తం మీద టీడీపీలో యనమల లేఖ కలకలం ఇప్పట్లో మాత్రం ఆగేట్లు లేదు.



**సికింద్రాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు. తాజాగా.. యాదాద్రికి సంబంధించి సౌత్ సెంట్రల్ రైల్వే కీలక ప్రకటన చేసింది. యాదాద్రి రైల్వే స్టేషన్ ప్రతిపాదిత డిజైన్ లను విడుదల చేసింది. ఆలయం రూపంలో ప్రతిపాదిత డిజైన్ ఉ ంది.అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా.. యాదాద్రి రైల్వే స్టేషన్‌ను పునర్ అభివృద్ధి చేస్తున్నట్టు.. దక్షిణ మధ్య రైల్వే ప్రకటించింది. రూ.24.5 కోట్లతో..యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి చేయబోతున్నట్టు వివరించింది. దీనికి సంబంధించిన ప్రతిపాదిత డిజైన్‌లపై విడుదల చేసింది. ఆలయం రూపం వచ్చేలా యాదాద్రి స్టేషన్‌ను అభివృద్ధి చేయనున్నారు. ఈ ఫొటోలు వైరల్ అవుతున్నాయి.దేశంలోని రైల్వేస్టేషన్ల సామర్థ్యాన్ని పెంచడం, ప్రయాణికుల అవసరాలకు తగ్గట్లుగా అధునాతన సౌకర్యాలు కల్పించడం కోసం కేంద్ర ప్రభుత్వం 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకాన్ని ప్రారంభించింది. రైల్వే స్టేషన్ల అప్ గ్రేడేషన్ ప్రక్రియలో భాగంగా.. తెలంగాణలో మొత్తం 39 స్టేషన్లను రైల్వేశాఖ గుర్తించింది. వీటిని పూర్తిగా ఆధునీకరించాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా మొదటి విడతలో తెలంగాణ నుంచి 21 స్టేషన్లను అభివృద్ధి చేస్తున్నారు.మొదటి విడతలో 21..: యాదాద్రి (యాదాద్రి భువనగిరి)- రూ.24.5 కోట్లు, హైదరాబాద్ (నాంపల్లి) - రూ.309 కోట్లు, నిజామాబాద్ - రూ.53.3 కోట్లు, కామారెడ్డి - రూ.39.9 కోట్లు, మహబూబ్‌నగర్ - రూ.39.9 కోట్లు, కోట్లు, తాండూర్ (వికారాబాద్)- రూ.24.4 కోట్లు, భద్రాచలం రోడ్ (కొత్తగూడెం)- రూ.24.4 కోట్లు, జహీరాబాద్ (సంగారెడ్డి)- రూ.24.4 కోట్లు, ఆదిలాబాద్ - రూ.17.8 కోట్లు. రైల్వే స్టేషన్ల ఆధునీకరణ కోసం ప్రారంభించిన 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకంలో భాగంగా.. స్టేషన్లను ఆధునీకరించడంతో పాటు స్టేషన్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడం, స్టేషన్లో స్వచ్ఛత ఉండేలా చూడటం, ప్రయాణికుల వెయిటింగ్ హాల్స్ , టాయిలెట్స్, లిఫ్టులు, ఎస్కలేటర్లు, ఉచిత వై-ఫై సదుపాయాన్ని కల్పిస్తారు. స్థానిక ఉత్పత్తులకు సరైన గుర్తింపు కల్పించేందుకు 'వన్ స్టేషన్ వన్ ప్రొడక్ట్' షాపులు, ప్రయాణికులకు అవసరమైన సమాచారం అందించే వ్యవస్థలు, ఎగ్జిక్యూటివ్ లాంజ్‌లు, స్టేషన్ ముందు, వెనక భాగాల్లో మొక్కల పెంపకం, చిన్న గార్డెన్లు వంటివి ఏర్పాటు చేస్తారు.రైల్వే స్టేషన్ లో బిజినెస్ మీటింగ్స్ కోసం ప్రత్యేక ఏర్పాట్లు కూడా చేయనున్నారు. దీంతోపాటు అవసరమైన నిర్మాణాలు చేపట్టడం, నగరానికి ఇరువైపులా ఉన్న ప్రాంతాలను అనుసంధానం చేయడం, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు, సుస్థిర-పర్యావరణ అనుకూల పరిష్కారాలు, పట్టాలకు ఇరువైపులా కాంక్రీట్ బాటలు, రూఫ్ ప్లాజాలు, అవసరమయ్యే ఇతర వసతులను కూడా 'అమృత్ భారత్ స్టేషన్ల' పథకంలో భాగంగా చేపట్టనున్నారు. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ను అంతర్జాతీయ ప్రమాణాలతో వచ్చే 40 ఏళ్ల అవసరాలు తీర్చేవిధం గా అభివృద్ధి చేసేందుకు రూ.715 కోట్లు,చర్లపల్లి టర్మినల్ అభివృద్ధికి రూ.221 కోట్లను కేంద్రప్రభుత్వం కేటాయించిన విషయం తెలిసిందే.

# జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కు రాష్ట్రపతి చేతులపై ఎన్.పి.ఏ అవార్డు

**- 2022-23 సంవత్సరానికి మహిళా ఫ్రెండ్లీ పంచాయతీ లలో ఉత్తమ పంచాయతీ గా ఎంపికైన చిల్లపల్లి గ్రామం**

**- 65 లక్షల నగదు బహుమానం గెల్చుకున్న చిల్లపల్లి**



**పెద్దపల్లి యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** జిల్లాలోని మంథని మండలం చిల్లపల్లి గ్రామానికి వచ్చిన జాతీయ పంచాయతీ అవార్డు ను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షహా బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా స్వీకరించారు. బుధవారం ఢిల్లీలో నిర్వహించిన జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధాన తో కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ తో కలిసి పాల్గొన్నారు. 2022-23 వ సంవత్సరంలో మహిళా ఫ్రెండ్లీ పంచాయతీలలో దేశంలోనే మంథని మండలం చిల్లపల్లి గ్రామపంచాయతీ ఉత్తమ పంచాయతీగా ఎంపిక కావడం జరిగింది. గ్రామంలోని ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ఐసిడిఎస్ లో రిజిస్టర్ చేయడం, గ్రామ సభలలో మహిళలు ఉత్సాహంగా పాల్గొనడం, స్వ శక్తి మహిళా సంఘాలకు రుణాలు అందడం, మాతా శిశు మరణాలు సున్నా కు తగ్గడం, బాలికల విద్య ప్రోత్సాహం వంటి కార్యక్రమాలు అమలు చేసినందుకు చిల్లపల్లి గ్రామం ఉత్తమ గ్రామంగా ఎంపికైయ్యారు. ఉత్తమ మహిళా ఫ్రెండ్లీ గ్రామంగా ఎంపికైన చల్లపల్లి గ్రామానికి 65 లక్షల రూపాయల నగదు బహుమతి వచ్చిందని, ఈ నిధులను గ్రామ అభివృద్ధికి వినియోగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తులో ఇదే రీతిలో మహిళల అభ్యున్నతి కొరకు గ్రామంలో పనులు జరగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి.పి.ఓ. వీర బుచ్చయ్య, జడ్పీ సీఈవో నరేందర్రి, డి.ఆర్.డి.ఓ. రవీందర్, డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్, ఎంపిడిఓ పూర్ణ చందర్ రావు, మండల పంచాయతీ అధికారి శేషా సూరి, డి.పి.ఎం రజాక్, పంచాయతీ కార్యదర్శి రాం కిషోర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీల వారు సహకరించాలి



**కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీల వారు పూర్తిస్థాయిలో సహకరించాలని కమాన్ పూర్ ఎంపీడీవో జి లలిత అన్నారు. గురువారం కమాన్ పూర్ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమాన్ పూర్ మండల లోని 9 గ్రామపంచాయతీల్లో 92 వార్డులుగా విభజించడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో కమాన్ పూర్, ప్రజా క్రాంతి, ఒక్కో గ్రామపంచాయతీలో 14 వార్డులు, రొంపి కుంట, నాగారం, పెంచికలపేట ,గుండారం, గ్రామ పంచాయతీల్లో ఒక్కో గ్రామపంచాయతీలో 10 వార్డులు అలాగే పీరాపల్లి గొల్లపల్లి సిద్ది పల్లె గ్రామపంచాయతీలో ఒక్కో గ్రామపంచాయతీలో 8 వార్డులు మొత్తం 92 వార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని గత ఎన్నికల మాదిరిగానే ఈసారి కూడా 92 వార్డులు మాత్రమే ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈనెల 17న ఆయా గ్రామ పంచాయతీల వద్ద వార్డుల లిస్టు యొక్క ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు వైనాల రాజు బి ఆర్ ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్ భారతీయ జనతా పార్టీ మండల శాఖ అధ్యక్షుడు జంగిపల్లి అజయ్ సీనియర్ నాయకులు మచ్చగిరి రాము బహుజన సమాజ్ పార్టీ నుండి పులిపాక బొంద్యాలు, సీనియర్ అసిస్టెంట్ వంశీ పాల్గొన్నారు.

# మల్టీ డిపార్ట్మెంటల్ సమావేశం



**గోదావరిఖని, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** గోదావరిఖని లోని 5 ఓసి నందు "మల్టి డిపార్ట్ మెంటల్" సమావేశం యస్.ఓ.టు జియం జియం గోపాల్ సింగ్ ఆధ్వర్యంలోమన సంస్థ,మన గని,మన బాధ్యతలను వివరించే మల్టీ డిపార్ట్మెంట్ సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వ్యక్తలు మాట్లాడుతూ మన సంస్థ, మన గని, మన బాధ్యతలను వివరించే ఇట్టి "మల్టి డిపార్ట్ మెంటల్ సమావేశంలో వివిధ అంశాలగురించి కమిటి సభ్యులు తెలియజెస్తూ సంస్థ పురోభివృద్ధికి సాధించవలసిన అంశాల గురించి తెలియజేస్తూ ఉత్పత్తి ఉత్పాదకతా పెంచుకోవడం కొరకు టీంల వారిగా ఏర్పాడి సమిష్టి నిర్ణయాలతో సమాలోచనలు చేసి అట్టి వారి నిర్ణయాలను పరిగణలోకి తీసుకోవడం వలన ఉత్పత్తి, ఉత్పదకతలు పెంచుటకు అవకాశం లభిస్తుందని తెలిపారు. మల్టి డిపార్ట్మెంట్ కమిటీ సభ్యులు వివిధ అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సింగరేణి లోని గనులు వాటి పని తీరు గురించి వివరించడం జరిగినది. ఉత్పత్తి ఉత్పాదకత, ఓవర్ బర్డెన్, బొగ్గు రవాణా, నెలల వారిగా నిర్ధేశించిన బొగ్గు ఉత్పత్తి, రవాణా సాదించుటకు ప్రణాళికల గురించి వివరించారు. ఈ ఆర్థిక సంవత్సరం ఆర్.జి 1 ఏరియాకు నిర్ధేశించిన ఉత్పత్తి పెంపునకు తీసుకోవలసిన ప్రణాళికల గురించి వివరించారు. అనంతరం ఉద్యోగులచే రక్షణ ప్రతిజ్ఞ చేయించడము జరిగినది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ చంద్ర శేఖర్, ఐఇడి ఎజియం ఆంజనేయులు, ప్రాజెక్ట్ మేనేజర్ రమేష్, యస్.ఓ.యం అనిల్ గబాలే, సియం.వో.ఐఎ ప్రతినిధి పోనగోటి శ్రీనివాస్ యస్.ఇ రాజన్న, ఎఐటియుసి ఫిట్ సెక్రటరీ ప్రభుదాస్, సంక్షేమాదికారి ఫిరోజ్ ఖాన్, మరియు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.



# దెబ్బకు దిగొచ్చిన కాంట్రాక్టర్లు..

**హైదరాబాద్, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** కేసీఆర్ వల్ల కాలేదు.. అలా చూస్తూ ఉండిపోయాడు.. రేవంత్ హెచ్చరించాడు.. దెబ్బకు దారికొచ్చారు..ఫలితంగా ఈ మార్గం మీదుగా ప్రయాణాలు సాగించే నగరవాసులు నరకం చూడడం.. వీటి గుంతల్లో పడి గాయపడడం వంటి పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఇన్నాళ్ల తర్వాత పనులు మొదలు కావడంతో ఈ ప్రాంత ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది.దేశం మొత్తం అభివృద్ధి చెందుతోంది అంటాడు మోడీ. మా పరిపాలన కాలంలో నిర్మాణరంగం కొత్త పుంతలు తొక్కింది అంటాడు నితిన్ గడ్కరీ.. తెలంగాణకు మేం వేల కోట్లు ఇచ్చాం తెలుసా అంటాడు కిషన్ రెడ్డి. వాళ్ల మొహాలు తెల్ల మొహాలు వేసుకునేలాగా ఆ పనులు ఆరు సంవత్సరాలుగా ఎక్కడికక్కడే ఆగిపోయాయి. కెసిఆర్ ఒక్కరోజు కూడా పట్టించు కోలేదు. ఏదో తన నమస్తే తెలంగాణలో కేంద్రాన్ని విమర్శించే సమయం వచ్చినప్పుడు రాసుకుంటూ పోయాడు.ఆ పనులు ముమ్మాటికీ తలవంపులే. ప్రజల ముందు తలవంచుకునే తార్కాణా లే. పైగా ఆ పనులను అప్పగించిన కంపెనీ దివాలా తీసింది. అయినప్పటికీ మన రాజకీయ నాయకులు ఉపేక్షించారు.. నిశ్శబ్దాన్ని ప్రదర్శించారు. చివరికి ఇన్నాళ్లకు కదలిక వచ్చింది. రేవంత్ రెడ్డి చర్నాకోల్ అందుకుని కొట్టేసరికి ఒక్కసారిగా కదలిక వచ్చింది. అఫ్కోర్స్ రాజకీయాలు వేరు, రాజకీయ లక్ష్యాలు వేరు.. అభివృద్ధి అనే మాట వచ్చేసరికి కచ్చితంగా నాయకుడికి ఒక దిశ అంటూ ఉండాలి. ఒక దశలో సాగుతూ ఉండాలి.. గుడ్ ఈ విషయంలో రేవంత్ రెడ్డిని అభినందించాల్సిందే. ఎటొచ్చి ఇది కిషన్ రెడ్డి రాజకీయ జీవితానికి ఇబ్బంది కలిగించే పరిణామం. అయితే దీని వెనుక ఏముందో తెలియదు గానీ.. ఒక ముక్కలో చెప్పాలంటే ఇది పోలవరం ప్రాజెక్టుకు తాత.. నమ్మి ఓట్లు వేసినందుకు జనం అనుభవిస్తున్న ఖర్మ.. అందుకు నిదర్శనమే ఉ ప్పల్ ? నారపల్లి ఫ్లైఓవర్ పనులు. సరిగా ఆరు సంవత్సరాల క్రితం ఫ్లై ఓవర్ నిర్మించాలని భావించారు. నాడు కేంద్రమంత్రి నితిన్ గడ్కరి, ఇతర నాయకులు శంకుస్థాపన చేశారు. ఈ పని కేంద్రం, రాష్ట్ర పరిధిలోది కాబట్టి.. కాంట్రాక్టులు కూడా ఉభయులకు అనుకూలమైన కంపెనీకి ఇచ్చేలాగా ఒప్పందాలు జరిగాయి. గాయత్రి కంపెనీ కాంట్రాక్టు పనులు దక్కించుకుంది. పనులు ప్రారంభించింది. అవి నత్త నడకను సరిపోలాయి. ఆరు సంవత్సరాల్లో 44 శాతం మాత్రమే పనులు పూర్తి చేసింది ఆ కంపెనీ.. 2018 లో 600 కోట్లతో ఈ పనులను అప్పుడు ప్రారంభించారు. పిల్లలు మాత్రమే పూర్తి చేశారు. మొత్తం 147 స్లాబులు వేయాల్సి ఉంది. ఇప్పటివరకు 37 మాత్రమే పూర్తి చేశారు. ఈ ఫ్లైఓవర్ పూర్తికాకపోవడంతో ప్రజలు నరకం చూస్తున్నారు. ఈ అసంపూర్తి పనులపై భారత రాష్ట్ర సమితి కేంద్రంపై యుద్ధం చేస్తున్నప్పుడు మాత్రమే ప్రస్తావించేది. ఆ తర్వాత సైలెంట్ అయిపోయేది. ఆ పార్టీ సోషల్ మీడియా విభాగం అప్పుడప్పుడు అలా టచ్ చేసి వదిలేది. ఒక్కరోజు కూడా ఈ పనులపై కేంద్రాన్ని అడగలేదు. నిలదీయలేదు. ఇక తెలంగాణలో ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్, ధర్మపురి అరవింద్, సోయం బాపూరావు వంటి వాళ్లు ఒకరోజు కూడా దీనిపై రివ్యూ చేసింది లేదు. జనం బాధలను దృష్టిలో పెట్టుకొని ఈ ఫ్లైఓవర్ కు సంబంధించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేరుగా రంగంలోకి దిగాల్సి వచ్చింది. దివాలాలో ఉన్న గాయత్రి కంపెనీకి అధికారుల ద్వారా హెచ్చరికలు పంపించారు. పనులు ప్రారంభించక పోతే బ్లాక్ లిస్టులో పెడతామని హెచ్చరించారు. ఫలితంగా ఆ కంపెనీ దిగివచ్చింది. పనులు ప్రారంభించింద. రోడ్లు భవనాల శాఖ పరిధిలోని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారులు కూడా చేశారు. పనులు నారపల్లి ప్రాంతంలోని సిపిఆర్ఐ దగ్గర మొదలయ్యాయి. ఈ రోడ్డు మీదిగానే ట్రాఫిక్ అనుమతిస్తున్నారు. ఫ్లై ఓవర్ పనులు మొదలుపెట్టారు.. త్వరలోనే ర్యాంపు నిర్మాణం చేసి.. పిల్లర్ల పనులు కూడా చేపడుతారని తెలుస్తోంది.హైదరాబాద్ ? యాదాద్రి ప్రాంతంలో రద్దీ విపరీతంగా ఉంటుంది. అందువల్ల దీనిని తగ్గించడానికి ఉప్పల్ నారపల్లి ఫ్లైఓవర్ నిర్మాణాన్ని అప్పట్లో ప్రతిపాదించారు. ఆరు వర్షల్లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణాన్ని చేపట్టాలని భావించారు. ఉప్పల్ రింగ్ రోడ్ నుంచి మేడిపల్లి, నాచారం, పీర్జాదిగూడ వరకు ఏకంగా 7 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఈ ఫ్లైఓవర్ నిర్మిస్తారు. దీనికోసం 600 కోట్లు ఖర్చు అవుతుందని నాటి రోజుల్లో అంచనా వేశారు. ప్రభుత్వం విధించిన నాటి నిబంధనల ప్రకారం 2020 జూలైలోనే దీనిని పూర్తి చేయాలి. అయితే ఈ పనులు దక్కించుకున్న కంపెనీ దివాలా తీయడంతో ఎక్కడికక్కడే నిర్మాణం ఆగిపోయింది. ఆరు సంవత్సరాలుగా పిల్లర్లు అలంకార ప్రయంగా మిగిలిపోయాయి. ఫలితంగా ఈ మార్గం మీదుగా ప్రయాణాలు సాగించే నగరవాసులు నరకం చూడడం.. వీటి గుంతల్లో పడిగాయపడడంవంటి పరిణామాలుచోటు చేసుకున్నాయి. ఇన్నాళ్ల తర్వాత పనులు మొదలు కావడంతో ఈ ప్రాంత ప్రజలకు కాస్త ఉపశమనం లభించింది. అయితే పనులు డెడ్ లైన్ లోపు జరుగుతాయా.. మళ్లీ ఆగుతాయా.. అనేది తేలాల్సి ఉంది.

మంథని కాకతీయ హై స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని కందునూరి సాయి సాన్విత ను, ఆమె తండ్రి సంతోష్ ను సనాతన ధర్మ గీత ప్రచార సమితి ఆధ్వర్యంలో గురువారం పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించారు. గీత జయంతి ని

ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ సనాతన ధర్మ గీతా ప్రచార సమితి వారికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. సనాతన ధర్మ గీతా ప్రచార సమితి తమ కార్యకలాపాలలో సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ ధన్యవాదాలు తెలిపింది.

హైదరాబాద్ సిటీపై ఫోకస్ పెట్టింది. ముఖ్యంగా మౌలిక వసతుల కల్పనపై రేవంత్ సర్కారు పట్టుదలగా పనిచేస్తోంది. రోడ్లు, అండర్ పాస్‌లు, స్కైవాక్‌లు నిర్మిస్తున్నారు. తాజాగా నగరంలో మరో 3 స్కైవాక్‌లు నిర్మించాలని అధికారులు ప్లాన్ చేశారు. ఉప్పల్‌లో నిర్మించింది ఉపయోగకరంగా ఉంది. తెలంగాణ రాష్ట్రానికి హైదరాబాద్ నగరం వరం అనే అభిప్రాయం విస్తృతంగా ఉంది. అందుకే ఏ పార్టీ అధికారంలో ఉన్నా.. హైదరాబాద్ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్ పెడుతున్నాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వం.. హైదరాబాద్ నగరంలో రోడ్లు, ఫ్లైఓవర్లు, స్కైవాక్‌లు నిర్మించింది. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఆ పనులను కొనసాగిస్తోంది. దీంతో హైదరాబాద్ అభివృద్ధి పరుగులు పెడుతోంది. తాజాగా.. హైదరాబాద్ నగరంలో మరో మూడు కొత్త స్కైవాక్‌లను నిర్మించాలని అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. వాటికి అనుమతి రాగానే పనులు మొదలుపెట్టనున్నారు. అల్విన్‌కాలనీ చౌరస్తా, మియాపూర్, ఆరాంఘర్ కూడళ్ల కొత్తగా స్కై వాక్‌ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేశారు. పరిపాలన అనుమతుల కింద తాజాగా మున్సిపల్ శాఖ రూ.5,942 కోట్ల అంచనా వ్యయంతో 23 పనులు చేపట్టాలని హెచ్‌ఎండీఏకు పరిపాలన అనుమతి ఇచ్చింది. మొదట 2 కూడళ్ల వద్ద.. గచ్చిబౌలి ట్రిపుల్ ఐటీ కూడలిలో రూ.459 కోట్లతో 2 ఫ్లైఓవర్లు, 2 అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. రూ.158 కోట్లతో విప్రో చౌరస్తాలో ఓ ఫ్లైఓవర్, ఐసీఐసీఐ చౌరస్తాలో అండర్‌పాస్ నిర్మాణానికి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ నగరాలతో పాటుగా.. కొత్తగా ఫోర్త్ సిటీ నిర్మిస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఆ దిశగా వేగంగా అడుగులు పడుతున్నాయి. ఫోర్త్ సిటీ విషయంలో రేవంత్ గట్టి లక్ష్యాలను పెట్టుకున్నారు. ఓ ప్రణాళికాబద్ధమైన నగరంగా హైదరాబాద్ ఆధారంగా దాన్ని అభివృద్ధి చేయడానికి ప్లాన్ చేస్తున్నారు. ఇప్పటికే పలు రంగాల హబ్‌లను అక్కడ ఏర్పాటు చేయాడానికి ప్రతిష్టాత్మక సంస్థలతో చర్చలు జరిపారు. ఫార్మా రంగానికి పెద్ద పీట వేసేలా చర్యలు ఉన్నా.. ఏఐ సిటీ సహా అనేక టెక్నాలజీ అధికారిత సిటీలను ఏర్పాటు చేయాలని సీఎం ప్రయత్నిస్తున్నారు

# గాయత్రి విద్యా నికేతన్ లో గీతా జయంతి వేడుకలు



**పెద్దపల్లి , యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** పట్టణంలోని గాయత్రి విద్యా నికేతన్ లో గీతా జయంతిని వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ కృష్ణుని విగ్రహానికి గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ - కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ లు పూలమాల వేశారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కర్తవ్య నిర్వహణలో ఎదురయ్యే సమస్యలకి, సందిగ్ధతకి సమాధానంగా భగవద్గీత ఈ నాటికీ, ఏ నాటికీ ప్రమాణంగా నిలుస్తుంది అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎన్నో అద్భుత ఆవిష్కరణలు చేసిన పలువురు విజ్ఞాన శాస్త్రవేత్తలు సైతం తమ ఆవిష్కరణలకు ప్రేరణ భగవద్గీత లోని కొన్ని వాక్యాలే అని చెప్పడం భగవద్గీత యొక్క గొప్పదనాన్ని తెలియజేస్తుందన్నారు. ఇది సుమారు 5500 సంవత్సరాల పూర్వం ఉపదేశించబడినా కూడా ప్రస్తుత కాలపు మానవులకు ఉపయోగపడడం విశేషమని తెలిపారు. ఇది మానవుల్ని మానవత్వం కలిగిన మంచి మార్గంలో నడిపిస్తుంది. సాక్షాత్తు కృష్ణ భగవానుడు బోధించిన జ్ఞానము గనుక ఇది హిందువుల పరమ పవిత్ర గ్రంథాలలో ఒకటిగా అభివర్ణించారు. కాగా విద్యార్థులంతా గీతా పారాయణం చేయడం వల్ల ఎన్నో గొప్ప విషయాల పట్ల జ్ఞానం పొంది, మంచి మార్గం లో జీవితాన్ని సాగించడానికి దోహదపడుతుందని అన్నారు. ఇది కేవలం ఒక మతానికి సంబంధించిన గ్రంథం గా భావించకుండా, మన జీవన గమనంలో గొప్పగా రాణించడానికి ఇందులో శ్రీ కృష్ణ భగవానునిచే చెప్పబడిన ఉపదేశాలు ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. అందువల్లనే భగవద్గీత పుట్టిన రోజుని మనం గీతా జయంతిగా నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం ఇటీవల హైదరాబాద్ లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీల్లో పాల్గొని అద్భుత ప్రతిభ చూపిన పూరెల్ల హన్విత 9వ తరగతి, కొమురవెల్లి కార్తీక్ 7వ తరగతిలకు ఛైర్మన్ దంపతులు ప్రశంసా పత్రాలు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు ఆలపించిన భగవద్గీత శ్లోకాలు అందరినీ ఆశ్చర్యచకితులను చేశాయి. అనంతరం తక్కువ సమయంలోనే ఎక్కువ మంది విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను కంఠస్థం చేసి, రాష్ట్ర స్థాయిలో తమ ప్రతిభను చూపడంలో విశేష కృషి చేసిన ఉపాధ్యాయురాళ్ళు సృజన, శాంత లక్ష్మి, రాజమణి లను శ్రీనివాస్ - రజనీ దేవి దంపతులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్, ఉపాధ్యాయ బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజామార్గం

## పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్



**గోదావరిఖని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** రాజీమార్గం రాజమార్గమని, కక్షలు, కార్పణ్యాలతో ఏమీ సాధించలేమని, రాజీపడితే ఇద్దరూ గెలిచినట్లేనని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాల కక్షీదారులు అంగీకారం తో సత్వర పరిష్కారం పొందవచ్చు అని రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి అన్నారు. ఈ మేరకు ఈరోజు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. ఈ నెల 14వ తేదీన జరుగనున్న జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని తెలిపారు. రాజీపడదగిన కేసులలో క్రిమినల్ కంపౌండ బుల్ కేసులు, సివిల్ తగాదా కేసులు, ఆస్తి విభజన కేసులు, కుటుంబపరమైన నిర్వాహణ కేసులు, వైవాహిక జీవితానికి సంబంధించిన కేసులు, బ్యాంకు రికవరీ, టెలిఫోన్ రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం, చెక్ బౌన్స్ కేసులో, వాహన ప్రమాద పరిహార కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఇతర రాజీ పద్ద దగిన కేసుల్లో కక్షిదారులు రాజీ పడాలని సూచించారు. రాజీ మార్గం రాజ మార్గ మని చిన్న చిన్న కేసులతో కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని, డబ్బులను వృథా చేసుకోవద్దని సూచించారు. జుడిషియల్ డిపార్ట్మెంట్ ఇచ్చిన అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించే కానిస్టేబుల్లు, పోలీస్ సిబ్బంది రాజీపద్ద దగిన కేసులను గుర్తించి ఇరువర్గాల వారిని పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి రాజీ పడేటట్లు అవగాహన కల్పించాలని సూచించారు. లోక్ అదాలత్ ద్వారా బాధితులకు సత్వరమే న్యాయం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# కాలం తాకిడిలో సోషలిజం స్ఫూర్తి..

న్యూఢిల్లీ, : దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు రాజ్యాంగ వత్రోత్సవం ముందురోజైన నవంబర్ 25న ఇచ్చిన తీర్పు చారిత్రాత్మకమని చెప్పాలి. రాజ్యాంగం అవతారిక (ప్రియాంబుల్)లో 42వ సవరణ ద్వారా చేర్చిన సెక్యులర్, సోషలిస్ట్ పదాలను తొలగించాలంటూ దాఖలైన కేసును కొట్టివేస్తూ సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజయ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ల ధర్మాసనం ఇచ్చిన తీర్పుతో.. ఆ రెండు పదాల స్ఫూర్తిపై గత కొంత కాలంగా కొందరు చేస్తున్న అసంబద్ధ వాదనలను, వారు వ్యాప్తి చేసిన అయోమయాన్ని పటాపంచలు చేసినట్లయింది. దేశంలో పెట్టుబడిదారీ విధానాన్ని అనుసరిస్తూ రాజ్యాంగ పీఠికలో 'సోషలిజం' అని, కొన్ని మతాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ 'సెక్యులర్' అని పేర్కొనడం హిపోక్రసీ (కపటత్వం) అని కొందరి వాదన. అందువల్ల ఆ రెండు పదాలను తొలగించాలంటూ 2020లో సుప్రీం కోర్టులో ఓ వ్యక్తి రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దానికి అనుబంధంగా మాజీ రాజ్యసభ సభ్యులు సుబ్రమణ్యస్వామి కూడా మరొక దావా వేశారు. ఈ రెండింటిని కలిపి విచారించిన సుప్రీం కోర్టు ధర్మాసనం సరైన సమయంలో సరైన తీర్పును ఇచ్చింది. తెలుగులో స్వామ్యవాదంగాపేర్కొనే సోషలిజం పెట్టుబడిదారీ విధానానికి పూర్తి వ్యతిరేకమని చాలామంది భావన. పెట్టుబడిదారీ విధానంలో సామాన్యులు నష్టపోతారని, సంపన్నులకే లాభంఅని, అదే సోషలిస్ట్ సమాజంలో అయితే వర్గ విబేధాలు లేకుండా ప్రజలందరూ సుఖసంతోషాలతో జీవిస్తారని అనేక సంవత్సరాలపాటు ప్రచారం జరిగిన మాట నిజం. నిజానికి 'సోషలిజం' కు విస్తృతార్థం ఉంది. దానిని గ్రహించలేని వారు దానిని తప్పుగా అన్వయించుకొని ఆ పదాన్ని, అదేవిధంగా సెక్యులర్ అనే పదాన్ని రాజ్యాంగ పీఠిక నుంచి తొలగించాలని సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. దీనిపై తీర్పు వెలువరించిన న్యాయమూర్తులు సోషలిజం లేదా సోషలిస్ట్ అనే పదాల విస్తృతార్థాన్ని చక్కగా విడమర్చి వివరిస్తూ.. "సంక్షేమ రాజ్యానికి కట్టుబడి ఉండటం, సమాన అవకాశాలకు భరోసా ఇవ్వడం సోషలిజం విధానంగా చూడాలి. రాజ్యాంగ పీఠికలో 'సోషలిస్ట్' అనే పదం ఉన్నంత మాత్రాన ఏదో ఒక ప్రత్యేక ఆర్థిక విధానాన్ని అనుసరించాలని నిర్దేశించడం కాదు" అని చెప్పారు. సోషలిజం అనే భావనను చాలామంది పొరపాటుగా అర్థం చేసుకోవడం వెనుక చారిత్రక నేపథ్యం ఉంది. ముఖ్యంగా, బ్రిటన్, అమెరికాలు అనుసరించిన ఆర్థిక విధానాన్ని పెట్టుబడిదారీ విధానంగా, సోవియట్ రష్యా అనుసరించిన విధానాన్ని సోషలిస్ట్ విధానంగా పిలుచుకోవడం జరిగింది. 20 శతాబ్ది ప్రథమార్థంలో, అంటే భారతదేశానికి స్వాతంత్ర్యం రాకముందు, బ్రిటీష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా భారత్తోసహా ప్రపంచంలోని అనేక దేశాలు పలు పోరాటాలు చేశాయి. వర్ణవివక్ష, అణచివేత, హక్కుల ఉల్లంఘన, ఆర్థిక దోపిడీకి పాల్పడిన బ్రిటీష్ పాలకుల విధానాలను ఒక్క భారత్లోనే కాదు.. లాటిన్ అమెరికా, ఆఫ్రికా, ఆసియా దేశాలు అనేకం తీవ్రంగా వ్యతిరేకించాయి. అదే సమయంలో సోవియట్ రష్యాలో కార్మికవర్గం సంఘటితమై జరిగిన విప్లవం ఈ దేశాలకు స్ఫూర్తి నందించాయి. పేదరికం, పీడన, బానిసత్వం వదిలించుకోవడానికి ఉద్యమాలే మార్గంగా భావించి ఆ బాటనే పట్టాయి. రెండవ ప్రపంచయుద్ధంలో 'ఫాసిజం' ఓటమి చెందడంతో సోవియట్ రష్యా అనుసరించే సోషలిస్ట్ నమూనాకు తృతీయ ప్రపంచ దేశాలో సానుకూలత వ్యక్తం అయింది. అదొక ఆదర్శవాద విధానంగా చూడబడింది. ఆ సమయంలోనే దేశంలో ఉవ్వెత్తున ఎగసిన జాతీయోద్యమంలో పాల్గొన్న వ్యక్తులు, పార్టీల కారణంగా పలు రకాల విధానాలు, పద్ధతులు కలగలిసినప్పటికీ ప్రధానంగా స్వామ్యవాద భావనలు, స్వామ్యవాద విలువలే ప్రజల్ని ఎక్కువగా ఆకర్షించాయి. జాతీయతా భావన అందరిలో పెల్లుబుకింది. స్వాతంత్రోద్యమంలో ప్రధాన భూమిక వహించిన కాంగ్రెస్ పార్టీ 1931లో చేసిన కరాచీ రిజల్యూషన్లో చాలా స్పష్టంగా తమ విధానాన్ని ప్రకటించింది. దేశానికి స్వాతంత్ర్యం సాధించిన తర్వాత దేశ ప్రజల సామాజిక, ఆర్థిక సమానత్వానికి కట్టుబడి పని చేస్తామని తీర్మానించింది. స్వతహాగా సోషలిస్ట్ భావాలు గలిగిన డా? బి. ఆర్. అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించే బాధ్యత స్వీకరించిన సందర్భంలో "దేశ ప్రజలు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యల పరిష్కారానికి సోషలిజం నిజమైన ఔషదాన్ని అందించగలదు" అని అన్నారు. రాజ్యాంగసభలో జరిగిన వాడివేడీ చర్చల సందర్భంగా డా? బి.ఆర్. అంబేద్కర్ తన వాదన వినిపిస్తూ "ఆర్థిక విధానం ఎంచుకొనే స్వేచ్ఛను ఇవ్వకుండా భవిష్యత్ తరాల చేతులు కట్టేయడం సరికాదు" అని అన్నారు. దేశ ప్రజలకు ఆర్థిక, సామాజిక న్యాయం చేయడం అనే లక్ష్యం సామాజిక, ఆర్థిక రాజకీయ న్యాయం ద్వారానే నెరవేరుతుంది కనుక ప్రత్యేకంగా 'సోషలిస్ట్' పదాన్ని రాజ్యాంగ పీఠికలో చేర్చలేదు. అయితే, ఎమర్జెన్సీ సమయంలో నాటి దేశ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ చొరవతో పార్లమెంట్ రాజ్యాంగానికి 42వ సవరణ చేసి రాజ్యాంగ పీఠికలో సెక్కులర్, సోషలిస్ట్ అనే పదాలు చేర్చారు. ఆ సవరణ జరిగిన 44 సంవత్సరాల తర్వాత రాజ్యాంగ పీఠికలో సెక్యులర్, సోషలిజం పదాలను చేర్చడాన్ని తప్పుపడుతూ 2020లో సుప్రీం కోర్టులో కేసు వేయడంతోనే మళ్లీ 'సోషలిజం' స్ఫూర్తిపై గత 4 ఏళ్లుగా చర్చలు, వాదోపవాదాలు చోటు చేసుకొన్నాయి. ప్రముఖ న్యాయవాది నానీఫాల్కివాలా మన దేశంలో 'సోషలిజం' తప్పుగా బ్రాండ్ అయింది అని అన్నారు 1972లో. దేశంలోని పేదరికాన్ని సమానంగా పెంచడమే 'సోషలిజం'గా చెలామణి అవుతోందని వెటకారంగా అన్నారు. 'గరీబీ హటావో' (పేదరికాన్ని పారద్రోలాలి) అని ఇందిరాగాంధీ పిలుపునిస్తే.. కొందరు అమీరీ హటావో (సంపదను పారద్రోలాలీ) అని అర్థం చేసుకొంటున్నారని నానీఫాల్కీవాలా చమత్కరించారు. దేశ స్వాతంత్ర్యానంతరం తొలి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ దేశంలో 'మిశ్రమ ఆర్థిక వ్యవస్థ'కు బాటలు పర్చినప్పటికీ దశాబ్దాలపాటు దేశ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి నామమాత్రంగానే పెరిగింది. నెహ్రూ అనుసరించిన విధానాన్ని కమ్యూనిస్టు పార్టీలు వ్యతిరేకించాయి. కమ్యూనిస్టు పార్టీ రెండుగా విడిపోయిన తర్వాత ఒకరు చైనా నమూనాను, మరొకరు సోవియట్ రష్యా నమూనాను సమర్థించారు. సోషలిజం విధానమే ఆదర్శప్రాయమైందన్న అభిప్రాయాన్ని కమ్యూనిస్టులు ప్రచారం చేశారు. 'సోషలిజం' పెట్టుబడిదారీ వ్యవస్థకు వ్యతిరేకమని.. పెట్టుబడిదారీ వ్యవస్థలో పేదవాళ్ల శ్రమ దోపిడీకి గురవుతుందని బలమైన ప్రచారం జరిగింది. పరిశ్రమలన్నీ పెట్టుబడిదారీ యాజమాన్యం నుంచి కార్మికుల యాజమాన్యం క్రిందికి రావడమే సంపూర్ణ సోషలిజం లక్ష్యం అనే నినాదాలు దేశంలో చాలా కాలం విన్పించాయి. పరిశ్రమల్ని జాతీయం చేయాలని కొందరు కమ్యూనిస్టులు తరచుగా పిలుపునిచ్చేవారు. పెట్టుబడిదారీ వ్యవస్థను వ్యతిరేకించేవారందరూ అభ్యుదయ వాదులుగా పిలవబడ్డారు. సంపన్నులంతా దుర్మార్గులని, సామాన్యులు మంచివారనే నెరేటివ్లతో మెజార్టీ నవలలు, సినిమాలు కూడా వచ్చాయి. దీంతో సామాన్య ప్రజల్లో అనేక అపోహలు ఏర్పడ్డాయి. అయితే, ఒక్క తూటా పేలకుండా, ఏ ఒక్క వ్యక్తి మరణించకుండా ఎప్పుడైతే సోషలిస్ట్ సోవియట్ యూనియన్ తనకుతానుగా కుప్పకూలిందో, అప్పట్నుంచీ సోవియట్ రష్యాలో అమలైన 'సోషలిజం' విధానాలకు నిజమైన అర్థమేమిటన్న అంతర్మథనం భారత్తో సహా చాలా దేశాలలో మొదలయింది. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నం కావడంతో ఆ దేశాల ఆర్థిక వ్యవస్థల్లోని లోపాలు అంతర్జాతీయ సమాజానికి వెల్లడయ్యాయి. దాంతో, ఏ దేశమూ తనకున్న పరిమిత ఆర్థిక వనరులతో పైకెదగలేదనిబీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థలతో అనుసంధానం కావడం అనివార్యం అని చాలా దేశాలు గ్రహించాయి. భారత్కు సంబంధించినంతవరకు 1991లో మొదలైన మొదటి దశ ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థికాభివృద్ధికి కీలకంగా పని చేశాయి. అప్పటివరకు దేశంలో రాజ్యమేలిన లైసెన్స్ రాజ్కు మంగళం పాడి.. ప్రజలందరికీ సమాన అవకాశాలను పొందే విధంగా అనేక రంగాల ద్వారాలను తెరవడం జరిగింది. దాంతో ప్రజలకు నిత్యావసరాలుగా మారిన వంటగ్యాస్, టెలిఫోన్ సౌకర్యం వంటివి సామాన్యులకు సైతం దక్కాయి. అదే సమయంలో అందుబాటులోకి వచ్చిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం తోడు కావడంతో ఆర్థిక వ్యవస్థ గాడిలో పడి పరుగుపెట్టింది. దేశంలోకి పెట్టుబడులు రావాలని, పరిశ్రమల స్థాపన జరగాలని, దేశ సంపద పెరగాలని, పెరిగిన సంపద అన్ని వర్గాలకు చేరాలని.. అదే భారత రాజ్యాంగం ప్రవచించిన ఆర్థిక,సామాజిక న్యాయం అని పాలకులకు అర్థం అయింది. కనుకనే, దాదాపుగా అన్ని రాజకీయ పార్టీలు తమకు అధికారం ఇస్తే ఆ పంథానే అనుసరిస్తామని ఎన్నికలలో హామీలిస్తున్నాయి. అధికారంలోకి వచ్చాక ఆ పార్టీలు హామీ ఇచ్చిన విధంగానే సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నప్పటికీ.. అన్ని వర్గాలకు సమాన అవకాశాలు ఇవ్వడంలో ఇంకా తాత్సారం చేస్తున్నాయి. నానా ఫాల్కీవాలా చెప్పినట్లు 'సోషలిజం' 4 ప్రధాన లక్ష్యాలను అందిస్తుంది. అవి దేశ స్థూల జాతీయోత్పత్తిలో పెరుగుదల, ప్రతి ఒక్క పౌరుడికి పని లభించడం, ఆదాయాల పంపిణీలో తగిన న్యాయం జరగడం, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడడం. భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇదే. ఈ స్ఫూర్తితో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడిగా పనిచేసినప్పుడు దేశంలో ఆర్థిక, సామాజిక, రాజకీయ న్యాయం జరిగి సంపూర్ణ సోషలిజం అమలవుతుంది.

# మండల కేంద్రంలో మంచినీటి సమస్య..




**అచ్చంపేట యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12:** జిల్లాలోని పదర మండల కేంద్రంలో ఒకటో వార్డులో సుమారు ఆరు నెలల నుండి మంచినీటి సమస్యతో పాటు డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని వార్డుకు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటిని పరిష్కరించాలని సంబంధించిన పంచాయతీ కార్యదర్శితో పాటు ఎంపీడీవో దృష్టికి ఎన్నిసార్లు తీసుకెళ్లినా పరిష్కారం చూపటం లేదని వారు మండిపడుతున్నారు. గురువారం పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవోలకు సమస్యలు విన్నవించేందుకు కార్యాలయం వద్దకు వెళ్లారు. కానీ రెండు కార్యాలయాలు ఉదయం 10:30 గంటల వరకు తాళాలు వేసి ఉన్నాయి. అధికారులు ఇలా ఉంటే తమ సమస్య ఎవరికీ చెప్పుకోవాలని కాలనీవాసులు కార్యాలయాల ముందు నిరసన వ్యక్తం చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో గొల్లం ఎల్లయ్య, కడారి పర్వతాలు, బాలయ్య, మల్లయ్య, ఎక్స్ ఎంపీటీసీ సునీత శ్రీను, బొడ్డు శ్రీకాంత్, వెంకటయ్య, సారయ్య తదితరులు ఉన్నారు. పై విషయం పై ఎంపీడీవోతో పాటు పంచాయతీ కార్యదర్శిని ఫోను ద్వారా వివరణ కోరెందుకు ఎంత ప్రయత్నించిన అందుబాటులోకి రాలేదు.

ఖమ్మం, యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12: కమిషనరేట్ పరిధిలో డిసెంబర్ 15 నుండి 16 వరకు జరిగే టీ జి పి స్ సి గ్రూప్-టు పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బీ న్ న్ స్ యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 15 నుండి 16 వరకు 85 పరీక్షా కేంద్రాలలో నిర్వహించే గ్రూప్- టూ పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 ఉదయం 6:00 గంటల నుంచి డిసెంబర్ 16 సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## సీఎం కప్పు 2024 క్రీడా పోటీలలో గెలుపొందిన

# వారికి బహుమతుల ప్రధానోత్సవం చేసిన ప్రజా నాయకులు ప్రభుత్వ అధికారులు




వెల్దుర్తి మాసాయిపేట్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12: తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయకేతనంతో తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ ఏడాది పరిపాలన సుపరిచితంగా పరిపాలించిందని ఉద్దేశంతోనే తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలు సురక్షిత ఆరోగ్యవంతంగా ఉండాలని ఉద్దేశంతోనే మండల కేంద్రాలలో సీఎం కప్ 2024 కార్యక్రమం ద్వారా క్రీడా పోటీలను నిర్వహించాలని అనే ఆదేశాల మేరకు వెల్దుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో గత మంగళవారం నుండి గురువారం వరకు నిర్వహించినటువంటి క్రీడా పోటీలలో గెలుపొందిన జట్లకు గురువారం నాడు బహుమతులను ప్రదానోత్సవం చేసిన ప్రజా నాయకులు అధికారులు కబడి ప్రథమ స్థానంలో వెల్దుర్తి గ్రామం రెండవ స్థానంలో కుక్నూర్ గ్రామం కైవసం చేసుకున్నాయి వాలీబాల్ మొదటి స్థానం మానేపల్లి రెండవ స్థానం కుకునూరు గ్రామాలు గెలుచుకున్నాయి కోకో క్రీడలో మొదటి స్థానం వెల్దుర్తి రెండవ స్థానం కుక్కునూరు కైవసం చేసుకున్నాయి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు హనుమన్న నరేందర్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ అంగడిపేట సుధాకర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేష్ రెడ్డి సొసైటీ డైరెక్టర్ నాలా చెరువు కిష్టగౌడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య పాఠశాల సిబ్బంది ఎంపీడీవో ఉమాదేవి లు బహుమతులను అందజేశారు

# రిటైల్ ద్రవ్యోల్బణంలో కాసింత రిలీఫ్..

### ఆహార ఉత్పత్తుల ధరల తగ్గుదల ఎఫెక్ట్..!



యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12: అక్టోబర్ నెలతో పోలిస్తే నవంబర్ నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం కాస్త రిలీఫ్ ఇచ్చింది. అక్టోబర్‌లో 6.21 శాతంగా ఉన్న చిల్లర ద్రవ్యోల్బణం.. నవంబర్ నెలలో 5.48 శాతానికి దిగి వచ్చింది. ఆహార వస్తువులు, ప్రధానంగా కూరగాయల ధరలు తగ్గడం వల్లే నవంబర్ రిటైల్ ద్రవ్యోల్బణం తగ్గిందని కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ స్టాటిస్టిక్స్ ఆఫీస్ (ఎన్ఎస్ఓ) విడుదల చేసిన వినియోగదారుల ధరల సూచీ (సీపీఐ) పేర్కొంది. అక్టోబర్ నెలలో ఉన్న 10.87 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం.. నవంబర్‌లో 9.04 శాతానికి దిగి వచ్చింది. గతేడాది నవంబర్ నెలలో 8.70 శాతంగా ఆహార ద్రవ్యోల్బణం నమోదైంది. కూరగాయలు, పప్పులు- పప్పు అనుబంధ ఉత్పత్తులు, చక్కెర, ఫలాలు, కోడిగుడ్లు, పాలు-పాల ఉత్పత్తులు, మసాలా దినుసులు, కమ్యూనికేషన్స్, రవాణా, పర్సనల్ కేర్ వస్తువుల ధరలు గణనీయంగా తగ్గాయని ఎన్ఎస్ఓ తెలిపింది. గత జూలై-ఆగస్టుల్లో 3.6 శాతంగా ఉన్న రిటైల్ ద్రవ్యోల్బణం.. సెప్టెంబర్ నెలలో 5.5, అక్టోబర్ కల్లా 6.2 శాతానికి చేరుకున్నది. గతేడాది సెప్టెంబర్ ద్రవ్యోల్బణం కంటే 2024 అక్టోబర్ ద్రవ్యోల్బణం చాలా ఎక్కువ. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ద్రవ్యోల్బణం 4.8 నుంచి 4.5 శాతానికి తగ్గుతుందని గత వారం ఆర్బీఐ అంచనా వేసింది. అయితే డిసెంబర్ త్రైమాసికంలో ఆహార వస్తువుల ధరలు పెరగకుండా ఉండాలంటే ఆహార వస్తువులపై ధరల ఒత్తిళ్లను నియంత్రించాలని నిపుణులు సూచిస్తున్నారు.





షాద్ నగర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12: మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో యువకులు ముందుకు రావడం గర్వించదగ్గ విషయమని షాద్ నగర్ బీఆర్ఎస్ యువ నాయకుడు, మాజీ ఎంపీపీ వై. రవీందర్ యాదవ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణ శివారులోని చౌడమ్మ గుట్ట దేవాలయంలో అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని బిఆర్ఎస్ యువనాయకుడు మహమ్మద్ ఎజాజ్ (అడ్డు) చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా యువనేత వై రవీందర్ యాదవ్ తో పాటు సీనియర్ నాయకులు కడెంపల్లి శ్రీనివాస్ గౌడ్ మాజీ జెడ్పి వైస్ చైర్మన్ దేవేందర్ యాదవ్ పిల్లి శేఖర్ చిన్న యాదగిరి సాదత్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వై రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. అయ్యప్ప దీక్ష చేపట్టిన స్వాములకు బిక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిన ముస్లిం యువ నాయకుడు అడ్డు తన మత సామరస్యాన్ని చాటుకున్నాడనీ పేర్కొన్నా రు. మతాలు వేరైనా మనుషులంతా ఒక్కటే అనే భావనతో యువనేత స్వామివారికి భిక్ష పెట్టడం గొప్ప కార్యమని పేర్కొన్నారు. నేటి సమా జంలో కులాలు మతాలు అంటూ సమాజానికి హానికరంగా మారకు ండా అంతా ఒకటే అనే నినాదంతో సమాజంతో పాటు దేశం ముందుకు పోతుందని అన్నారు. అయ్యప్ప స్వాములకు బిక్ష ఏర్పాటు చేసిన యువ నాయకుడు మహమ్మద్ అజాజ్ అడ్డు మాట్లాడుతూ.. రంజాన్ సమయంలో ఎంతోమంది మిత్రులు ఇఫ్తార్ విందు ఇస్తారని అలాగే హిందూ సోదరులకు కూడా భిక్షపెట్టడం ఎంతో సంతృప్తిని ఇస్తుందని అడ్డు అన్నారు. మనిషి కంటే మానవ త్వం గొప్పదని కుల మతాల కన్నా సమానత్వం గొప్పదని అడ్డు తెలిపారు.

# గాండ్ల శ్రీనివాస్ తోనే ప్రతి పాత్రికేయునికి న్యాయం



కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12: టి యు డబ్ల్యూ జే ( ఐ జేయు) కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్ తో ప్రతి పాత్రికేయునికి లాభం చేకూరుతుందని పెద్దపెల్లి జిల్లా టీయూడబ్ల్యూజే నాయకుడు కమాన్ పూర్ సీనియర్ పాత్రికేయుడు జబ్బర్ ఖాన్ తెలిపారు. బుధవారం జరిగిన టియుడబ్ల్యూజే ఐజేయు ఎన్నికల్లో కరీంనగర్ జిల్లా అధ్యక్షునిగా గాండ్ల శ్రీనివాస్ విజయ దుందుభి మోగించాడని పేర్కొన్నారు. శ్రీనివాస్ కు గత అనుభవంతో పాటు ప్రతి ఒక్కరితో అవినావా సంబంధం ఉందని దీంతో కార్మికుల సమస్యలపై పోరాడే సత్తా గాండ్ల శ్రీనివాస్ ఉందని పేర్కొన్నారు. అలాగే గాండ్ల శ్రీనివాసులు గెలిపించిన పాత్రికేయులకు ధన్యవాదాలు. జిల్లా అధ్యక్షునిగా గెల్పొందిన గాండ్ల శ్రీనివాస్ కు నా తరఫున శు భాకాంక్షలు అని జబ్బార్ ఖాన్ తెలిపారు.

# దత్తాత్రేయ స్వామి ఆలయంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు



మంథని యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12: దత్తాత్రేయ స్వామి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంథనిలోని దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ఐటి, పరిశ్రములు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా అయ్యప్ప మాలదారుల ఆహ్వానం మేరకు పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయాన్ని సందర్శించి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ప్రజలు సులభంగా మోక్షం పొందుటకు యోగాభ్యాసమును అభివృద్ధిపర్చుటకు అవతరించిన అవతారమే దత్తాత్రేయ అవతారమని అన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంథని సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తొట్ల తిరుపతి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, టిపిసిసి ఎలక్షన్ కో ఆర్డినేషన్ కమిటీ మెంబర్ శశిభూషణ్ కాచే, మున్సిపల్ కౌన్సిలర్ చొప్పకట్ల హనుమంతు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య సమస్యలపై కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలి

### వర్షాకాలం కంటే ముందు ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి కావాలి

### మునిసిపల్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన మంత్రి తుమ్మల





ఖమ్మం యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12: ఖమ్మం నగర పరిధిలో కార్పోరేషన్ విధులను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కార్యకలాపాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కార్పోరేషన్ లో విలీనమైన పంచాయతీలలో కార్మికుల కొరత, త్రాగు నీటి సమస్యలు, ఫాగింగ్ యంత్రాలు, పనిముట్లు లేవని క్షేత్ర స్థాయి నుంచి ఫిర్యాదులు అందుతున్నాయని, ఈ సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, మొదటి ప్రాధాన్యతగా పనిముట్లు, ఫాగింగ్ యంత్రాలు కొత్తవి కొనుగోలు చేసి సంబంధిత విలీన ప్రాంతాలకు సరఫరా చేయాలని మంత్రి అన్నారు. ప్రతి డివిజన్ కు ప్రత్యేక వాట్సాప్ గ్రూప్ లు తయారు చేసి సంబంధిత డివిజన్ ఇంజనీర్ అధికారులు, డివిజన్ అధికారులు, పారిశుధ్య సిబ్బంది, ప్రజలు ఉండేలా చూడాలని అన్నారు. పారిశుధ్య సిబ్బంది కొరత ఉందని, అటెండెన్స్ తప్పుగా నమోదు అవుతుందని, నీటి లీకేజీ సమస్యలు వేగంగా పరిష్కారం కావడం లేదని మంత్రి అన్నారు. నగరంలో విద్యుత్ కనెక్షన్లు సంబంధించి దరఖాస్తులు వెంటనే డిస్పోజ్ చేయాలని, అనర్హత ఉంటే వెంటనే ఆ దరఖాస్తుదారు లకు తెలియజేయాలని అన్నారు. పార్కు, జంక్షన్ ల నిర్వహణ సరిగ్గా లేదని, దీనిని మరింత మెరుగ్గా నిర్వహించాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని మంత్రి అన్నారు. కుక్కల జనాభా నియంత్రణ ఆపరేషన్ లక్ష్యాలను పెంచే దిశగా చర్యలు తీసుకోవాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా మొక్కల పెంపకం పర్యవేక్షించాలని అన్నారు. ప్రైవేట్ స్థలాల్లో ఫెన్సింగ్ వేసుకోవాలని, అక్కడ చెత్త చేరడానికి వీలు లేదని, రెండు, మూడు సార్లు నోటీసు ఇచ్చిన తరువాత కూడా యాజమాన్యుల నుంచి స్పందన రాకపోతే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, నగరంలో ప్రభుత్వ సంస్థల్లో ముందస్తుగా ఇంకుడు గుంతల నిర్మాణం పూర్తి చేయాలని, ప్రైవేట్ సంస్థల్లో కూడా ఇంకుడు గుంతల నిర్మాణం జరిగేలా చూడాలని మంత్రి ఆదేశించారు. రాబోయే 50 సంవత్సరాల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ప్రాజెక్టు రిపోర్టు తయారు చేయాలని అన్నారు. స్లాటర్ హౌస్ కు అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి ఆర్డీవో ను ఆదేశించారు. ఖమ్మంలో త్రాగునీటి సరఫరాకు ఎటువంటి ఇబ్బందులు రావద్దని, కొత్తగా త్రాగునీటి కోసం ఏ పనులు చేపట్టాలి, అమృత్ క్రింద ఎలా చేపట్టాలి వివరాలతో నివేదిక అందించాలని అన్నారు. ప్రతి డివిజన్ పరిధిలో పారిశుద్ధ్య, త్రాగు నీరు పరిశీలించి రోజు రిపోర్ట్ అందించేలా అబ్జర్వర్లను నియమించుకోవాలని మంత్రి మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. మిషన్ భగీరథ ద్వారా బల్క్ నీటి సరఫరా అందించే ప్రైవేట్ పరిశ్రమలు, సంస్థల వివరాలు అందించాలని అన్నారు. వర్షా కాలం వచ్చే లోపు నగరంలో వరదల నియంత్రణకు చేపట్టాల్సిన పనులు వేగవంతంగా పూర్తి చేయాలని అన్నారు. రోడ్లను ఆక్రమిస్తూ ర్యాంపుల నిర్మాణం జరుగుతుంటే సిబ్బంది సైలెంట్ గా ఉండటం ఏంటని మంత్రి ప్రశ్నించారు. రోడ్లను ఆక్రమించి నిర్మాణం జరిగే ర్యాంపులను వెంటనే తొలగించాలని మంత్రి ఆదేశించారు. నగరంలో ట్రాఫిక్ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్, ఫంక్షన్ హాల్స్, వైన్ షాపుల ముందు వాహనాల పార్కింగ్ విపరీతంగా ఉండటం వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీటిని పరిష్కరించాలని అన్నారు. గంజాయి విక్రయాలు చేసే వారిపై పి.డి యాక్ట్ నమోదు చేయాలని అన్నారు. మన నగరానికి ఎట్టి పరిస్థితుల్లో గంజాయి, మాధక ద్రవ్యాల సరఫరా రావడానికి వీలు లేదని, యువత భవిష్యత్తు దృష్ట్యా అత్యంత ప్రాధాన్యత అంశంగా డ్రగ్స్ అంశాన్ని పరిశీలించాలని అన్నారు. రాబోయే వర్షాకాలం కంటే ముందు రాజమండ్రి రహదారి పూర్తి కావాలని, దీని కోసం ధంసలాపురం ఫ్లై ఓవర్ తో సహా పూర్తి కావాలని అన్నారు. సమీక్ష లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది అటెండెన్స్ కు క్షేత్రస్థాయిలో పక్కాగా పర్యవేక్షణ చర్యలు చేపట్టామని, ప్రతి వాహనాన్ని జిపిఎస్ ట్రాకర్ ద్వారా మానిటరింగ్ చేస్తున్నామని అన్నారు. ప్రతి డివిజన్ అధికారి పరిధిలో నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ బాధ్యతలు అప్పగిస్తున్నామని అన్నారు. ప్రతి ఇంటి నుంచి చెత్త వేర్వేరుగా వచ్చే విధంగా అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. పారిశుధ్య సిబ్బంది కేటాయింపు ప్రతి డివిజన్ కు ఒకే విధానంలో కాకుండా శాస్త్రీయ పద్ధతిలో చేస్తున్నామని అన్నారు. డివిజన్ ప్రతి స్ట్రెచ్ కు పారిశుధ్య సిబ్బంది విధులను పక్కాగా కేటాయించి, పారిశుధ్య ప్రణాళిక అమలు చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

# చంద్రయ్య కుటుంబానికి అభినందించిన ఐసిఐ



కమాన్ పూర్ యదార్థవాది ప్రతినిధి, డిసెంబర్ 12: పాలకుర్తి మండలం కన్నాలకు చెందిన మృతుడు నేత్రదాత దేవి చంద్రయ్య కుటుంబాన్ని పలువురు అభినందించారు. గోదావరిఖని స్కల్ప్టర్స్ అధ్యక్షులు రమేష్ అబ్బా... కోశాధికారి మేజిక్ రాజా..... మరోసారి దేవి చంద్రయ్య ఈ లోకంలో ఇద్దరికి చూపునిస్తూ లోకంలో జీవిస్తున్నాడని ఇంత మంచి కార్యక్రమానికి పూనుకున్న కుటుంబ సభ్యులను అభినందించడంతోపాటు కుటుంబ పెద్ద కోల్పోతే పరిస్థితి ఎలా ఉంటుందో తెలుసని .అయినా ధైర్యంతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని ఎవరైనా ఒక రోజు పోవాల్సిందేనని భూమిమీద జీవించిన అన్ని రోజులు ఈ ప్రపంచానికి ఎంతో కొంత మంచి చేసేలా ఉండాలనిబీ చనిపోయిన తర్వాత కూడా ఇలా కొంతమందికే అలాంటి అవకాశం దక్కుతుందని అలాంటి గొప్ప వ్యక్తి దేవి చంద్రయ్య తెలంగాణ ఉద్యమంలో పని చేశాడని మరియు తన సంఘంలో కూడా పనిచేశాడని అలాగే వ వెళ్ళిపోయాక కూడా ఇద్దరికీ చూపుని ఇవ్వడం వల్ల అతడు అమరుడయ్యాడని దేవి చంద్రయ్యకు జోహార్లు అర్పించారు.... ఈ కార్యక్రమంలో ఐ సి ఐ జి డి కె కార్యదర్శి దళిత రత్న డాక్టర్ దేవీ లక్ష్మీ నరసయ్య( మాల మహానాడు ఆఫ్ ఇండియా పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు.) చర్చిఫాస్టర్ జోసెఫ్. కన్నాల మాజీ ఎంపిటిసి దేవి స్రవంతి. మడక కనకయ్య. కాసర్ల రాజేశ్వరి..కోదాటి రాము లావణ్య..తదితరులు పాల్గొన్నారు



ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. గబ్బా వేదికగా శనివారం నుంచి ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించి 295 పరుగుల భారీ తేడాతో గెలిచిన టీమిండియా.. అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్‌లో మాత్రం 10 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. దాంతో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. ఈ నేపథ్యంలోనే గబ్బా వేదికగా జరిగే మూడో టెస్ట్ ఇరు జట్లకు కీలకమైంది. ఈ సిరీస్‌పై పట్టు బిగించాలంటే ఈ మ్యాచ్ గెలవడం టీమిండియాకు అత్యవసరం. ఈ క్రమంలోనే మూడో టెస్ట్ గెలవడానికి కావాల్సిన వ్యూహాలను టీమిండియా మేనేజ్‌మెంట్ రెడీ చేస్తోంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఓపెనర్‌గానే ఆడించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్ట్‌కు దూరమైన రోహిత్ శర్మ.. రెండో టెస్ట్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. కానీ ఓపెనర్‌గా కాకుండా మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. తొలి టెస్ట్‌లో కేఎల్ రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో రోహిత్‌ను మిడిలార్డ్‌లో ఆడించారు. కానీ రెండు ఇన్నింగ్స్‌ల్లో హిట్ మ్యాన్ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. మరోవైపు రాహుల్ సైతం ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. దాంతో రోహిత్ శర్మను ఓపెనర్‌గానే కొనసాగించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. గురువారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో రోహిత్ శర్మ బ్యాటింగ్ చూస్తే ఈ విషయం అర్థమైంది. ఈ నెట్ సెషన్‌లో రోహిత్ కొత్త బంతితోనే ప్రాక్టీస్ చేశాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో కొత్త బంతిని ఎదుర్కొన్నాడు. ఇన్ స్వింగ్, ఔట్ స్వింగ్‌తో పాటు బౌన్సర్లను ప్రాక్టీస్ చేశాడు. స్టంప్ లైన్ డెలివరీలను కూడా ఆడాడు. ప్రస్తుతం రోహిత్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. గత 12 టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ రెండు సార్లు మాత్రమే 20 ప్లస్ రన్స్ చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉండగా.. 8 సింగిల్ డిజిట్ స్కోర్లు ఉన్నాయి. రోహిత్ శర్మ ఓపెనర్‌గా ఆడితే.. రాహుల్ మిడిలార్డర్‌లో ఆడనున్నాడు.

# రోహిత్ శర్మను ఓపెనర్‌గా ఆడించే అవకాశం




ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో టీమిండియా కీలక పోరుకు సిద్ధమైంది. గబ్బా వేదికగా శనివారం నుంచి ప్రారంభం కానున్న మూడో టెస్ట్‌లో ఆతిథ్య ఆస్ట్రేలియాతో అమీతుమీ తేల్చుకోనుంది. పెర్త్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌లో సమష్టిగా రాణించి 295 పరుగుల భారీ తేడాతో గెలిచిన టీమిండియా.. అడిలైడ్ వేదికగా జరిగిన పింక్ బాల్ టెస్ట్‌లో మాత్రం 10 వికెట్ల తేడాతో చిత్తయ్యింది. దాంతో ఇరు జట్లు 1-1తో సమంగా నిలిచాయి. ఈ నేపథ్యంలోనే గబ్బా వేదికగా జరిగే మూడో టెస్ట్ ఇరు జట్లకు కీలకమైంది. ఈ సిరీస్‌పై పట్టు బిగించాలంటే ఈ మ్యాచ్ గెలవడం టీమిండియాకు అత్యవసరం. ఈ క్రమంలోనే మూడో టెస్ట్ గెలవడానికి కావాల్సిన వ్యూహాలను టీమిండియా మేనేజ్‌మెంట్ రెడీ చేస్తోంది. టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మను ఓపెనర్‌గానే ఆడించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వ్యక్తిగత కారణాలతో తొలి టెస్ట్‌కు దూరమైన రోహిత్ శర్మ.. రెండో టెస్ట్‌తో రీ ఎంట్రీ ఇచ్చాడు. కానీ ఓపెనర్‌గా కాకుండా మిడిలార్డర్‌లో బ్యాటింగ్ చేశాడు. తొలి టెస్ట్‌లో కేఎల్ రాహుల్ అద్భుతంగా బ్యాటింగ్ చేయడంతో రోహిత్‌ను మిడిలార్డ్‌లో ఆడించారు. కానీ రెండు ఇన్నింగ్స్‌ల్లో హిట్ మ్యాన్ సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యాడు. మరోవైపు రాహుల్ సైతం ఆశించిన రీతిలో రాణించలేకపోయాడు. దాంతో రోహిత్ శర్మను ఓపెనర్‌గానే కొనసాగించాలని టీమ్‌మేనేజ్‌మెంట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. గురువారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో రోహిత్ శర్మ బ్యాటింగ్ చూస్తే ఈ విషయం అర్థమైంది. ఈ నెట్ సెషన్‌లో రోహిత్ కొత్త బంతితోనే ప్రాక్టీస్ చేశాడు. జస్‌ప్రీత్ బుమ్రా, మహమ్మద్ సిరాజ్, ఆకాశ్ దీప్ బౌలింగ్‌లో కొత్త బంతిని ఎదుర్కొన్నాడు. ఇన్ స్వింగ్, ఔట్ స్వింగ్‌తో పాటు బౌన్సర్లను ప్రాక్టీస్ చేశాడు. స్టంప్ లైన్ డెలివరీలను కూడా ఆడాడు. ప్రస్తుతం రోహిత్ పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నాడు. గత 12 టెస్ట్ ఇన్నింగ్స్‌ల్లో రోహిత్ రెండు సార్లు మాత్రమే 20 ప్లస్ రన్స్ చేశాడు. ఇందులో ఒకే ఒక్క హాఫ్ సెంచరీ ఉండగా.. 8 సింగిల్ డిజిట్ స్కోర్లు ఉన్నాయి. రోహిత్ శర్మ ఓపెనర్‌గా ఆడితే.. రాహుల్ మిడిలార్డర్‌లో ఆడనున్నాడు.

# ప్రాక్టీస్ సెషన్‌లో బుమ్రా రెండు లెగ్ స్పిన్ డెలివరీ



జస్ప్రీత్ బుమ్రా కొత్త ఆవిష్కరణతో ఆస్ట్రేలియా తలపడే మూడో టెస్ట్‌కు ముందు అందరి దృష్టిని ఆకర్షించాడు. బ్రిస్బేన్‌లో శనివారం ప్రారంభం కానున్న మూడో టెస్ట్ మ్యాచ్‌కు ముందు ప్రాక్టీస్ సెషన్‌లో బుమ్రా రెండు లెగ్ స్పిన్ డెలివరీలను బౌలింగ్ చేస్తూ తన బౌలింగ్ శైలిలో కొత్త మలుపును చూపించాడు. జర్నలిస్ట్ భరత్ సుందరేశన్ %ఙ% (మాజీ ట్విట్టర్)లో పోస్ట్ చేసిన వీడియోలో, బుమ్రా తన సాధారణ ఫాస్ట్ బౌలింగ్‌కు పక్కన, చిన్న రన్-అప్‌తో లెగ్ స్పిన్ బౌలింగ్ చేశాడు. ఇదిలా ఉండగా, రెండో టెస్టులో కొంత ఇబ్బంది పడిన తరువాత, బుమ్రా తన ఫిట్‌నెస్‌పై సందేహాలను తొలగిస్తూ, %ఖూ% రాహుల్, యశస్వి జైస్వాల్‌లతో ప్రాక్టీస్ సమయంలో గొప్ప బౌలింగ్ ప్రదర్శన ఇచ్చాడు. ఇది అతని పూర్తి ఫిట్‌నెస్‌ను, మూడో టెస్టులో అతను కీలకంగా ఉండగల సామర్థ్యాన్ని చూపింది. ఆడిలైడ్ పింక్-బాల్ టెస్టులో భారత్ బ్యాటింగ్ విఫలమైన తర్వాత, జట్టు మూడో టెస్టులో విజయంతో సిరీస్ ఆధిపత్యాన్ని అందుకోవాలని కోరుకుంటోంది. అంతేకాకుండా, ఆస్ట్రేలియా మాజీ క్రికెటర్ మాథ్యూ హేడెన్ ప్రత్యేకించి బ్రిస్బేన్ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారత బ్యాటర్‌లకు సమయానికి తగ్గట్టు బాగా బ్యాటింగ్ చేయాలని సూచించాడు. మూడో టెస్టులో, భారత బ్యాటింగ్ విభాగం మెరుగైన ప్రదర్శన ఇవ్వాల్సిన అవసరం ఉంది. అదే సమయంలో, జస్ప్రీత్ బుమ్రా లెగ్ స్పిన్ సహా తన బౌలింగ్‌లో కొత్త పంథాను జోడించడం జట్టుకు అదనపు ఆయుధంగా మారనుంది. అభిమానులు బుమ్రా ప్రదర్శనను ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు, ఇది భారత జట్టుకు బ్రిస్బేన్ టెస్టులో కీలకంగా మారవచ్చు.




## చరిత్ర సృష్టించిన స్మృతి మంధాన.. !

వన్డే క్రికెట్లో స్మృతి మంధాన దెబ్బకు రికార్డులన్నీ చెల్లాచెదురయ్యాయి. ఇప్పటి వరకు ఎవరికీ సాధ్యం కానీ రికార్డును తన ఖాతాలో వేసుకుంది ఈ క్యూటీ. బుధవారం ఆస్ట్రేలియాతో జరిగిన మూడోవన్డేలో ఈ ఘనతను సాధించింది. భారత డాషింగ్ మహిళా బ్యాటర్ స్మృతి మంధాన దుమ్మురేపింది. మహిళా క్రికెట్లో వరల్డ్ రికార్డను నెలకొల్పి శభాష్ అనిపించింది. బుధవారం ఆస్ట్రేలియాతో జరిగిన 3వ వన్డేలో స్మృతి మంధాన ఈ ఘనత సాధించింది. ఈ మ్యాచులో సెంచరీ (109 బంతుల్లో 105, 14 ఫోర్లు, 1 సిక్సర్ ) సాధించి మంధాన ఎవరికీ సాధ్యం కానీ రికార్డులు తన ఖాతాలో వేసుకుంది. ఒక క్యాలెండర్ ఇయర్ లో అత్యధిక వన్డే సెంచరీలు చేసిన బ్యార్ గా రికార్డు క్రియేట్ చేసింది. మంధాన అంతర్జాతీయ క్రికెట్‌లో మూడు ఫార్మాట్లలో కలిపి 8000 పరుగులను పూర్తి చేసింది. మంధాన ఇప్పుడు అంతర్జాతీయ మహిళా క్రికెట్‌లో ఈ ఘనత సాధించిన అతి పిన్న వయస్కురాలుగా రికార్డుల్లోకి ఎక్కింది. కేవలం 28 ఏళ్ల 146 రోజుల వయసులో స్మృతి ఈ ఘనత సాధించింది. 2024లో వన్డే ఫార్మాట్‌లో స్మృతి మంధానకు ఇది నాలుగో సెంచరీ. బెలిండా క్లార్క్, మెగ్ లానింగ్ వంటి చాలా మంది దిగ్గజ ఆటగాళ్లను వెనక్కి నెట్టింది. స్మృతి మంధాన కెరీర్‌లో ఇప్పటివరకు 91 వన్డేల్లో 3812 పరుగులు చేసి, 145 టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల్లో 3568 పరుగులు చేసింది. ఇది కాకుండా, మంధాన తన కెరీర్‌లో ఇప్పటివరకు 7 టెస్ట్ మ్యాచ్‌లు కూడా ఆడింది. అందులో ఆమె 629 పరుగులు చేసింది. ఆస్ట్రేలియా మహిళల జట్టుతో జరిగిన వన్డే సిరీస్‌లో టీమిండియా ఘోర పరాజయంపై కెప్టెన్ హర్మన్‌ప్రీత్ తన ప్రకటనతో అందరినీ ఆశ్చర్యపరిచింది. బౌలింగ్ లో రాణించామని..ముఖ్యంగా అరుంధతి మంచి ఫెర్మామెన్స్ చూపించిందని చెప్పింది. ఈ టూర్‌లో తను బౌలింగ్, బ్యాటింగ్ చేసిన విధానం నుండి మనం చాలా నేర్చుకోవాలి. మేము తిరిగి వెళ్లి మొత్తం పర్యటనను విశ్లేషిస్తాము. మేము ఎక్కడ తప్పు చేశావో అర్థం చేసుకుంటాము. స్మృతి ఇన్నింగ్స్ అద్భుతంగా ఉంది. మేము కొన్ని చోట్ల మంచి ప్రదర్శన కనబరిచాము, కానీ మేము మా జోరును కొనసాగించలేకపోయాము. భవిష్యత్తులో మేము మరింత కష్టపడాలి అని హర్మన్ ప్రీత్ అన్నారు.

# హ్యారీ బ్రూక్ అత్యుత్తమ ప్లేయర్

### బ్రూక్ అన్ని ఫార్మాట్లలోనూ అదరగొట్టగలడు
### ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్

దశాబ్దానికిపైగా సత్తాచాటిన విరాట్ కోహ్లి, కేన్ విలియమ్సన్, జో రూట్, స్టీవ్ స్మిత్‌లను క్రికెట్ ప్రపంచం ఫ్యాబ్-4గా పిలుస్తుంటుంది. అత్యుత్తమ క్రికెటర్ అనే ప్రశ్నకు ఈ నలుగురిలో ఒక్కరి పేరే అత్యధికంగా జవాబుగా



వినిపిస్తుంటుంది. అంతటి రీతిలో క్రికెట్ క్షేత్రంలో ఈ యోధులు సత్తాచాటారు. అయితే ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ రికీ పాంటింగ్ అత్యుత్తమ క్రికెటర్ అంటూ కుర్రాడు పేరు చెప్పాడు. ప్రస్తుతం టెస్టుల్లో అత్యుత్తమ క్రికెటర్ ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్ అని పాంటింగ్ పేర్కొన్నాడు. ఫ్యాబ్-4 కాకుండా తొలిసారి కొత్త పేరు తెరపైకి వచ్చింది. 25 ఏళ్ల ఇటీవల బ్రూక్ ఇటీవల టెస్టు బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానానికి ఎగబాకాడు. జులై నుంచి టెస్టుల్లో నంబర్ వన్ బ్యాటర్‌గా కొనసాగుతున్న జో రూట్‌ను అధిగమించి ఒక్క పాయింట్ ఆధిక్యంతో బ్రూక్ అగ్రస్థానానికి చేరాడు. "ప్రస్తుత టెస్టు బ్యాటర్లలో హ్యారీ బ్రూక్ అత్యుత్తమ ప్లేయర్‌గా భావిస్తున్నా. అతను చక్కని ఇన్నింగ్స్‌లు ఆడుతున్నాడు. సొంతగడ్డతో పాటు విదేశాల్లో గొప్ప ప్రదర్శన చేస్తున్నాడు. అతను సాధించిన ఎనిమిది-తొమ్మిది సెంచరీల్లో విదేశాల్లో ఏడు శతకాలు విదేశాల్లోనే బాదడం విశేషం. అతను పరుగులు సాధించే విధానం, క్లాస్‌ను ఎంతో ఆస్వాదిస్తున్నాను. జనరేషనల్ ప్లేయర్ అయిన అతన్ని గత ఐపీఎల్ వేలంలో దక్కించుకున్నాను. ప్రస్తుత టెస్టు ఫార్మాట్‌లో సత్తాచాటుతున్న బ్రూక్ అన్ని ఫార్మాట్లలోనూ అదరగొట్టగలడు" అని రికీ పాంటింగ్ అన్నాడు. గత కొంతకాలంగా అద్భుత ఫామ్ కొనసాగిస్తున్న హ్యారీ బ్రూక్ శతకాలు సాధిస్తున్నాడు. 23 టెస్టులు ఆడిన బ్రూక్ 61.62 సగటుతో 2280 పరుగులు చేశాడు. ఎనిమిది సెంచరీలు, 10 హాఫ్ సెంచరీలు సాధించాడు. ఓ డబుల్ సెంచరీ కూడా బాదాడు. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ల నుంచి బ్రూక్ ప్రశంసలు అందుకుంటున్నాడు. గత ఐపీఎల్ వేలంలో బ్రూక్‌ను ఢిల్లీ క్యాపిటల్స్ సొంతం చేసుకుంది. అప్పటి ఢిల్లీ కోచ్‌గా పాంటింగ్ ఉన్న సంగతి తెలిసిందే.

# మంచు మనోజ్ విషయంలో మొదటి నుంచి వివక్షే...



మంచు మనోజ్ ను ఉద్దేశించి మోహన్ బాబు రిలీజ్ చేసిన ఆడియో ను పరిశీలిస్తే.. అసలు తప్పు మోహన్ బాబు వైపే కనిపిస్తోందని పరిశీలకులు అంచనా వేస్తున్నారు. మంచు మనోజ్ ను గారాబంగా పెంచానని.. చదువు కోసం చాలా ఖర్చు పెట్టానని చెప్పుకొచ్చారు. ఆస్తులు ఇచ్చేది లేదని కూడా చెప్పేశారు. అయితే మనోజ్ కెరీర్ పరిశీలిస్తే.. మొదటి నుంచి విష్ణుకే మోహన్ బాబు ప్రాధాన్యత ఇస్తూ వచ్చారు. భారీ బడ్జెట్ సినిమాలు తీశారు. కానీ మనోజ్ ను నిలబెట్టేందుకు సో సో ప్రయత్నాలు చేశారని అనుకోవచ్చు. మంచు విష్ణును హీరోగా ఆరంగేట్రం చేయించేందుకు మోహన్ బాబు డబ్బులు ధారళంగా ఖర్చు పెట్టారు. విష్ణు పేరుతో తీసిన మొదటి సినిమాకు బడ్జెట్ 30 కోట్ల వరకూ పెట్టారని చెబుతారు. తర్వాత విష్ణు హీరోగా ఎన్నో సినిమాలు తీశారు కానీ ఒక్క హిట్ కూడా లేదు. కానీ మనోజ్ విషయంలో మోహన్ బాబు అంత శ్రద్ద చూపించలేదు. ఓ రీమేక్ సినిమాతో ఆయన కెరీర్ ప్రారంభించారు. మధ్యలో తండ్రి పట్టించుకోక పోవడంతో సొంతంగా మిత్రులతో కొన్ని ప్రయోగాత్మక సినిమాలు తీశారు. నేను మీకు తెలుసా.. తో పాటు క్రిష్ తీసిన వేదం సినిమాలోనూ మంచి పాత్ర పోషించారు. అయితే గాడిన పడాల్సిన ఆయన కెరీర్ కుటుంబం నిర్లక్ష్యం కారణంగా వెనుకబడిపోయింది. ఈ కోపం ఆయనలో ఉందని చెబుతున్నారు. మనోజ్ ఇటీవల వ్యక్తం చేసిన అభిప్రాయం ప్రకారం చూసినా .. విష్ణుపైనే కుటుంబ వనరులన్నీ ఖర్చు పెడుతున్నారు కానీ తనకు కనీస సహకారం ఇవ్వలేదన్న అసంతృప్తి ఆయనలో కనిపించింది. అందులో నిజం ఉండి ఉండవచ్చు. ఆస్తులు కూడా మోహన్ బాబు సమానంగా పంచి ఇవ్వలేదని ఆయన మాటల్ని బట్టి అర్థమవుతుంది. ఆస్తి తన స్వార్జితం అని తన ఇష్టం వచ్చినట్లుగా పంచుతానని చెప్పేశారు. దాంతో మనోజ్ తనపై వివక్ష చూపిస్తున్నారన్న అభిప్రాయానికి బలం వచ్చినట్లయింది. సంతానంలో ఆస్తుల విషయంలో వివక్ష చూపిస్తే.. ఇలాంటి పరిస్థితులే వచ్చాయి. మోహన్ బాబు ఆ విషయాన్ని గుర్తించలేకపోయారు. మనోజ్ మొదటి నుంచి భూమా మౌనికతో ప్రేమలో ఉన్నారు. కానీ మోహన్ బాబు మనోజ్ పెళ్లి విషయంలో బలవంతంగా వేరే అమ్మాయితో ముడి పెట్టేశారని చెబుతారు. తర్వాత వారి మధ్య సరిపడలేదు. డైవోర్స్ అయిన తర్వాత భూమా మౌనికను పెళ్లి చేసుకునేందుకు మోహన్ బాబు అంగీకరించలేదు. మంచు లక్ష్మి పెద్దరికం తీసుకుని పెళ్లి చేయించారు. ఇలా వ్యక్తిగత జీవితంలోనూ సపోర్టు చేయలేదన్న అసంతృప్తి మనోజ్ లో ఉందని.. దీని కనిపెట్టి .. దానికి తగ్గట్లుగా వ్యవహరించడంలో మోహన్ బాబు విఫలమయ్యారని అందుకే కుటుంబం రోడ్డున పడిందన్న వాదన వినిపిస్తోంది.

# తప్పుడు రాతలు రాసిన ఎవరైనా సరే వదలనంటూ స్ట్రాంగ్ వార్నింగ్



తెలుగు సినీ ఇండస్ట్రీలో టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సాయి పల్లవి గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఈ ముద్దుగుమ్మ ఇప్పటికే ఎన్నో హిట్ సినిమాల్లో నటించి మంచి గుర్తింపు తెచ్చుకుంది. రీసెంట్ గా అమరన్ మూవీ గొప్ప విజయం సాధించడంతో సాయి పల్లవి రేంజ్ పెరిగింది. ప్రస్తుతం, బాలీవుడ్ లో రామాయణం మూవీలో నటిస్తుంది. రామాయణంలో సీత పాత్రకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. అయితే, సాయి పల్లవి ఈ మూవీ కోసం తన అలవాట్లను మార్చుకుందని.. ఈ మూవీలో సీత పాత్ర చేస్తున్నందుకు ఆమె నాన్ వెజ్ మానేసి వెజిటేబుల్స్ తో చేసిన ఫుడ్స్ మాత్రమే తీసుకుంటుందని ఎన్నో వార్తలు వచ్చాయి. అయితే, ఇన్ని రోజులు మౌనంగా ఉన్న సాయి పల్లవి తన సహనాన్ని కోల్పోయి.. ఇక సహించేది లేదంటూ ఇలాంటి వార్తలకి ఫుల్ స్టాప్ పెట్టింది. తాజాగా తన సోషల్ మీడియా వేదికగా " ఇప్పటి వరకు వచ్చిన పుకార్లు, కల్పిత అబద్ధాలు/ తప్పుడు ప్రకటనలు పోస్టు లు పెడుతున్నప్పుడు నేనుచాలా వరకు మౌనంగాఉండటానికి ప్రయత్నిస్తాను. కానీ,ఇప్పటి నుంచి అస్సలు ఊరుకోను. ఏ మీడియా లేదా ఏ సోషల్ పేజీ అయిన నా మీద తప్పుడు రూమర్లు రాసినా, చెప్పినా, మౌనంగా ఉండను , ఒకవేళ మీరు అలాగే రాసుకుంటూ వెళ్తే చట్టపరంగా వెళ్తానని" సాయిపల్లవి ట్వీట్ లో రాసుకొచ్చింది. దీంతో, సాయి పల్లవి చేసిన పెట్టిన ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది.

# గండ్రగొడ్డళ్లతో డాకు మహారాజ్.. బాలకృష్ణ టీం ఫస్ట్ సింగిల్ టైం ఫిక్స్



నందమూరి బాలకృష్ణ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం డాకు మహారాజ్. ఎన్‌బీకే 109 గా వస్తోన్న ఈ చిత్రానికి బాబీ దర్శకత్వం వహిస్తున్నాడు. జనవరి 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానున్న నేపథ్యంలో ఇప్పటికే మేకర్స్ యూఎస్ఏలో గ్రాండ్‌గా ప్రీ రిలీజ్ ఈవెంట్ ప్లాన్ చేశారు. టెక్సాస్‌లోని డల్లాస్‌లో 2025 జనవరి 4న లో సాయంత్రం 6 గంటల నుంచి ఈవెంట్ జరుగనుంది. కాగా మ్యూజికల్ ప్రమోషన్స్‌లో భాగంగా ఫస్ట్ సింగిల్ అప్‌డేట్ అందించారు. ఈ మూవీ ఫస్ట్ సింగిల్ ప్రోమోను రేపు ఉదయం 10:08 గంటలకు లాంచ్ చేయనున్నట్టు ప్రకటించారు. హై [illegible] ఎనర్జిటిక్ మీ ముందుకు రాబోతుందని తెలియజేస్తూ కొత్త లుక్ విడుదల చేశారు. బాలకృష్ణ గండ్రగొడ్డుళ్లు పట్టుకొని సమరంలో ఉన్న స్టిల్ సాంగ్‌పై క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్ ఊర్వశి రౌటేలా, శ్రద్దా శ్రీనాథ్ ఫీమేల్ లీడ్ రోల్స్ పోషిస్తుండగా.. బాబీ డియోల్ విలన్‌గా నటిస్తున్నాడు. ప్రగ్యాజైశ్వాల్, చాందినీ చౌదరి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమా [illegible]

# సినిమా

# నేనెందుకు భయపడాలి..? ధనుష్‌తో వివాదంపై నయనతార కామెంట్స్



'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీ విషయంలో లేడీ సూపర్ స్టార్ నయనతార , తమిళ స్టార్ నటుడు ధనుష్ మధ్య వివాదం నెలకొన్న విషయం తెలిసిందే. నయన్ డాక్యుమెంటరీలో పర్మిషన్ లేకుండా 'నేనూ రౌడీనే' మూవీలోని మూడు సెకండ్ల క్లిప్పింగ్‌ను వాడుకున్నారంటూ ధనుష్.. నయన్‌కు లీగల్ నోటీసులు జారీ చేశారు. ఇక ధనుష్ తీరును తప్పుబడుతూ నయన్ ఓ బహిరంగ లేఖను కూడా విడుదల చేశారు. ఆ లేఖపై తాజాగా లేడీ సూపర్ స్టార్ స్పందించారు. అలా చేయడానికి గల కారణాన్ని వెల్లడించారు. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న నయన్‌కు ధనుష్‌తో వివాదం గురించి ప్రశ్న ఎదురైంది. 'ధనుష్ గురించి లెటర్ రిలీజ్ చేసేంత ధైర్యం ఎలా వచ్చింది..? ఎక్కడి నుంచి వచ్చింది..?' అంటూ విలేకరు ప్రశ్నించారు. దీనికి నయన్ స్పందిస్తూ.. 'తప్పుచేస్తే భయపడాలి కానీ.. న్యాయమని నమ్మిన దాన్ని బయటపెట్టడానికి భయమెందుకు..? పబ్లిసిటీ కోసం అవతలి వ్యక్తుల పేరు ప్రతిష్ఠలను దెబ్బతీసే వ్యక్తిత్వం నాది కాదు. నా డాక్యుమెంటరీ ఫిల్మ్ పబ్లిసిటీ కోసమే ఇలా చేశానని అంతా మాట్లాడుకుంటున్నారు. అందులో ఎలాంటి నిజం లేదు. వీడియో క్లిప్స్‌కు సంబంధించి ఎన్‌వోసీ కోసం నేను, విఘ్నేశ్.. ధనుష్‌ను సంప్రదించేందుకు చాలా ట్రై చేశాం. ఎన్నోసార్లు కాల్స్ చేశాం. మా కామన్ ఫ్రెండ్స్ కూడా ఫోన్స్ చేశారు. ఎంత ప్రయత్నించినా మాకు ఎన్‌వోసీ రాలేదు. సినిమాలో ఉన్న నాలుగు లైన్ల డైలాగ్‌ను మా డాక్యుమెంటరీలో ఉపయోగించాలనుకున్నాం. ఎందుకంటే ఆ సంభాషణలు మా లైఫ్‌లో ఎంతో ముఖ్యమైనవి అని అనుకున్నాం. ఈ విషయంపై ఆయన మేనేజర్‌ను కూడా సంప్రదించాం. ధనుష్‌తో ఒక్కసారి మాట్లాడాలనుకుంటున్నట్లు చెప్పాం. అటువైపు నుంచి ఎలాంటి స్పందనా లేదు. మరి ధనుష్‌కు నాపై ఎందుకు కోపం వచ్చింది..? ఆయన మమ్మల్ని ఎందుకు ద్వేషిస్తున్నారో ? పక్కవాళ్లు చెప్పిన మాటలు విని అలా చేస్తున్నారా? వంటి విషయాలు తెలుసుకోవడానికి ఆయనతో డైరెక్ట్‌గా మాట్లాడాలనుకున్నాను. కానీ అది జరగలేదు. అయినా ముందు నుంచి మా మధ్య ఎలాంటి శత్రుత్వం లేదు. ఆయన నాకు మంచి మిత్రుడు. కాకపోతే ఈ 10 ఏళ్లలో ఏం జరిగిందో నాకు తెలీదు' అని ధనుష్‌తో వివాదంపై నయన్ వివరణ ఇచ్చారు.

ఇంతకీ ఏం జరిగిందంటే..: విఘ్నేష్ దర్శకత్వంలో వహించిన 'నానుమ్ రౌడీ దాన్'(2016) సినిమా నయన్ జీవితంలో కీలకం. ఆ సినిమా సమయంలోనే వారిద్దరూ ప్రేమలో పడ్డారు. అందుకే అందులోని సన్నివేశాలను, పాటలను డాక్యుమెంటరీలో ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతో.. దానికి సంబంధించిన ఎన్‌వోసీ(అనుమతి పత్రం) కోసం ఆ చిత్ర నిర్మాతైన హీరో ధనుష్‌ని డాక్యుమెంటరీ మేకర్స్ సంప్రదించారు. రెండేళ్లపాటు పోరాడినా ధనుష్ మాత్రం అందుకు అనుమతి ఇవ్వలేదు. డాక్యుమెంటరీ స్ట్రీమింగ్‌కి వస్తున్న నేపథ్యంలో రీసెంట్‌గా ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్‌లో 'నానుమ్ రౌడీ దాన్' సినిమాలోని మూడు సెకన్ల క్లిప్స్ ఉండటంతో, అందుకు నష్టపరిహారంగా 10కోట్ల రూపాయలు డిమాండ్ చేస్తూ నయనతార టీమ్‌కు ధనుష్ లీగల్ నోటీసులు పంపారు. దాంతో మనసు నొచ్చుకున్న నయనతార.. ధనుష్‌కు భారీ లెటర్‌ని రాసింది.

ఇందులో ఆయనపై తీవ్ర విమర్శలు చేసింది. ఇక నయనతార పెళ్లితో పాటు ఆమె జర్నీకి సంబంధించిన ఆసక్తికరమైన విషయాలు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ నెట్‌ఫ్లిక్స్ 'నయనతార: బియాండ్ ది ఫెయిరీ టేల్' అనే డాక్యుమెంటరీని రూపొందించింది. ఈ డాక్యుమెంటరీ ప్రస్తుతం ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది.

# తలైవా బర్త్ డే స్పెషల్.. కూలీ షూట్ లొకేషన్‌లో ఉపేంద్ర, అమీర్‌ఖాన్




తమిళ సూపర్ స్టార్ రజినీకాంత్ పుట్టినరోజు సందర్భంగా అభిమానులు, ఫాలోవర్లు, సెలబ్రిటీలు, కోస్టార్లు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. పుట్టినరోజు కూడా తగ్గేదేలే అంటూ షూట్‌లో బిజీ అయ్యాడు తలైవా. కాగా తలైవా ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్ డైరెక్షన్‌లో టైటిల్ రోల్ పోషిస్తున్న చిత్రం కూలీ. షూటింగ్ దశలో ఉంది. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం ఇవాళ రాజస్థాన్‌లోని జైపూర్‌లో కూలీ కొత్త షెడ్యూల్ షురూ అయింది. ఈ షెడ్యూల్‌లో అమీర్ ఖాన్, ఉపేంద్ర, తలైవా, రెబా మోనికా జాన్ పాల్గొంటున్నారు. ప్రస్తుతం సంబార్ లేక్ ప్రాంతంలో షూటింగ్ కొనసాగుతోంది. దీనికి సంబంధించిన విజువల్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. జైపూర్‌లో 10 రోజులపాటు అమీర్ ఖాన్, తలైవా అండ్ టీంపై వచ్చే సన్నివేశాలు చిత్రీకరించనున్నట్టు తెలుస్తుండగా.. ఈ నెలాఖరు కల్లా కూలీ షూటింగ్ పూర్తి చేయనున్నారని ఇన్‌సైడ్ టాక్. కూలీ చిత్రాన్ని 2025 మే 1న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నారు. గోల్డ్ అక్రమ రవాణా నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో సత్యరాజ్, మహేంద్రన్, అక్కినేని నాగార్జున, మంజుమ్మెల్ బాయ్స్ ఫేం సౌబిన్ షాహిర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ మూవీని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ తెరకెక్కిస్తున్నారు. ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.

# భర్తలు అందరూ భార్య చెప్పేది వినండి: అల్లు అర్జున్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ప్రధాన పాత్రలో నటించిన 'పుష్ప ది [illegible] ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ టాక్‌తో కలెక్షన్ల వర్షం కురిపిస్తుంది. ఇప్పటికే 6 రోజుల్లో రూ.1000 కోట్ల కలెక్షన్స్ సాధించిన ఈ చిత్రం రూ.1500 కోట్ల దిశగా దూసుకుపోతుంది. ఇదిలావుంటే ఈ సినిమా సాధించిన విజయం పట్ల తాజాగా ముంబైలో సక్సెస్ మీట్ ఏర్పాటు చేసింది చిత్రబృందం. ఈ వేడుకకు అల్లు అర్జున్‌తో పాటు చిత్రబృందం హాజరయ్యింది. అయితే ఈ వేడుకలో యాంకర్ పుష్పరాజ్‌ని అడుగుతూ.. ఇండియాలో 38 కోట్ల మంది భర్తలు ఉన్నారు. అందరి ఇళ్లలో వారి భార్యలతో గొడవలు జరుగుతుంటాయి. కానీ మీరు మాత్రం భార్య(శ్రీవల్లి) సీఎంతో ఫొటో అడిగిందని ముఖ్యమంత్రినే మార్చేశారు. ఇప్పుడు ఇండియాలో ఉన్న 38 కోట్ల మంది భర్తలను ఏం చేయమంటారు అంటూ యాంకర్ అడుగుతాడు. దీనికి అల్లు అర్జున్ [illegible]

EDITOR, PRINTED, PUBLISHED AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, PRINTED AT MEGHA PRINTERS, H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, YAADHARTHAVAADHI@GMAIL.COM TELTEL/02022, RNI/2023/85376 # 11-52, INDIRA NAGAR PRASHANTH NAGAR, SIDDIPET-502103, PUBLISHED FROM: H NO.11-52, INDIRA NAGAR, SIDDIPET-502103, TELANGANA STATE. CELL:8500765666, 9491330519.